నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సంపుటి 10 | సంచిక 297

సోమవారం | 28 ఆగస్టు 2017 | విజయవాడ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, భాద్రపద మాసం, శుక్ల, తిథి : సప్తమి రా. 12.34, నక్షత్రం : విశాఖ రా. 9.23, వర్జ్యం రా. 1.46 నుంచి 3.31 వరకు, రాహుకాలం: ఉ. 7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: మ. 12.31 నుంచి 1.22 వరకు, తిరిగి మ.3.04 నుంచి 3.55 వరకు సూర్యోదయం: ఉ. 6.05 గం; సూర్యాస్తమయం: సా. 6.30 గం.

మత హింసను సహించను



డేరా అనుచరులపై విరుచుకుపడ్డ మోడీ

- చట్టం ఎవరబ్బ చుట్టమూ కాదు
- మన్‌కీ బాత్ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ : తనను తాను దైవాంశ సంభూతునిగా చెప్పుకునే రామ్ రహీమ్ గుర్మీత్‌కు శిక్ష ఖరారైన నేపథ్యంలో, ఆయన అనుచరులు చేస్తున్న హింసాత్మక ఘటనలను ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఉదయం ఆకాశవాణి మాధ్యమంగా 'మన్ కీ బాత్' ప్రసంగాన్ని వినిపించిన మోడీ చట్టం ఎవరికీ చుట్టం కాదని, కోర్టుల ముందు ప్రజలంతా సమానమేనని స్పష్టం చేశారు. నిరసనలు శాంతియుతంగా మాత్రమే చేసుకోవాలని, హింసకు దిగితే మాత్రం చూస్తూ ఊరుకోబోయేది లేదని మోడీ హెచ్చరించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయని గుర్తు చేసిన ప్రధాని పరిశుభ్ర వాతావరణంలో పండగను జరుపుకోవాలని పిలుపు ఇచ్చారు. పర్యావరణం పట్ల యువత అవగాహన పెంచుకోవాలని, ఈ విషయంలో గణేశ్ విగ్రహాలే నాంది కావాలని అన్నారు. పర్యావరణాన్ని పాడుచేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకం గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గిందని తెలిపారు. దేశంలో ఎన్నో గ్రామాల్లో

మిగతా 6లో

సివంగుల పోరులో భారత్‌కు నిరాశ

సింధూకు రజతం

జపాన్ క్రీడాకారిణి చేతిలో పోరాడి ఓటమి



12లో

- ఫైనల్‌లో 19-21, 22-20, 22-20 తేడాతో ఓడిన సింధూ
- వరల్డ్ బ్యాడ్మింటన్‌లో రజతపతకం
- కాంస్యపతకం నెగ్గిన సైనా నెహ్వాల్
- సత్తా చాటిన తెలుగుతేజాలు

జమిలి ఎన్నికల

టార్గెట్ 2024



- అన్ని ఎన్నికలూ కలిపితే మరింత అభివృద్ధి
- ప్రయత్నిస్తే మరో ఏడేళ్లలో సాధ్యమే
- వచ్చే సంవత్సరం ఐదు రాష్ట్రాలు, పార్లమెంట్‌కు ఎన్నికలు
- ఏపీ, తెలంగాణల్లో ముందస్తు జరిగితే మేలు
- కార్యాచరణ నివేదికలో నీతి ఆయోగ్ కీలక సూచన
- అంగీకరించనున్న మోడీ సర్కారు

న్యూఢిల్లీ : లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే వాదన మరింత బలపడుతోంది. 2024 నుంచి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో రెండు దశలుగా నిర్వహించాలని నీతి ఆయోగ్ సూచించింది. దేశ ప్రయోజనాల దృష్ట్యా ఎన్నికలన్నీ స్వేచ్ఛగా, సజావుగా సాగాలని, మితిమీరిన వ్యయానికి అడ్డుకట్ట వేయాలని నీతి ఆయోగ్ తన మూడేళ్ల కార్యాచరణ అజెండాపై రూపొందించిన నివేదికలో పేర్కొంది. '2024లో జరిగే లోక్‌సభ ఎన్నికలతో మనం ఏకకాల ఎన్నికల దిశగా అడుగులు వేయాలి. ఈ క్రమంలో కొన్ని రాష్ట్రాల అసెంబ్లీల గడువును పెంచడమో, మరికొన్ని రాష్ట్రాల అసెంబ్లీల గడువును కుదించడమో జరగాలి' అని నీతి ఆయోగ్ సూచించింది. ఈ కసరత్తును ముందుకు తీసుకువెళ్లేందుకు రాజ్యాంగ నిపుణులు, మేధావులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కూడిన వేదిక ఏర్పాటు కావాలని పిలుపు ఇచ్చింది. ఏకకాల ఎన్నికల కోసం రాజ్యాంగ, చట్ట సవరణలు అవసరమైనందున దీనిపై అంగీకారం కుదిరేలా చొరవ చూపాలని స్పష్టం చేసింది. జమిలి ఎన్నికల కసరత్తుకు ఎన్నికల

మిగతా 6లో

ఓటమెరుగని మేవెదర్



12లో

- రూ. 1,700 కోట్ల విలువైన బాక్సింగ్ పోరులో ఘన విజయం
- పది రౌండ్ల తరువాత విజయం సాధించిన మేవెదర్
- రూ. 1,200 కోట్లకు పైగా ప్రైజ్ మనీ సొంతం
- కెరీర్‌లో ఆడిన మ్యాచ్‌లు 50
- ఒక్క మ్యాచ్‌లోనూ ఓటమిని చవిచూడని మేవెదర్
- ఇక ప్రొఫెషనల్ బాక్సింగ్ క్రీడకు గుడ్‌బై



12లో

శ్రీలంకపై సీరీస్ విజయం

ఓటమిని తట్టుకోలేక లంక అభిమానుల బీభత్సం

- ఆరు వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం
- ఐదు మ్యాచ్‌ల సీరీస్‌లో 3-0తో ఆధిక్యం
- ఆది నుంచి ఆధిపత్యం చూపిన భారత్
- సెంచరీతో సత్తా చాటిన రోహిత్ శర్మ
- ఐదు వికెట్లు తీసిన బుమ్రాకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్

తయారీ ధరకే ఆభరణాలు

- మధ్యతరగతి మెచ్చిన ఆభరణాలు
- సోమాజిగూడలో వెలసిన లలితా జ్యూవెలరీ
- ప్రారంభించిన మంత్రి కేటీఆర్ దంపతులు
- అతి తక్కువ తరుగుతో ఎవరూ ఇవ్వలేని ధరకు ఆభరణాల విక్రయం
- లలితా జ్యూయెలర్స్ సీఎండీ కిరణ్ కుమార్
- లక్ష చదరపు అడుగుల్లో సోమాజిగూడ షోరూం
- రూ. 750 కోట్ల పెట్టుబడి
- త్వరలోనే విజయవాడలోనూ ఆభరణాల దుకాణం
- వెల్లడించిన కిరణ్ కుమార్

వివరాలు 6లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

సర్వత్రా ఉత్కంఠ

- మరికొద్ది గంటల్లో వెలువడనున్న ఫలితం
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు
- ఉదయం 8 గంటలకు తెరచుకోనున్న ఈవీఎంలు
- 9 గంటలకు ఫలితాల సరళి, ఆపై 11 గంటల్లోపే ఫలితాలు





నంద్యాల, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల తీర్పు మరి కొద్ది గంటల్లో వెలువడనుంది. దీంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ ఎన్నికను రెండు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎలాంటి ఫలితం వెలువడుతుందోనని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఏ ఇద్దరు కలిసినా అంతా దీనిగురించే

మిగతా 6లో



అభివృద్ధే మంత్రం

ముగిసిన కాకినాడ ఎన్నికల ప్రచారం



గెలిపిస్తే మహర్దశ : జగన్

- టీడీపీకి వేసిన ఓటే మురిగి పోతుంది
- కాకినాడ ప్రచారంలో సీఎంపై జగన్ ప్రతి విమర్శ
- ఏడాది తరువాత మా ప్రభుత్వమే
- అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే అగ్రిగోల్డ్ బాధితులకు బకాయిలు
- బెల్ట్‌షాపుల రద్దు తరువాతా వీధికో షాపు

కాకినాడ, మేజర్‌న్యూస్ : టీడీపీకి ఓటు వేస్తే ఆ ఓటే మునిగిపోతుందని వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆ ఓటు మునిగిపోయినట్టేనని నిన్న సీఎం చంద్రబాబు అన్నారని జగన్ గుర్తుచేశారు. ఏడాదిలోపే ఎన్నికలు వస్తాయన్న సంగతి ముఖ్యమంత్రే మొన్నటి మొన్న అన్నారని, కాబట్టి టీడీపీకి ఓటు వేస్తే ఆ ఓటు మునిగిపోతుందని జగన్ విమర్శించారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం చివరి

మిగతా 6లో

గెలుపు మాదే: చంద్రబాబు

- అక్కడ డేరా బాబా..ఇక్కడ జగన్
- రాజకీయాల్లో కొనసాగే అర్హత జగన్‌కు లేదు
- అర్హత లేనివారికి ఈ ఎన్నికల్లో ఓటు వేయవద్దు
- కాపుల చిరకాల కోరిక తీర్చే బాధ్యత నాదే
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

కాకినాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : హరియాణాలో డేరా బాబా ప్రజలను రెచ్చగొట్టి విధ్వంసం సృష్టించారని, ఇక్కడి ప్రజలను రెచ్చగొట్టేందుకు జగన్ యత్నిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. ఆదివారం కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అంబేడ్కర్ భవన్‌లో మహిళా సంఘాలతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రిని తిట్టాలని ప్రజలను జగన్ రెచ్చగొడుతున్నారని సీఎం అన్నారు. జగన్ లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో కొనసాగే

మిగతా 6లో

అంతే ఇంతే!



మనమంతా ఎప్పుడైనా అమెరికాపై ఆధారపడాల్సి వస్తుందేమో

మోడీ సర్కారుకు టెన్షన్

- డేరా బాబా విషయంలో జరిగేదేమిటి?
- ఎన్నడూ లేనంత టెన్షన్‌తో మోడీ సర్కార్
- గుర్మీత్‌ను బయటకు తెచ్చేది లేదు
- జైలులోకే తరలిన సీబీఐ స్పెషల్ కోర్టు
- పంచకుల, సిర్సాలో కర్ఫ్యూ



న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత శాంతి భద్రతల పరంగా తొలి అతిపెద్ద సవాలు సోమవారం ఎదురుకానుంది. మూడు ఉత్తరాది రాష్ట్రాల్లో విస్తరించిన డేరా సచ్చా సౌదా (డీఎస్ఎస్) నేత గుర్మీత్ రామ్ రహీమ్‌ను అత్యాచార కేసులో దోషిగా నిర్ధారించిన పంజాబ్, హర్యానా హైకోర్టు సోమవారం శిక్షను ఖరారు చేయనున్న నేపథ్యంలో మోడీ సర్కార్ చాలా ఆందోళనలో ఉన్నట్టు తెలుస్తోంది. గుర్మీత్‌కు శిక్ష ఖరారైతే, తీవ్ర హింస చెలరేగవచ్చని అంచనా వేస్తున్న కేంద్రం ఇప్పటికే పంచకుల, సిర్సా తదితర ప్రాంతాలతో పాటు పంజాబ్, హర్యానా రాష్ట్రాలు, నోయిడా, ఢిల్లీ శివార్లలో భారీ ఎత్తున భద్రతా బలగాలను మోహరించింది. అయినప్పటికీ, ఆయన అభిమానులు రెచ్చిపోయే



అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని కేంద్రం భయపడుతోంది. ఈ రెండు రాష్ట్రాలతో పాటు మిగతా ప్రాంతాల్లో 900కు పైగా డేరాలు (హిందూ ఆశ్రమాలుగా పని చేసే ఆధ్యాత్మిక కేంద్రాలు) ఉండగా, డేరా రాధా స్వామి సత్సంగ్‌తో పాటు డీఎస్ఎస్, డేరా

మిగతా 6లో

సమాజం అభివృద్ధి కోసం పాటుపడాలి

- ఆత్కూర్ స్వర్ణ భారతి ట్రస్ట్‌లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్
- గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు సేవ చేయడం ఇష్టం
- సమాజహితం కోసం అందరూ ఆలోచించాలి
- ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు



అమరావతి నగర నిర్మాణానికి స్విస్ చాలెంజ్ విధానం సరైనది కాదు



హైదరాబాద్, సూర్యప్రతినిధి: అమరావతి నగరానికి స్విచ్ చాలెంజ్ విధానం సరైనదికాదని ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు తెలిపారు.ఆదివారం ఉదయం ఆయన ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా సింగపూర్ కంపెనీలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడికి లేఖ రాసినట్లు తెలిపారు. స్విచ్ చాలెంజ్ విధానంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు. స్విచ్ చాలెంజ్ విధి విధానాలను వక్రీకరించి తారుమారు చేసి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. స్విచ్ చాలెంజ్ విధి విధానాలను వక్రీకరించి తారుమారు చేసి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. సింగపూర్ కంపెనీల విషయంలో తనకు ఉన్న అభ్యంతరాలన్నింటిని సీఎం కు రాసిన లేఖలో వివరించినట్లు తెలిపారు. కొన్ని కంపెనీలను దొడ్డిదారిన తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు.జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే సింగపూర్ కంపెనీల విషయంలో అన్ని నిబంధనలను సమగ్రంగా పాటించారా అనే ప్రశ్న తెల్తుతోందని తెలిపారు. భారత్‌లోని నల్లధనాన్ని తెల్లధనంగా మార్చేందుకు సింగపూర్ అడ్డగా మారిందని ఓఅంతార్జాతీయ పత్రిక కథనమే ఇందుకు ఆధారమని అన్నారు. ఇతరుల డబ్బును కంపెనీలు దోచుకున్నా సింగపూర్ ప్రభుత్వం తమకు సంబంధించి కాదన్నారు.

క్రాస్ ఓటింగ్ కొంప ముంచేనా

- ఇరు పార్టీల అభ్యర్థుల్లో పెరుగుతున్న టెన్షన్
- ఓట్ల లెక్కింపునకు అంతా రెడీ
- నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాట్లు
- 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు

నంద్యాల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : అధికార, ప్రతిపక్ష పార్టీలకు క్రాస్ ఓటింగ్ భయం పట్టుకుంది. ఇప్పటివరకు విజయంపై ధీమాగా ఉన్న ఇరుపార్టీల నాయకులు కౌంటింగ్ సమయం దగ్గరకు రాగానే టెన్షన్ మొదైలంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ ఉప ఎన్నికల్లో విజయంపై ఎవరి ధీమాలో వారున్నప్పటికీ ఫలితంపై మాత్రం లోలోన మదనపడుతున్నారు. నంద్యాల ఉపఎన్నిక ఓట్ల లెక్కింపునకు రంగం సిద్ధమైంది. సోమవారం నిర్వహించనున్న ఈ ప్రక్రియ కోసం స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో విస్తృత ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలోని 255 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 1,73,335 ఓట్లను లెక్కించనున్నారు. మొత్తం 19 రౌండ్లలో లెక్కింపు పూర్తవుతుంది. ప్రతి రౌండ్‌కు తొమ్మిది వేల ఓట్ల చొప్పున లెక్కించనున్నారు. చివరి రౌండ్ లెక్కింపులో మరికొన్ని ఓట్లు అదనంగా చేరనున్నాయి. ఉదయం ఎనిమిదింటికి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం ఒంటి గంట తరువాత అధికారికంగా ఫలితం వెల్లడయ్యే అవకాశం ఉంది. మొదట నంద్యాల మండలం ఓట్లను లెక్కించి తరువాత నంద్యాల పట్టణం, గోస్పాడు మండలం ఓట్లను లెక్కించనున్నారు. నంద్యాల మండలం పోలూరు గ్రామం ఓట్ల లెక్కింపుతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం గోస్పాడు మండలం బీవీ నగర్ గ్రామ ఓట్ల లెక్కింపుతో పూర్తి కానుంది. లెక్కింపు కేంద్రంలోకి పోటీలో ఉన్న అభ్యర్థులు, జనరల్ ఏజెంట్లు, పోలింగ్ సిబ్బంది, అధికారులకు తప్ప ఎవరికీ ప్రవేశం లేదు. కౌంటింగ్ కేంద్రం నుంచి వంద మీటర్ల దూరంలో బ్యారికేడ్లు ఏర్పాటుచేసి పాసులు ఉన్నవారిని మాత్రమే లోనికి అనుమతించనున్నారు. ఈ ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేయనున్నారు. లెక్కింపు కేంద్రం వద్ద, సమీప ప్రాంతంలో సుమారు 200 మంది వివిధ స్థాయి పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

నేతలను భయపెడుతున్న క్రాస్ ఓటింగ్...

నంద్యాల ఉప ఎన్నిక ఫలితం సోమవారం తేలనుంది. ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీ నాయకులను క్రాస్ ఓటింగ్ బయపెడుతోంది. పోలింగ్ ముగిసిన తర్వాత జరిగిన ఘటనలతో నంద్యాలలో టెన్షన్ వాతావరణం కనిపిస్తోంది. అభిరుచి మధుపై శిల్పా వర్గీయుల దాడి, ఆ తర్వాత ఏవీ సుబ్బారెడ్డి దాడి చేశారంటూ ఓ వర్గం ప్రచారంతో ప్రజలెవరూ తాము ఏ పార్టీకి మద్దతు ఇచ్చామోనని బయటపడేందుకు సాహసించడం లేదు. రికార్డు తిరగరాస్తూ నమోదైన 81 శాతం పోలింగ్ రెండు పార్టీల అభ్యర్థులను టెన్షన్‌కు గురి చేస్తోంది. పోలింగ్ తమకే అనుకూలమని చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితిని అంచనా వేసుకోలేకపోతున్నారు. తమకు పట్టున్న ప్రాంతాల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని రెండు పార్టీలకు క్షేత్రస్థాయి నుంచి సమాచారం అందింది. దాంతో ఆ క్రాస్ ఓటింగ్ ఏ స్థాయిలో జరిగిందోనని అభ్యర్థులిద్దరు టెన్షన్ పడుతున్నారు. అంచనాల ప్రకారం నంద్యాల టౌన్, రూరల్లో తమకు భారీ మెజార్టీ ఆధిక్యం ఖాయమని టీడీపీ నేతలు మొదటి నుంచి ధీమాగా ఉన్నారు. వైసీపీ రూరల్ మండలాలపైనే బోలెడాశలు పెట్టుకుంది. నంద్యాల రూరల్ గ్రామాలు, గోస్పాడు మండల గ్రామాల్లో 10 నుంచి 15 వేల మెజార్టీ వస్తుందని వైసీపీ నాయకులు అంచనాల్లో ఉన్నారు. వైసీపీ నాయకులు ప్రచారం చేస్తున్నట్లు రూరల్ మండలంలో 5 వేలు, గోస్పాడులో 8 వేలు మొత్తంగా వైసీపీకి 13 వేల ఓట్ల మెజార్టీ వచ్చినా ఒక్క నంద్యాల టౌన్‌లోనే టీడీపీకి 25 వేల మెజార్టీ వస్తుందని.. మొత్తంగా వైసీపీపై 12 వేల మెజార్టీతో భూమా బ్రహ్మానందరెడ్డి టీడీపీ నేతలు ధీమాగా ఉన్నారు. నంద్యాల ఫలితంపై కర్నూలు, కడప, గుంటూరు, అనంతపురం, ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కర్ణాటక, తెలంగాణల్లో కూడా వందల కోట్ల మేర పందేలు కాసినవారికి కునుకు కరువైంది. నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలలో ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుంది. 255 పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లను ఏర్పాటు చేశారు. మొత్తం 19 రౌండ్లలో కౌంటింగ్ పూర్తవుతుంది. సోమవారం నంద్యాల కౌంటింగ్ సందర్భంగా పోలీసులు ఆంక్షలు విధించారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు ముందస్తుగా నగరంలో 144 సెక్షన్ విధించారు. నంద్యాలలో భారీగా పోలీసుల మోహరించారు. ఎస్‌బీఐ కాలనీ, టూటౌన్ పీఎస్, పద్మావతినగర్, సుద్దులపేటలో ఆరు రహదారులు మూసివేశారు. పారామిలటరీ, నాలుగు కంపెనీల ఏపీఎస్పీ బెటాలియన్లు 12 మంది డీఎస్పీలు, 18 మంది సీఐలు, 600 మంది పోలీసులతో మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని గోపినాథ్‌జెట్టీ చెప్పారు.

స్టార్ ప్రచారకుల ఖర్చు టీడీపీ జాబితాలోనే...

నంద్యాల శాసనసభ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం తరపున ప్రచారం చేసిన ప్రముఖుల(స్టార్ క్యాంపెయినర్స్) ఖర్చు ఆ పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఖాతాలోనే పడనుంది. అభ్యర్థి చేసిన వ్యయానికి ఇది అదనం. ఎన్నికల సంఘానికి సకాలంలో స్టార్ క్యాంపైనర్ల జాబితా ఇవ్వకపోవడంతో ఈ



పరిస్థితి తలెత్తింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వారం రోజులలోపుగా రాజకీయ పార్టీలు వారి స్టార్ క్యాంపైనర్ల వివరాల్ని ఎన్నికల సంఘానికి అందించాలి. అలా చేస్తే వీరికయ్యే ఖర్చును అభ్యర్థికయ్యే వ్యయంగా పరిగణించరు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొనే వారి జాబితా పంపటంలో తెలుగుదేశం పార్టీ జాప్యం చేసింది. గడువు ముగిసిన వారం తరువాత జాబితాని ఎన్నికల సంఘానికి పంపింది. దీంతో వీరి పేర్లను ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకోలేదు. తెలుగుదేశం పార్టీ తరపున ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, కొందరు మంత్రులు ప్రచారం చేశారు. ఎన్నికల అధికార వర్గాల సమాచారం మేరకు వీరికైన ఖర్చునూ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి వ్యయంగానే పరిగణించనున్నారు. ఇదంతా నిర్దిష్ట పరిమితికి లోబడి ఉంటే ఫర్వాలేదు గాని అలా లేకుంటే ఇబ్బందికరమేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

నేడు నంద్యాలలో 144 సెక్షన్...

సోమవారం నంద్యాల కౌంటింగ్ సందర్భంగా పోలీసులు ఆంక్షలు విధించారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు ముందస్తుగా నగరంలో 144 సెక్షన్ విధించారు. నంద్యాలలో భారీగా పోలీసుల మోహరించారు. ఎస్‌బీఐ కాలనీ, టూటౌన్ పీఎస్, పద్మావతినగర్, సుద్దులపేటలో ఆరు రహదారులు మూసివేశామని ఎస్పీ గోపినాథ్‌జెట్టీ తెలిపారు. బందోబస్తులో పారామిలటరీ, నాలుగు కంపెనీల ఏపీఎస్పీ బెటాలియన్లు 12 మంది డీఎస్పీలు, 18 మంది సీఐలు, 600 మంది పోలీసులతో మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని గోపినాథ్‌జెట్టీ చెప్పారు.

అత్యాధునిక సాంకేతిక విజ్ఞానంతో ముందుకెళ్లాలి : అరుణ్ జైట్లీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: అత్యాధునిక సాంకేతిక విజ్ఞానంతో మరింత ముందుకు కెళ్లాలని బీడీఎల్, మిథానీ ప్రతినిధలకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి అరుణ్ జైట్లీ సూచించారు. ఆదివారం అరుణ్ జైట్లీ ఎద్దుమైలారంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని సందర్శించి.. యుద్ధ ట్యాంకుల తయారీని పరిశీలించారు. అనంతరం భానూరులోని బీడీఎల్ పరిశ్రమను సంద ర్శించారు. భానూరు టౌన్‌షిప్‌లో ఉన్న మైదానానికి హెలికాప్టర్ ద్వారా చేరుకున్న జైట్లీ 45 నిమిషాల పాటు పర్యటించారు. ఈ సందర్భంగా అస్త్ర మిస్సైల్, సోలార్ 5 మెగావాట్ల సబ్‌స్టేషన్‌ను జైటీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా రూపొందించిన మిస్సైల్, యుద్ధ ట్యాంకర్లను ఆయన రక్షణ శాఖకు అంకితం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అరుణ్ జైట్లీ మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలు గల విద్యనందించాలన్నారు. భారత్‌లో సాంకేతిక జ్ఞానం కలిగిన మానవ వనరులు అధికంగా ఉన్నాయని తెలిపారు. భారతీయులు విదేశాలల్లో తమ సేవలను అందిస్తున్నారని, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం రక్షణ రంగంలో వినియోగిస్తామని తెలిపారు. అనంతర మళ్లీ హెలికాప్టర్‌లో కంచన్‌భాగ్‌లోని బీడీఎల్ పరిశ్రమను సందర్శించారు.

నంద్యాలలో భారీ మెజారిటీతో గెలుస్తాం

మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



కడప,సూర్యప్రతినిధి: నంద్యాలలో భారీ మెజార్టీతో గెలుస్తామని రాష్ట్ర మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కడప జిల్లా టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం నుంచి అత్యధికంగా ఉపాధి నిధులు తీసుకొచ్చామని, రైతు రుణమాఫీ కోసం త్వరలో రూ.3600 కోట్లు విడుదల చేస్తామన్నారు. అంతేగాక ఏపీని విద్యుత్ మిగులు రాష్ట్రంగా చేశామని మంత్రి అన్నారు. గతంలో కంటే ఈ ఏడాది అధిక వర్షపాతం నమోదైందని చంద్రబాబు నిర్మించిన చెక్‌డ్యామ్‌ల వల్ల ఎంతో ప్రయోజనం చేకూరిందన్నారు. ఉపాధి హామీ నిధుల్లో 11శాతం నిధులను రాష్ట్రానికి తెచ్చిన చంద్రబాబుదేనని పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి సన్మాన కార్యక్రమానికి వైసీపీ నుంచి ఏ ఒక్కరూ రాకపోవడం దారుణమని రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ విమర్శించారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే జగన్ ధ్యేయంగా పెట్టుకున్నారని మండిపడ్డారు.

చట్ట విరుద్ధంగా ముద్రగడ ర్యాలీ

ఆంధ్రప్రదేశ్ డీజీపీ సాంబశివరావు



విజయవాడ, సూర్య బ్యూరో : అవకాశం, అదును చూసుకుని ముద్రగడ పద్మనాభం చట్టవిరుద్ధంగా ర్యాలీ నిర్వహించారని ఆంధ్రప్రదేశ్ డీజీపీ సాంబశివరావు తెలిపారు. ముద్రగడ చేపట్టిన ర్యాలీకి ఎలాంటి అనుమతి లేదని వెల్లడించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కిర్లంపూడి సమీపంలోని రాజులపాలెం వద్ద ర్యాలీ చేపట్టిన ముద్రగడ సహా ఆయన అనుచరులను అరెస్టు చేశామని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వ్యవహారంలో ప్రత్యేకంగా మరో కేసు బనాయిస్తామని డీజీపీ తెలిపారు. ర్యాలీ నిర్వహించిన అందరిపైనా కేసులు ఉంటాయని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో ఉండగా బందోబస్తు లేని సమయం చూసుకుని ముద్రగడ ఉల్లంఘునకు పాల్పడ్డారని చెప్పారు. అరెస్టు అనంతరం ముద్రగడను ఆయన ఇంటికి తరలించామని తెలిపారు.

కేసీఆర్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కేసీఆర్ అవలంభిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాల వల్లే ప్రజల్లో పూర్తి వ్యతిరేకత నెలకొందని, దీంతో ఆ పార్టీ నేతలు గ్రామాల్లోకి వెళ్లలేక పోతున్నారని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి ఆరోపించారు. ఆదివారం ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రజలు కోరుకున్నవి చేసి,

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎక్కడ ?
- భూ రికార్టుల ప్రక్షాళనలో గందరగోళం
- కమిషన్ల కోసమే మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ
- ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో టీటీడీపీ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి

అడిగినవి ఇస్తే టీఆర్‌ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని చెబుతున్న కేసీఆర్ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో, ముఖ్యమంత్రి హోదాలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అధికారంలోకి ఎలా వస్తారని ప్రశ్నించారు. 81ఏళ్ల అనంతరం గ్రామస్థాయిలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని గతంలో ప్రతిపక్షాలు ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి పనులు చేయలేదని సీఎం కేసీఆర్ మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. పుండు ఒక చోట..మందు ఒక చోట అన్న చందంగా కేసీఆర్ శైలి ఉందన్నారు. భూమి ప్రభుత్వానిదా... ప్రైవేటు వ్యక్తులదా..? అని చూడకుండా ఒకే సర్వే నెంబరు భూమిని అనేక మంది పేర్ల మీద బదిలీ చేసే రెవెన్యూ, రిజిస్ట్రార్ వ్యవస్థల ప్రక్షాళన పై దృష్టి పెట్టకుండా కేవలం గ్రామస్థాయిలో రికార్టులను ప్రక్షాళన పేరిట గ్రామాల్లో హడావుడి చేయడం ప్రజలను మభ్యపెట్టడానికేనని అన్నారు. ఎమ్మార్వో, సబ్ రిజిస్ట్రార్‌లు ఎనీవేర్ రిజిస్ట్రేషన్ పేరిట వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేయడమేకాకుండా ఒకే సర్వే నె ంబరును వేర్వేరు వ్యక్తుల పేర్ల మీదకు బదలాయించిన సందర్భాలు కో కొల్లలు అని చెప్పారు. మియాపూర్ భూ కుంభకోణమే అందుకు నిదర్శనమని తెలిపారు. మన ఊరు-మన ప్రణాళిక, గ్రామజ్యోతి, పథకాల అమలుతో గ్రామాల స్వరూపమే మారిపోతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు ఉమ్మడిగా గ్రామాల వారీగా నివేదికలు రూపొందించాలని ఆదేశించారని, రెండేళ్లు గడిచినా గ్రామాలకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని చెప్పారు. గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయని, కేసీఆర్ మాత్రం కమిషన్లు వచ్చే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథకు వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తూ గ్రామ పంచాయతీలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల పనితీరుపై కాదు... సీఎం కేసీఆర్ నీ పనితీరుపై ప్రజల్లో సర్వే చేయించుకునే దమ్ముందా..? అని నన్నూరి నర్సిరెడ్డి ప్రశ్నించారు.

సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భారతీయ జన తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నైజాం సర్కారోడ సినిమా యూనిట్ డాక్టర్ లక్ష్మణ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనపై ప్రజలకు వాస్తవాలు తెలిసే విధంగా సినిమాను నిర్మించాలని తెలిపారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణాకు సెప్టెంబర్ 17న విముక్తి కలిగిందని అన్నారు. ఎన్నికల ముందు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కేసీఆర్ ప్రచారం చేశారని, తీరా అధికారంలోకి వచ్చాక విమోచన దినోత్సవం నిర్వహించకుండా మజ్లిస్ పార్టీతో టీఆర్‌ఎస్ కుమ్మక్కై తెలంగాణ అమరవీరులను అవమానపరిచారని ఆయన ఆరోపించారు. దొడ్డి కొమరయ్య అమరత్వంతో ఉద్యమంలో వచ్చిన గుణాత్మక మార్పు సాయుధపోరుకు శ్రీకారం చుట్టడంతో తెలంగాణ పల్లెలన్నీ నిజాం సైన్యాలను తరిమి కొట్టాయని ఆయన అన్నారు. సరిగ్గా 1947 ఆగస్టు 15న దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవం సంబరాలు అంబరాన్నంటాయి. కానీ ఆ తరుణంలో తెలంగాణ పల్లెలు నిజాం నవాబు రజాకార్ల అమానుష మారణ కాండతో తల్లడిల్లియాని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీల అండతో ఏర్పడిన వాలంటీర్ దళాలు సాగించిన సాయుధపోరు, అదే తరుణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలోని ఇండియన్ యూనియన్ సైన్యాలు హైదరాబాద్ స్టేట్‌పై జరిపిన పోలీస్ యాక్షన్‌ల ఫలితంగా 1948 సెప్టెంబరు 17న తెలంగాణ స్టేట్ ఇండియన్ యూనియన్‌లో విలీనమైంది. అలాంటి చరిత్రపై సినిమాను రూపొందించడం అభినందనీయమని డాక్టర్ లక్ష్మణ్ తెలిపారు.

ఖైరతాబాద్ గణేశుడి దర్శనానికి పోటెత్తిన భక్తులు

హైదరాబాద్, సూర్యప్రతినిధిః దేశ వ్యాప్తంగా వినాయక చవితి సందడి మొదలైంది. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద వినాయకుడిగా గుర్తింపు పొందిన ఖైరతాబాద్ గణేషుడి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో భక్తులు బారులు తీరారు. దాంతో ఖైరతాబాద్‌లో ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ట్రాఫిక్ ను సరాళం చేయడానికి పోలీసులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

టీడీపీ రెబల్స్‌పై వేటు



- కాకినాడలో ముగిసిన ఎన్నికల ప్రచారం
- హెూరాహెూరీ ప్రచారంలో ఇరు పార్టీలు
- 29న 48 వార్డులకు 196 కేంద్రాల్లో పోలింగ్

కాకినాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రెబల్స్‌పై అధికార పార్టీ కొరడా ఝుళిపించింది. పార్టీ నిబంధనలను పాటించని వారిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఆదివారం సాయంత్రం వరకు ఇరుపార్టీల అగ్రనేతలు కాకినాడలో ప్రచారం నిర్వహించారు. ఇరు పార్టీలు హోరాహోరీ ప్రచారం నిర్వహించాయి. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఈ నెల 29న మొత్తం 48 వార్డులకు 196 కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. నంద్యాల ఉప ఎన్నిక తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలను అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రతిష్మాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొంది. అభివృద్ధే ప్రధాన ఎజెండాగా అధికార తెలుగుదేశం పార్టీ ప్రచారం నిర్వహించింది. ఆ పార్టీ తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండు రోజుల పాటు కాకినాడలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ, బీజేపీ ఓటర్లను గెలిపించాలని కోరారు. ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. 39 వార్డుల్లో తెలుగుదేశం అభ్యర్థులు, 9 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఎన్నికల హామీలను విస్మరించారంటూ వైకాపా ప్రచారం నిర్వహించింది. ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన ఆదివారం ఆ పార్టీ అధినేత జగన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. విజయసాయిరెడ్డి, బొత్స, రోజా తమ పార్టీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 48 వార్డుల్లో వైకాపా అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొంది. మొత్తం 17 వార్డుల్లో అభ్యర్థులను ఆ పార్టీ బరిలోకి దింపింది. ఆ పార్టీ తరపున పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, పల్లంరాజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 241 మంది అభ్యర్థులు బరిలో ఉండగా వీరిలో 121 మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ఆదివారం సాయంత్రం ముగిసింది. చివరి రోజు కావడంతో పార్టీలు హోరాహోరిగా ప్రచారంతో కాకినాడ వేడెక్కింది. కాకినాడలోని మొత్తం 48 డివిజన్లకు పోలింగ్ జరగనుంది. సెప్టెంబర్ 1న ఓట్లను లెక్కిస్తారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమి చేస్తోంది. టీడీపీ 39, బీజేపీ 9 స్థానాల్లో పోటీ చేస్తోంది. వైసీపీ మాత్రం ఒంటరిగా బరిలోకి దిగుతోంది. 48 స్థానాల్లో వైసీపీ పోటీ చేస్తోంది. కాకినాడలో సీఎం చంద్రబాబు రెండు రోజులు ప్రచారం చేయగా.. జగన్ మాత్రం ఒక్క రోజు మాత్రమే ప్రచారం చేశారు.


టీడీబీ రెబల్ అభ్యర్థులపై వేటు...

నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెదేపా రెబల్ అభ్యర్థులుగా పోటీలో ఉన్న పలువురిని సస్పెండ్ చేస్తూ ఆ పార్టీ నిర్ణయం తీసుకుంది. పార్టీ బలపరచిన అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీచేస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు తెలిపారు. 9వ డివిజన్ నుంచి సీకోటి అప్పలకొండ, 36వ డివిజన్ నుంచి సత్యంశెట్టి ఆదిలక్ష్మి, కొటికలపూడి నాగమల్లిక 5వ డివిజన్ నుంచి బుర్రా గంగాభవాని, దేవు ఉమా మహేశ్వరి, బత్తుల గంగాభవానీలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాంబాబు తెలిపారు.

సీఎం పర్యటనతో నేతల్లో ఉత్సాహం

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వచ్చింది. శనివారం 47, 49, 50 డివిజన్లకు నాగమల్లితోట, 1, 2, 3 డివిజన్లకు గోడారిగుంటలో ప్రజలనుద్దేశించి సీఎం ప్రసంగించారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వచ్చిన హాస్యనటుడు వేణు మాధవ్‌తో ఫొటోలు దిగేందుకు స్థానికులు పోటీ పడ్డారు. 1వ డివిజన్ నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పేరాబత్తుల లోవబాబు, 2వ డివిజన్ కాలా సత్తిబాబు, 3వ డివిజన్ గుత్తుల అచ్చియమ్మ, 49వ డివిజన్ పాలిక ఉషారాణి, 50వ డివిజన్ అభ్యర్థి పలివెల త్రిమూర్తులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో పాదయాత్రగా సీఎం షభకు వచ్చారు. తెదేపా సీనియర్ నాయకుడు గుణ్ణం చంద్రమౌళి ఆధ్వర్యంలో సుమారు 500 ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు.

కాకినాడలో టీడీపీకి కులసంఘాల మద్దతు



కాకినాడ,సూర్యప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా కాకినాడ కార్పోరేషన్ ఎన్నికల్లో వివిధ కుల సంఘా లు తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటిం చాయి. కాకినాడ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబుతో 12 కులాలకు చెందిన నేతలు ఆదివారం భేటీ అయ్యారు. చంద్రబాబు ఒక్కో కుల సంఘం నేతలతో విడివిడిగా భేటీ అయి టీడీపీ అన్ని వర్గాలను అభివృద్ధి చేసేందుకు చేస్తున్న కృషి ని వివరించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను పైకి తీసుకొచ్చి వారికి ఆర్థిక ప్రయోజనాలు చేకూ ర్చాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దీంతో కాకినాడ కార్పోరేషన్ ఎన్నికల్లో తమ మద్దతు టీడీపీ ఇస్తామని వారంతా ప్రకటించారు.

అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగారు

వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి



నెల్లూరు, మేజర్‌న్యూస్ః పోలీసులు అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగారని వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. క్రికెట్ బెట్టింగ్ కేసులో నెల్లూరు ఎస్పీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డిని పోలీసులు ఆదివారం విచారించారు. అనంతరం బయటకు వచ్చిన ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ బెంగుళూరులో బ్యాంకు అకౌంట్ ఉందా అని అడిగారని, అయితే నాకు నెల్లూరులో తప్ప మరో చోట లేదని చెప్పానన్నారు.

బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బీజేపీ నేతకు వినతి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః పార్లమెంటులో బిసి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించడానికి పూర్తిస్థాయి మద్దతు ఇవ్వాలని బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం బీజేపీ నేత రాంమాధవ్ హైదరాబాద్ వచ్చిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, గుజ్జ రమేష్, నీల వెకంటేశ్, నర్సింహాగౌడ్, పెరిక సురేష్ తదితర నేతలు ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 15 బీసీ డిమండ్లతో కూడిన వినతి పత్రాన్ని కృష్ణయ్య రాంమాధవ్‌కు అందించి మాట్లాడారు. 70ఏళ్ల స్వతంత్ర భారతంలో రాజకీయ రంగంలో బీసీల ప్రాతనిథ్యం 14శాతం దాటలేదన్నారు. ఇటీవల కేంద్రం సేకరించిన గణాంకాలే అందుకు నిదర్శనమన్నారు. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థ ధనస్వామ్యంగా మారిపోయిందని, డబ్బుల ప్రభావం ఎన్నికల మీద విపరీతంగా ఉందని, ఈ నేపథ్యంలో ఆర్థికంగా బలోపేతంగా లేని బీసీలు ఎన్నికలలో గెలవలేరని తెలిపారు. దేశంలో 56శాతం జనాభా ఉన్న బీసీలకు రాజకీయ రంగంలో సరియైన ప్రాతినిథ్యం లేదంటే.. చట్ట సభలలో బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బీసీల పట్ల ప్రధాని నరేంద్రమోదీ సానుకూలంగా ఉన్నందున, తమ సామాజిక వర్గానికి న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం బీసీల సమస్యల పరిష్కారానికి ప్రధాని నరేంద్రమోదీతో చర్చించనున్నట్లు రాంమాధవ్ బీసీ నేతలకు హామీ ఇచ్చారు.

ఉక్కుపాదం మోపడం దారుణం : అంబటి రాంబాబు



కాకినాడ, మేజర్‌న్యూస్‌: రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న కాపులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం దారుణమని వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. హామీలు అమలు చేయమని అడిగితే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. పోలీసుల దాడిలో గాయపడి ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాపు జేఏసీ నాయకుడు వాసిరెడ్డి ఏసుదాసును ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా, లేదా అని నిలదీశారు. తమ జాతి ప్రయోజనాల కోసం ముద్రగడ పద్మనాభంకు పాదయాత్ర చేసే హక్కు లేదా అని అడిగారు. ఆయనకు ఏం జరిగినా రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. పోలీసుల వల్లే ఏసుదాసు కాలికి గాయమైందని, ఉద్యమకారులతో వ్యవహరించడం అలాగేనా అని ప్రశ్నించారు. ఇదిలావుంటే తూర్పుగోదావరి జిల్లా వీరవరం వద్ద ముద్రగడ పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. ఆయనను తమ వ్యానులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. ఎక్కడికి తీసుకెళుతున్నారనేది పోలీసులు వెల్లడించలేదు. వ్యానులోంచి ముద్రగడ తన మద్దతుదారులకు అభివాదం చేశారు.

ఉప పోరులో బెట్టింగ్ జోరు

- నంద్యాల ఓటుపై పోటెత్తిన బెట్టింగ్
- వైసిపి, టిడిపిల కాయ్‌రాజా కాయ్
- జయాపజయాలపై రూ. 500 కోట్ల పందాలు
- బెట్టింగ్ బరిలో బడా బాబులు
- భారీ పోలింగ్‌తో పెరుగుతున్న బెట్టింగ్ రాయుళ్లు
- రూ.కోటికి రెండు కోట్లు టిడిపి బంపర్ ఆఫర్
- సర్వేలతో వెనక్కుతగ్గిన వైసిపి వర్గాలు
- కొన్ని గంటల్లో వెలువడనున్న ఫలితాలు

(హైదరాబాద్,న్యూస్ నెట్‌వర్క్): ఒకవైపు అధికారం, మరోవైపు సానుభూతి టిడిపికి నంద్యాల ఉప పోరులో అనుకూలంగా ఉన్న అంశాలు. ఏపీ ప్రజలు గత ఎన్నికల్లో వైకాపాను తిరస్కరించడం, వరుస వలసలు నంద్యాల ఉపపోరులో వైకాపాకు ప్రతికూల అంశంగా చెప్పవచ్చు. వరుస వలసలతో విలవిలలాడుతున్న వైకాపాకు నంద్యాల ఉప పోరులో గతంలో కంటే ఓట్లు తగ్గే అవకాశం ఉందన్నది రాజకీయ నిపుణుల అంచనా. ఇవన్నీ పక్కన పెడితే సందిట్లో సడేమియా అన్నట్లుగా నంద్యాలలో ఉప పోరులో గెలుపు, ఓటములపై భారీగా బెట్టింగ్ సాగుతోంది. ఉప పోరు భారీగా జరగడంతో బెట్టింగ్ రాయుళ్లు రంగంలోకి దిగారు. టిడిపి విజయంపై రూ.కోటికి రెండు కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు సమాచారం. కాగా తాజాగా నంద్యాల ఉపపోరుపై వరుస సర్వేలతో తొలుత విజయంపై ధీమా వ్యక్తం చేసిన వైకాపా వర్గాలు కొంత మేర వెనక్కు తగ్గినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా నంద్యాల ఉప పోరులో ఓటింగ్ శాతం పెరిగిన కారణంగా బెట్టింగ్‌ల జోరు కూడా తీవ్రమైంది. సహజంగా పోలింగ్ రోజు వరకే ఏ ఎన్నికలపైనైనా పందేలు జరుగుతుంటాయి. కాగా నంద్యాల ఉపఎన్నికపై మాత్రం ఓటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా తీవ్రమవుతుండటం గమనార్హం. పోలింగ్‌కు కౌంటింగ్‌కు మధ్య నాలుగు రోజులు గడువు ఉండటంతో బెట్టింగుల జోరుకొనసాగుతున్నది. సోమవారం కౌంటింగ్‌తో పోలింగ్ సరళిని పరిశీలించి, ప్రశాంతంగా ఆలోచించుకొని బెట్టింగ్‌లు కాస్తున్నారు. పోలింగ్‌కు ముందే రెండు తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా ఇతర దేశాలలోని ఎన్‌ఆర్‌ఐలు సైతం భారీ ఎత్తున పందేలు వేసుకున్నారు. అప్పట్లో జరిగిన బెట్టింగులు రూపాయికి రూపాయి ఇచ్చే విధంగా జరిగాయి. పోలింగ్ తరు వాత పందేల తీరు మారింది. ప్రభుత్వంపై వ్యతి రేకత ఎక్కువగా ఉన్నందు వల్లే ఎక్కువ శాతం ఓట్లు పోలయ్యాయని వైసీపీ శ్రేణులు పైకి ధీమా వ్యక్తం చేస్తూనే బెట్టింగ్ విషయంలో వెనుకడుగు వేస్తున్నారు. శనివారం నాటికి వైకాపా రూపాయన్నరకు తాము రూపాయ మాత్రమే ఇచ్చుకుంటామని ముందుకు వస్తున్నారు. అభివృద్ధికి పట్టం కట్టేందుకే ఓటర్లు పెద్దఎత్తున తరలివచ్చి పోలింగ్‌లో పాల్గొన్నారని, పైగా భూమా కుటుంబంపై పెల్లుబికిన సానుభూతి కూడా కొంత వరకు దోహదపడిందని గెలుపు ఖాయమనే ధీమాలో ఉన్న తెలుగు తమ్ముళ్లు ఏ పందెంకైనా తాము సిద్ధం అంటూ రంగంలోకి దిగుతున్నారు. పోటీ పందెం వేసేవారికోసం డబ్బు మూటలు చేతపట్టి గాలిస్తున్నారు. మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ సర్వే ఫలితాల ప్రభావం కూడా బెట్టింగ్‌లపై పడింది. తెలుగుదేశం తరుపున బెట్టింగ్‌లు పెట్టే వారికి మరింత ఊపు వచ్చింది. లగడపాటి సర్వే ప్రభావంతో ఢీలా పడ్డ వైసీపీ శ్రేణులు పందెం విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. టీడీపీ తరుపున పందెం వేసే వారు ఒకరే బరిలోకి దిగుతుండగా, వైసీపీ తరుపున పందెం వేసే వారు నలుగురైదుగురు కలసి వేస్తున్నారు.పోలింగ్‌కు ముందు... అంటే, ఈ నెల 16 నుంచి 19వ తేదీ మధ్య కూడా నంద్యాల నియోజకవర్గంలో ఆర్జీస్ ఫ్లాష్‌టీమ్ సర్వే నిర్వహించింది. అయితే, ఎన్నికల కమిషన్ ఆదేశాల నేపథ్యంలో ఆ వివరాలను బయటపెట్టలేదు. ఆ సర్వే ప్రకారం... తెలుగుదేశానికి 50.19 శాతం, వైసీపీకి 37.42 శాతం ఓట్లు దక్కుతాయని అంచనా వేశారు. పోస్ట్ పోల్ సర్వేలో టీడీపీ బలం మరింత పెరగడం గమనార్హం. మరోవైపు... హైదరాబాద్‌కు చెందిన ఆరా అనే సంస్థ కూడా నంద్యాలలో పోలింగ్ అనంతరం సర్వే నిర్వహించింది. ఆ సంస్థ... తెలుగుదేశానికి 49.7 శాతం, వైసీపీకి 44.5 శాతం ఓట్లు వస్తాయని లెక్కకట్టింది. ఫలితాలు మూడు శాతం అటూ ఇటుగా ఉండొచ్చని తెలిపింది. దీంతో వైకాపా వైపు బెట్టింగ్ కాయడానికి నేతలు, వ్యాపారులు కొంత మేర వెనకడుగువేస్తున్నారు.

రూ.500 కోట్లు దాటిన బెట్టింగులు....




నంద్యాల ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్‌లు ఎల్లలు దాటుతున్నాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర దేశాలలో సైతం జూదం జడలు విప్పుతోంది. నంద్యాల ఉప పోరులో వైకాపా, టిడిపిల మధ్య రూ. 500కోట్ల మేర బెట్టింగ్‌లు సాగుతున్నాయన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. కేంద్ర, రాష్ట్రాలలో జరిగే ఎన్నికలలో బెట్టింగ్‌లు కాయడం సర్వసాధారణమే. ఈ నేపథ్యంలో బెట్టింగ్ రాయుళ్లు అధికంగా స్థానికులే ఉంటారు. అయితే నంద్యాల ఉపఎన్నిక బెట్టింగ్ రాయుళ్లలో మరింత వేడి పుట్టించింది. రెండు పార్టీలు ఈ ఎన్నికలను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవటంతో రాష్ట్రం అంతటా ఉత్కంఠ రేకెత్తించాయి. పందేల జోరు పెరిగింది. ఇప్పటికే జిల్లా అంతటా కలపి 500 కోట్లకు పైగా బెట్టింగులు జరిగాయని అంచనా. గుంటూరులోనే ఇంచుమించు45 కోట్లకు పైగా పందాలు జరిగాయని సమాచారం. రాయలసీమలో భారీ ఎత్తున జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో విజయవాడ, నరసరావుపేటలో 35 కోట్లకు పైగా పందాలు జరిగినట్లు అంచనా. మెజారిటీపై కాకుండా కేవలం గెలుపుపైనే పందాలు జరిగాయి. లక్షకు లక్షన్నరే కాకుండా రెండు లక్షలు ఇచ్చే విధంగా నరసరావుపేట ప్రాంతంలో బెట్టింగ్‌లు జరగటం విశేషం. కర్నూలు, అనంతపురం, కడప, నెల్లూరు, జిల్లాల్లో 100 కోట్లకు పైగా పందాలు జరిగాయి. మాచర్ల, రెంటచింతల, వినుకొండ, సత్తెనపల్లి తెనాలి ప్రాంతాలలో కూడా బెట్టింగ్‌లు జోరుగా జరుగుతున్నాయి. కౌంటింగ్‌కు ఒకే రోజు ఉండటంతో పందాలు రూ.500కు పైగానే పెరిగే అవకాశం ఉంది.

కాకినాడ కార్పొరేషన్ గెలిచి బాబుకు గిఫ్ట్‌గా ఇస్తాం



కాకినాడ,సూర్యప్రతినిధి: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీదే విజయం అని రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలో మహిళలకు గౌరవం పెరిగిందని, ఏ వార్డులోకి వెళ్లిన ప్రతి ఒక్కరూ టీడీపీకే ఓటు వస్తామని చెబుతున్నారని అన్నారు. ఎక్కువ సీట్లు మహిళలకే ఇచ్చారని, కాకినాడలో విజయం సాధించి కాకినాడ కార్పొరేషన్ బాబుకు గిఫ్ట్‌గా ఇస్తామని అనంతలక్ష్మి అన్నారు. ఆమె భర్త సత్యనారాయణ మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటు వెయ్యండి భవిష్యత్తులో అభివృద్ధిని ప్రోత్సహించండి అన్న నినాదంతో ప్రచారంలోకి వెళుతున్నామని అన్నారు. తన పరిధిలో ఉన్న ఆరు డివిజన్ల అభివృద్ధికి రూ. 69 కోట్లతో సిమ్మెంట్ రోడ్లు వేయడం జరిగిందని చెప్పారు. కుళాయిలు, గ్యాస్, పెన్షన్లు ఇలా ఎవరికి ఏది కావాల్సి వచ్చినా గత మూడేళ్ల నుంచి వార్డుల్లో తిరుగుతూ అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన అన్నారు. మూడేళ్లలో రూ.2 కోట్లే ఖర్చు చేశారని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారని, వారి వ్యాఖ్యల్లో నిజం లేదని, ఒక్క వీధిలోనే డ్రైన్ కోసం రూ. 2 కోట్లు ఖర్చు పెట్టామని, గత ప్రభుత్వాలు, గత ముఖ్యమంత్రులు చేయని విధంగా కాకినాడ కార్పొరేషన్ 48 డవిజన్లలో స్మార్ట్ సిటీ పేరుతో వేల కోట్లు ఖర్చు పెట్టి అన్ని వసతులు కల్పిస్తున్నామని సత్యనారాయణ చెప్పారు.

కడెం ప్రాజెక్టు గేట్లు తెరిచిన అధికారులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ నిర్మల్ జిల్లా కడెం జలాశయంలోకి పూర్తి స్థాయి నీటిమట్టం వచ్చిచేరడంతో గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయినీటిమట్టం 700 అడుగులు (7.603టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 698.200 (7.138టీఎంసీల)లతో నిండుకుండను తలపిస్తోంది. ఎగువ నుంచి 6376 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కడెం ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్నది. దీంతో 5200 క్యూసెక్కుల నీటిని ఆరో నంబర్ గేట్ ద్వారా గోదా వరికి వదులు తున్నారు. స్వర్ణ ప్రాజెక్టు సామర్థ్యం 1183 అడుగులకు గాను 1179.9 అడుగులకు చేరింది. ప్రస్తుతం 1100 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో కొనసాగుతున్నదని అధికారులు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని ప్రాజెక్టు నుంచి 5వేల క్యూసెక్కుల నీటిని ంరాత్రి దిగువకు విడుదల చేశారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు వచ్చి చేరడంతో అధికారులు ఒక గేటును ఎత్తి 5వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. శ్రీరాంసాగ్ర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి క్రమేపీ పెరుగుతోంది. ప్రాజెక్టులోకి 26,375 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నాయి. పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులుకాగా, ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం 1069.4 అడుగులకు చేరుకోవడంతో త్వరలోనే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకునే అవకాశాలున్నాయి.

నవ్యాంధ్ర అభివృద్ధికి కృషి చేయండి

ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును కలిసిన జేఏసీ నేతలు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరింత అంకిత భావంతో పనిచేసి నవ్యాంధ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు పి. అశోక్‌బాబు, కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ నేతృత్వంలో పలువురు ఉద్యోగ సంఘ నాయకులు ఆదివారం ఉదయం గన్నవరం మండలం ఆత్కూరు నందు ఉపరాష్ట్రపతి ముత్తవరపు వెంకయ్యనాయుడును గౌరవపూర్వకంగా కలిసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన శుభాకాంక్షలను అందజేశారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ తొలిసారిగా ఆంధ్రరాష్ట్రానికి చెందిన తెలుగువారు ఉపరాష్ట్రపతిగా ఎంపిక కావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అశోక్‌బాబు తెలిపారు. విభజన చట్టం హామీలను అమలుపరచడంలో నవ్యాంధ్ర రాష్ట్ర



అభివృద్ధికి కేంద్రమంత్రిగా అందించిన సహకారం ప్రతి తెలుగువారు హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోతాయని, భవిష్యత్తు లో ఇదే విధమైన సహకారం అందించాలని అశోక్‌బాబు వెంకయ్యనాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఉద్యోగులతో మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పా ఎంతో కీలకమైనదని, ఇతర రాష్ట్రాల ఉద్యోగుల కన్నా నవ్యాంధ్ర రాష్ట్ర ఉద్యోగులు మరింత సేవాధృక్పదంతో పనిచేసి అభివృద్ధిలో భాగస్వామ్యులైనపుడే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిలో నిలిచే అవకాశం ఉంటుందని సూచించారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ , ఆంధ్రా రాష్ట్రాలో విడివిడిగా పనిచేస్తున్న భార్య, భర్తలు ఒకే రాష్ట్రంలో పనిచేసే అవకాశం కల్పించాలని కేంద్రమంత్రిగా తాను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సూచించడం జరిగిందని తన సూచనను అమలు పరిచి భార్య, భర్తలు ఇరువురు ఒకే రాష్ట్రంలో పనిచేసేలా అంగీకరించడం తనకు సంతోషాన్ని ఇస్తుందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. . ఉపరాష్ట్రపతిని కలిసిన వారిలో ఉద్యోగ సంఘాల నాయకులు డి. సత్యనారాయణ రెడ్డి , కోనేరు శ్రీనివాసకుమార్, భాస్కరరావు , ఎమ్. రాజుబాబు , జి. నారాయణరావు, కోనేరు రవి, డి. కృష్ణకిషోర్ వి. నాగార్జున , ఎ. స్వామి , మధుసూధన్‌రావు తదితరులు ఉన్నారు.

కాకినాడలో వైసీపీదే విజయం

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

కాకినాడ, మేజర్‌న్యూస్‌: కాకినాడ మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీదే విజయం అని ఆ పార్టీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఓ ప్రైవేటు ఛానల్‌తో మాట్లాడుతూ జగన్ ఎప్పుడు వస్తారా? ఆయన ఇచ్చిన హామీలు వినాలని, జగన్ నాయకత్వాన్ని బలపరచాలని కాకినాడ ప్రజలు ఎంతో ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారని అన్నారు. మాట ఇస్తే ఆ మాటపై నిలబడే నాయకుడిని నమ్మాలని, చంద్రబాబు హామీలు ఇచ్చి మాట తప్పారని, ఇక టీడీపీ నేతలు ఏం చెప్పినా వినకూడదని కాకినాడ ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చినట్లు కనబడుతోందని చెవిరెడ్డి అన్నారు. జగన్ నాయకత్వంలో మంచి పరిపాలన వస్తుందని, రాజన్న పాలన వస్తుందని ప్రజలు భావిస్తున్నారని ఆయన అన్నారు.

ముగిసిన కాకినాడ ఎన్నికల ప్రచారం

- రేపే పోలింగ్
- చివరి రోజు హోరా హోరి ప్రచారం
- విమర్శ, ప్రతి విమర్శలతో వేడెక్కిన కాకినాడ




కాకినాడ, మేజర్‌న్యూస్‌: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ముగిసింది. చివరి రోజు కావడంతో పార్టీలు హోరాహోరిగా ప్రచారంతో కాకినాడ వేడెక్కింది. ఈ నెల 29న మొత్తం కాకినాడలోని మొత్తం 48 వార్డులకు 196 కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. సెప్టెంబర్ 1న ఓట్లను లెక్కిస్తారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమిగా పోటీచేస్తున్నాయ. టీడీపీ 39, బీజేపీ 9 స్థానాల్లో పోటీ చేస్తోంది. వైసీపీ మాత్రం ఒంటరిగా బరిలోకి దిగుతోంది. 48 స్థానాల్లో వైసీపీ పోటీ చేస్తోంది. కాకినాడలో సీఎం చంద్రబాబు రెండు రోజులు ప్రచారం చేయగా జగన్ మాత్రం ఒక్క రోజు మాత్రమే ప్రచారం చేశారు. నంద్యాల ఉప ఎన్నిక తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలను అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొంది. అభివృద్ధే ప్రధాన ఎజెండాగా అధికార తెలుగుదేశం పార్టీ ప్రచారం నిర్వహించింది. ఆ పార్టీ తరపున సీఎం చంద్రబాబు రెండు రోజుల పాటు కాకినాడలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ, బీజేపీ ఓటర్లను గెలిపించాలని కోరారు. ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల హామీలను విస్మరించారంటూ వైసీపీ ప్రచారం నిర్వహించింది. ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన ఆదివారం ఆ పార్టీ అధినేత వై.ఎస్.జగన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన కూడా రెండు రోజులు ప్రచారం చేయాల్సి ఉన్న అనారోగ్యం కారణంగా ఒక రోజు పర్యటన రద్దు అయింది. విజయసాయిరెడ్డి, బొత్స, రోజా తమ పార్టీ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 48 వార్డుల్లో వైసీపీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొంది. మొత్తం 17 వార్డుల్లో అభ్యర్థులను ఆ పార్టీ బరిలోకి దింపింది. ఆ పార్టీ తరపున పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, పల్లంరాజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

బీసీల కోసం రాజకీయ పార్టీ

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : భవిష్యత్‌లో బీసీల కోసం రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నామని, త్వరలోనే దీనిపై కార్యచరణ రూపొందించి నిర్ణయం తీసుకుంటామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య తెలిపారు. తిరుపతి, విశాఖ, గుంటూరు, అనంతపురం, కర్నూలు, రాజమహేంద్రవరం ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించి బీసీలందరినీ ఏకతాటిపైకి తీసుకువస్తామన్నారు. 56శాతం ఉన్న బీసీలకు ఏ రాజకీయ పార్టీ కూడా సీట్లు ఇవ్వడం లేదన్నారు. గ్రామస్థాయి నుంచి భవిష్యత్‌లో రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లకు అర్హత, సాంఘిక, విద్యా రంగా ల్లో వెనుకబాటుతనమేనని చెప్పారు. గుంటూరులో నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన చట్టసభల్లో బీసీలకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

స్టార్టప్‌లకు వేదికగా హైదరాబాద్ నగరం

- రాజధాని కేంద్రంగా 2500 స్టార్టప్‌లు
- తెలంగాణ రాష్ట్ర ఐటీ కార్యదర్శి జయేష్ రంజన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: స్టార్టప్‌లకు నగరం వేదికగా మారిందని, ప్రస్తుతం 2500 స్టార్టప్‌లు నగరంలో కార్యకలపాలు తమ నిర్వహిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర ఐటీ కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇండియన్ బిజినెస్ స్కూల్ (ఐఎస్‌బీ)లో ఏర్పాటైన ది ఆగస్ట్ ఫెస్ట్ స్టార్టప్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ స్టార్టప్‌లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు నగరంలో స్టార్టప్ సెల్ పనిచేస్తుందన్నారు. దేశంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ టీ-హబ్ ఆవిష్కరణతో స్టార్టప్‌ల సంఖ్య విపరీతంగా పెరిగిందన్నారు. రెండో ఫేజ్ టీ-హబ్‌తో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. గత సం వత్సరం కాలంగా నగరంలో ఎన్నో ఉత్తమ స్టార్టప్‌లు పుట్టుకొస్తున్నా యన్నారు. బ్యాటరీ సైకిల్ లాంటి స్టార్టప్‌లకు సౌత్ అమెరికా మార్కెట్‌లో మంచి ఆదరణ లభించిందన్నారు. నూతన ఆవిష్కరణలతో ఆలోచనల దశలో ఉన్న స్టార్టప్‌లకు ఆర్థిక చేయూతనందిచడంతో పాటు మెంటర్ షిప్ తో చక్కటి ఫలితాలు సాధించవచ్చన్నారు. మంచి స్టార్టప్‌లకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. సమావేశంలో పాల్గొన్న యూరోపియన్ టెక్ జర్నలిస్టు రాబిన్ వాట్జర్స్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రస్తుతం స్టార్టప్‌కు మంచి ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఎన్నో ఇంక్యుబేటర్ సెంటర్లు తమ సేవలను విస్తరించాయని, ఇది నూతన స్టార్టప్‌లకు చక్కటి వేదికలుగా నిలుస్తున్నాయన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4
సోమవారం 28 ఆగస్టు 2017

ఎలా రాయమంటావ్



వెనక్కి చేరగిలపడి నాఎడమచేతి చిటికెనవేలి గోటిని
మెత్తగా స్పృశిస్తూ ఏదో రాయమంటావ్ నువ్వు..
తెల్లటి ఆకాశంలో ఈదులాడే సన్‌సిల్క్ పక్షుల్లాంటి ఊహలను
ఆమడ దూరం నుండి వినిపించే ఫీల్ మై లవ్ తడి తడి గీతాల్ని
మూల్గుతూ నిద్రపోతున్న బొండుమల్లెల పాండ్స్ కలల్ని
ఎవరికైనా రాయడం సులువే
పచ్చి పచ్చి కలల్ని
కనుల కొమ్మలు వంచి తెంచి
కవిత్వానికి అద్దడమూ సులువే

కానీ నువ్వు రాయమన్నది
ఒక తోట మరచిపోయిన కావలి గేయాన్ని
గొంతు నొక్కబడ్డ హక్కుల కేకను
ముక్కలై చినిగిన మానవత్వపు విలువను
హత్య గావింపబడ్డ పరువు ప్రేమను
సహజంగా చంపివేయబడ్డ ఆదివాసి గ్రామపు ఊపిరులను

అప్పుడెప్పుడో
గుప్పెడు అక్షరాలు నాకిచ్చి
నువ్వు ఆయుధంటా ఖాళీ అయిన క్షణం
నాకింకా గుర్తు

నువ్వప్పుడు నన్ను మళ్ళీ రాయమన్నావ్
ఎప్పటికీ మిగిలిపోయే ఎర్రెర్రని పాటని
అందరికీ గుర్తుండి పోయే
చేగువేరా చుట్టపొగల కావ్యవరుసల పాటని
ఏకంకండని పిలిచే గుండెపిడికెళ్ళ పాటని

రాస్తున్నా నిప్పుడదే చూడు
రక్తమోడుతుంటే నీ గుండె పతాకం రెపరెపలాడుతుంటే
కాలం చేతుల్ని చదునుచేసి పోరాటాన్ని నాటిన పాటను
అమరవీరుల గొంతు మేఘమై
చెమట కురిసే పాటను
సూర్యున్ని గుప్పెట్లో బంధించే గోర్కీ అమ్మ పాటను
సమూహాలకు ముందునడిచే
నిటారుగా నిల్చున్న నినాదపు పాటను
మానవత్వపు సమానత్వపు పాటను

– మెర్సీ మార్గరేట్

వందనం మహాశయా వందనం



సాహితీ సముద్ర తీరంలో
చేతికందిన గవ్వలను చూసే
ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యే
లేత పసి కవి హృదయాలకు
అపురూపమైన ఆణిముత్యంలా
దొరికిన మహానుభావుడు..
కారణ జన్ముడు..దన్యజీవి
మన గిడుగు రామూర్తి పంతులు గారు

గ్రాంధిక భాషపై పిడుగులా దూకినా
వ్యవహారికాన్ని గొడుగులా చేపట్టినా
శాసనాలను అధ్యయనం చేసినా
వ్యాసాలుగా ప్రజలకందించినా
సవర భాష యొక్క లిపిని కనుగొనినా
కథలూ..పుస్తకాలు ప్రచురించినా
వారి బ్రతుకులకు వెలుగు నిచ్చినా
కార్యదీక్షకు తనే నిర్వచనమై నిలిచినా
సాటిలేని మేటి వారు మన గిడుగు వారు
గిడుగు వారి కృషిని మరువలేము
వారు చూపిన మార్గాన్ని వీడలేము

బిరుదులు సత్కారాలను
అటకపైకి విసిరేసి
ఆంధ్రుల హృదయాలలో
స్థిరమైన చోటు సంపాందించి
మహనీయులందరితో
కలిసి సహవాసం చేసి
మన కమ్మనైన భాష
తెలుగు..తెలుగు..అనీ
వ్యవహారిక తళుకులతో
సరళమైన శైలితో..
వెలుగు..వెలుగు..అనీ
పదేపదే నినదించి
ప్రతి గుండెనూ కదిలించి

తెలుగు భాష చరిత్రలో
కొన్ని పుటలను
తనకంటూ నిలు పుకొని
స్వర్ణమయం చేసుకొని
మాకు మార్గదర్శిగా నిలిచిన
మహానుభావుడు..
మన గిడుగు రామ్మూర్తి పంతులు గారు

– *గంజాం భ్రమరాంబ*
9949932918

ప్రేరణ



ప్రసరణ తప్పా
కిరణాలకు గమ్యం లేదు!
కదలిక తప్పా
అలలకు గమ్యం లేదు!
వీయడం తప్పా
గాలికి గమ్యం లేదు!
గమనం తప్పా
కాలానికి గమ్యం లేదు!

అణువణువునా చలనమే
అడుగడుగునా భ్రమణమే
నిశ్చలత ఎరుగని ప్రకృతి
నిర్వేదం ఎరుగని నవ్యత!

నీవు నేనని ఎల్లలు లేవు
నింగి నేలని హద్దులు లేవు
బంధనం ఎరుగని స్వేచ్ఛ
స్వార్థం ఎరుగని స్వచ్ఛత!

నీ కృతి కావాలి ప్రకృతి పదం
నీ స్మృతి కావాలి ప్రకృతి వరం
నీ హృది కావాలి ప్రకృతి భావం
నీ శృతి కావాలి ప్రకృతి రాగం!

గమ్యానికి విలువైన సందర్శనం
లక్ష్యసాధనకు ఏకైక మార్గదర్శనం
అభ్యుదయానికి అసలైన ఆదర్శం
పురోగమనానికి నిలువెత్తు నిదర్శనం!

– *పుట్టి గిరిధర్,*
మహబూబ్ నగర్,
9491493170.

ఆంధ్ర వాల్మీకి వాసుదాసు సుందరకాండ ఎందుకు చదవాలి?

రావణుడి అంతఃపురాన్ని పరిశీలించిన హనుమంతుడు

– వనం జ్వాలా నరసింహారావు, ఫోన్ :8008137012



పుష్పక విమానం మధ్యలో, అర్ధ యోజనం వెడల్పు, యోజనం పొడవున్న రావణుడి ఇంటిని చూసి, అందులోకి పోయి, అక్కడ సీతాదేవి కనపడుతుందేమోనని వెతకసాగాడు హనుమంతుడు. మేడలనేకం వున్న రావణుడి నగరంలోని బలవంతులైన రాక్షసుల ఇళ్లలోనూ, రావణుడుంటున్న ఇంటిలోనూ, తనకార్యక్రమాన్ని కొనసాగించాడు మారుతి.

ఆ ఇంట్లో మూడు-నాలుగు కొమ్ములున్న ఏనుగులు, దూరం-దూరంగా కట్టబడి వున్నాయి. యుద్ధానికి సిద్ధంగా ఆయుధాలెత్తి నిలబడ్డ యోధులు కాపలాకాస్తున్నారా ఇంటిని. రావణుడి భార్యలతో-వాడపహరించుకుని వచ్చిన స్త్రీలతో, రాచకన్నెలతో నిండి వున్నదా ఇల్లు. తిమింగలాలు, మొసళ్లు, పొడుగాటి చేపలు, ఇతర జలచరాలతో కలతచెంది అల్లకల్లోలమైన సముద్రంలా వుందా ఇంటి ప్రదేశం. కుబేరుడి సంపద, ఇంద్రుడి ఐశ్వర్యం, దిక్పాలకులందరి లక్ష్మి ఆ ఇంట్లోనూ, వాడి బంధువుల ఇండ్లలోనూ వుంది. ఇవన్నీ గమనించాడు హనుమంతుడు.

అలాంటి అందాల మేడల మధ్యలో వున్న పుష్పక విమానానికి గతచరిత్ర ఎంతో వుంది. విశ్వకర్మ బ్రహ్మదేవుడి కొరకు రత్నాలతో పొదిగి ఆకాశంలో నిర్మించాడు దానిని మొదట. తనను సేవించిన కుబేరుడికిచ్చాడు బ్రహ్మ కొంతకాలం తర్వాత. కుబేరుడిని యుద్ధంలో గెల్చి, రావణుడు లాక్కున్నాడు దాన్ని. కృత్రిమ జింకల్లాంటి బొమ్మలతో అలంకరించబడిందా విమానం. బంగారపు కంబాలున్నాయి. ధగ-ధగ కాంతులు విరజిమ్ముతూంది. మేరునగమంత ఎత్తుగా వుంది. ఆకాశాన్ని రాసుకుంటూ, మిట్టమధ్యాహ్నం సూర్యుడిలా ప్రకాశిస్తున్నది. బంగారపు మెట్లు, అరుగులు, కిటికీలున్నాయి. నీలాలు, పగడాలు, మంచి ముత్యాలతో చెక్కబడిందది. అట్టి హంగులున్న విమాన ప్రదేశం పైకెక్కాడు హనుమంతుడు. (ఎంతమంది ఎక్కినా మరొకరికి స్థానంకూడా కలిగి వుండటాన్ని పుష్పక విమానంతో పోలుస్తుంటాం మనం. కానీ ఆంధ్ర వాల్మీకి అలా చెప్పలేదు-వాల్మీకి అలా అనలేదు. ఇది గమనార్హం.)

ఆ సమయమ్లో అప్పచ్చులు, పాకాలు, పులిహోర, దధ్యోదనము, కేసరీబాత్, వాంగీబాత్ లాంటి వంటకాల కమ్మని వాసనలు హనుమంతుడిని సంతోషపెట్టూ, తనను బంధువులా రావణాసురుడు తింటానికి రమ్మని పిలుస్తున్నట్లు అనిపించింది. ఆవాసన జాడపట్టుకుని పోసాగాడు హనుమంతుడు. పోతూ గమనించాడెన్నో దృశ్యాలను. మనోహర రత్న



సోపానాలున్న, బంగారు కిటికీలున్న, దంతపు బొమ్మలున్న, పగడాలు, ముత్యాలు, బంగారం, వెండి కలయికల పటుత్వంతో తీర్చిన స్తంబాలున్న, ఆకాశానికెగురగల చిత్రాలు దిద్దిన కంబళ్లున్న, ఇంపు-సొంపైన పొడవాటి సున్దరీమణిలాన్టి-రావణుడి ప్రియభార్య కాగల లక్షణాలున్నటువన్టి, ఇన్టిని చూస్తాడు హనుమన్తుడు. కమ్మని సువాసనలు వ్యాపిన్చి-పక్శుల ధ్వనులు మిన్నుముట్టుతున్డగా-మెత్తని పరుపులు కాంతులీనుతుండగా, రావణాసురుడు తిరిగే ఆ ఇల్లు, సాంబ్రాణి-అగరు వత్తుల పొగలతో, ధూమ్రవర్ణంతో అలరారింది.

రావణాసురుడి రక్షణలో వున్న ఆ ఇల్లు, ఇంపైన ధ్వనులతో వీనులకు-రూపాలతో కళ్లకు-త్రాగటానికి ఇంపైన వాటితో చర్మానికి-వాసనలతో ముక్కుకు-నోరూరిస్తూ నాలుకకు తృప్తినిచ్చాయి హనుమంతుడికి. ఈ పంచేంద్రియ సుఖాలు తల్లివలె తృప్తినిచ్చాయి హనుమంతుడికి. (భార్య వల్ల కలిగే సుఖాలు తల్లివలె అనడంలో అర్థం, హనుమంతుడి జితేంద్రియత్వాన్ని గురించి చెప్పడమే).

(పైవర్ణనంతా కవి చేస్తూ, ముత్యాల గురించిన వివరణ ఇస్తారు కవి. ముత్యాలు: మేఘాలలో-పాముపడగలలో - వెదుళ్ళలో - చేపల్లో - ఏనుగుకుంభాల్లో - చెరకుల్లో-శంఖాల్లో - పంది కోరల్లో - ముత్యపు చిప్పల్లో, పుట్తాయట. మేఘాల్లో పుట్టేవి మానవులకు లభించవు. పాముపడగలోని ముత్యం గురివింద గింజ వన్నెలో వుంటుంది. వెదురులో పుట్టేది మినుప గింజంత పరిమాణంలో నక్షత్ర కాంతికలిగి స్త్రీ వశీకరణకు వుపయోగపడ్తుంది. చేపతలపై వుండే ముత్యం తెల్లగా-మల్లెపువ్వులా వుంటుంది. ఏనుగు కుంభంలో దొరికేది వుసిరి కాయంత వుంటుంది.

చెరకులో లభ్యమయ్యేది ప్రేంకణపు పూవు చాయలో వుంటుంది. పంది కొమ్ములోది రేగిపండంత ఆకారంలో, కుంకుమ ఛాయలో వుంటుంది. వెదురు ముత్యాలు కోడిగుడ్డంత వుంటాయి. ఇవి మంత సాధకులకు లభిస్తాయి. స్వాతివాన చినుకులు ముత్యపు చిప్పల్లో పడితే మంచి ముత్యాలవుతాయి. పూర్వకాలంలో నానా దేశాలవారు వీటి వ్యాపారం కొరకు మనదేశానికి వచ్చేవారు. వీటిలో, ఆణి-సుతారము-సుపాణి అనేవి మంచి జాతి ముత్యాలు).

రావణుడి ఇల్లు, పుణ్యాత్ములు వెళ్లే సామన్య దేవలోకమా? ముఖ్య దేవతలైన ముప్పై ముగ్గురుండే స్థలమా? ఇంద్రుడే వుంటున్న ఇల్లా? బ్రహ్మ లోకమా? అన్న ఆలోచనలో పడ్డాడు హనుమంతుడు. సర్వస్వాన్ని ఓడిపోయిన నేర్పరి జూదగాడు ఇకచేసేందుకు ఏమీలేక-దిక్కుతోచక-కదలక, మెదలక వుండేలాంటి బంగారు దీపాలున్నాయి ఆ ఇంటిలో. ప్రపంచంలో ఎక్కడా సరితూగని ప్రకాశవంతమైన మణులతో చేసిన దీపాలను-సెమ్మెలను చూసాడక్కడ. దీపాల కాంతి-రావణుడి దేహకాంతి-వాడు ధరించిన బంగారపు సొమ్ముల కాంతి, కలవడంతో ఆ శాల మండుతున్నట్లు వెలుగుతోంది. ఆ విశేషం చూసి హనుమంతుడు, ఔరా! అని తనలో మెచ్చుకుంటాడు.

నానావిధాలుగా ప్రకాశించే చీరెలు-హారాలు ధరించి, తాగి-తందనాలాడుతూ, మత్తుగా నిద్రపోతున్న విలాసవంతులైన స్త్రీలను హనుమంతుడు చూసాడక్కడ. అరమోడ్పు కళ్లతో-అందమైన దంతాలతో, విస్తారమైన పద్మాల వాసన కలిగిన ముఖాలతో వున్న, పద్మినీ జాతి స్త్రీలను చూసాడక్కడ హనుమంతుడు. వారి కళ్లు ఉదయాన వికసించి, రాత్రి తమంతట-తామే ముడుచుకునిపోయే తామరపూలవలె సంతోషాన్ని కలిగించాయి. తుమ్మెదలు వీరి చుట్టూ తిరుగుతుండడం వల్ల, వీరి ముఖాలు తామరరేకులను పోలి వున్నాయనవచ్చు. సుందరమైన చల్లదనం, సువాసన, మనోజమైన ఆకారమున్న వారి ముఖాలు నిజంగా పద్మాలేననుకుంటాడు హనుమంతుడు.

పంతుల సౌభాగ్యలక్ష్మి కథానిక 'అమ్మ(కం)'

మరో వంద తప్పక చదవాల్సిన కథానికలు -58

–డా॥ వేదగిరి రాంబాబు, 9391343916



మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలెలా అవుతున్నాయో... ఆఖరికి అమ్మ కుమారుల సంబంధం పైన కూడా డబ్బు ప్రభావం ఎంతగా పడిందో చెప్పే కథానిక 'అమ్మ(కం)'. శీర్షికే మన గుండెల్ని పిండేరస్తోంది! పంతుల సౌభాగ్యలక్ష్మిగారు ఒక మాతృమూర్తిగా ఆలోచించి రాసిన కథానిక ఇది. పార్వతమ్మ శంకరం మాష్టారి భార్య. ఆవిడకి ఇద్దరు కుమారులు, భర్త మరణించిన తర్వాత పెద్దకుమారుడి కుటంబంతోనే ఉంటోంది ఆవిడ. చిన్నకుమారుడు వినాయకరావు ఉద్యోగరీత్యా ఆమెరికాలో స్థిరపడతాడు.

చిన్న కుమారుడు వినాయకరావు ఒకసారి అమెరికా నుంచి స్వదేశానికి తిరిగి రావడంతో ఆ ఇంట్లో తుఫాను ప్రారంభమవుతుంది. చిన్నకుమారుడు, కోడలు పట్ల తల్లి పార్వతమ్మ చూపించే ప్రేమని చూసి పెద్దకొడుకు, కోడలు అపార్థం చేసుకుంటారు. తల్లికి చిన్నకుమారుడంటేనే ప్రేమ ఎక్కువనే అపోహతో తల్లిని బాధిస్తారు. రాకరాక దూరం నుంచి వచ్చారు, మళ్ళీ వెళ్ళిపోతారని ఆమె చూపించిన ప్రేమ అపార్థాలకు దారితీస్తుంది.

'ఇప్పుడే కదా చదువైంది. రెండురాళ్ళు వెనుకవేసుకున్న తర్వాత పెళ్ళి చేద్దాం' అన్నా వినకుండా మేనల్లుడికి తన కుమార్తెనిచ్చి చేసిన మేనమామ అగ్నికి ఆర్ఘ్యం పోయడం మరింత బాధ కలిగిస్తుంది పార్వతమ్మకి.



"మీ తాత ఇచ్చిన మూటలేవీలేవు. బుద్ధిగా చదువుకోండి" అంటూ పెద్దకోడలు మనవల్ని కోప్పడడం పార్వతమ్మని బాధిస్తుంది.

"నాలా పిల్లలు కష్టపడకూడదని కోప్పడుతోంది. దాంట్లో తప్పేముంది?" అంటూ కొడుకు భార్యని వెనకేసుకు వస్తాడు. చిన్నవాడు ఉత్తరం రాయలేదనుకున్నా 'మాకన్నా నీకు చిన్న కొడుకు మీదే ప్రేమెక్కువ' అంటారు పెద్దకుమారుడు, కోడలు. చిన్నకుమారుడు తల్లిని తన దగ్గరకు రమ్మంటాడు. "నేనక్కడకు వెళ్తే దూరంగా ఉండే మీమాద ప్రేమెక్కువగా కనిపించవచ్చు. నాకు స్వంత తమ్ముడైన మీనాన్న నామీద ఏమైనా ప్రేమ చూపిస్తున్నాడా?" కోడలుతో అంటే కొడుకు, కోడలు బాధపడతారు.

దాంతో స్థిరనిశ్చయానికి వచ్చిన పార్వతమ్మ "నేను అమెరికా వస్తున్నట్లు తమ్ముడికి తెలియజేయ్" అంటుంది పెద్దకుమారుడితో.

అమెరికా వెళ్ళి ఎలాగైనా కొంత సంపాదించి పెద్దకొడుక్కి పంపాలనుకుంటుంది. "ముసలివాళ్ళు అమెరికా రావడానికి అక్కడివాళ్ళు ఒప్పుకోవడం లేదు. అక్కడ వృద్ధాశ్రమంలో ఉండేవారికి తిండి, బట్టే కాకుండా, నెలకింతని ఇస్తార"ని ఎవరో చెబితే అలా కూడబెట్టి ఆ మొత్తాన్ని పెద్దకొడుక్కి పంపాలనుకుంటుంది.

"నన్ను వృద్ధాశ్రమంలో చేర్చరా" అంటూ పార్వతమ్మ కలవరించడంతో ప్రారంభమైన కథానిక ఫ్లాష్‌బాక్‌లో ఈ కథంతా చెబ్తారు రచయిత్రి.

ఇప్పటి సమాజ పోకడలను చెప్పే కథానిక. ఎంతో ఆర్ద్రత కలిగించేలా చెప్పారు రచయిత్రి. తెలుగు కథానిక 360 డిగ్రీలలో సమాజాన్ని చూడగలగాలి. సమాజం పట్టించుకోనివాళ్ళ వ్యథలే కాదు, మధ్యతరగతి త్రిశంకుస్వర్గ కథలూ విరివిగా రావాలి.

జాషువా రచనల్లో మాతృభాష ప్రాధాన్యత

(ఆగష్టు 29, తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా)

– *పెంకి విజయ కుమార్, సెల్ : 95533 92949*

సమకాలీన సామాజిక సమస్యలను తన కవితా కుఠారంతో ఖండించి విశ్వశ్రేయస్సును ఆకాంక్షించిన విశ్వనరుడు గుర్రం జాషువా. ది ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ ,దేశభాషలందు తెలుగులెస్స అని కొనియాడబడ్డ తెలుగుభాష తన కళ్ళముందే ఆదరణ కోల్పోతున్న దీనస్థితికి ఆవేదన చెంది తన ఖండికల్లో పరభాషా మోహాన్ని ఖండించారాయన.మాతృభాష పదికాలాలపాటు నిలిచి ఉండాలని తపనచెందిన మాతృభాషాభిమాని జాషువా.

సుసంపన్నమైన చారిత్రక,రాజకీయ,సామాజిక,సాంస్కృతిక నేపథ్యం తెలుగుభాష సొంతం. తెలుగు ప్రజల అస్థిత్వానికి కారణమైన అమ్మభాష కాలం గడుస్తున్నకొద్దీ మసకబారి,కళావిహీనం కావడం నేడు కలిచివేస్తున్న అంశం.అటు విద్యాభ్యాసంలోనూ,ఇటు దైనందిక జీవితంలోనూ తెలుగుమాట ప్రాధాన్యత కోల్పోతుంది.కర్ణుని చావుకి కారణాలెన్నో అన్నట్లుగా, తెలుగు దీపం కొడిగట్టడానికీ కారణాలెన్నో ఉన్నాయి. వ్యాపారం,ఉద్యోగం,సంస్కృతి,విజ్ఞానాల్లోనూ,ప్రజల వ్యాసంగాలలోనూ కాలానుగుణంగా చోటుచేసుకుంటున్న మార్పుల ప్రభావం మూలిగేనక్కపై తాటిపండు పడిన చందాన తెలుగుభాషపై పడుతుంది.ఆ ప్రభావంతోనూ,పాశ్చాత్య పోకడల మోహంతోనూ పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న చందాన తెలుగు ప్రజలు అనుకరణలు చేస్తూ,తెలుగుద(ధ)నాన్ని తమ తెలివి తక్కువతనంతో భ్రష్టుపట్టిస్తున్నారని చెబుతూ జాషువా ఇలా ఆవేదన చెందారు. అనుకరణంబునందు దెలుగయ్యలు నమ్మలు దొడ్డవారు,కావున నివసిం పసాగినవి పో;పెరవారి పసందు పోకడల్ ;/తెలుకుదనంబు,రాట్నమున దీసెడు దారముతోడ మూల్గసాగినది,పురాతనాంగల గేయములన్ శ్రుతిగల్పి పాడుచున్ అని జాషువా ఆనాడే ఆవేదన చెందారు. నేడు ఏ అంశానైనా ఆంగ్లంలో చెప్పడమే నవనాగరికతగా చెలామణి అవుతుంది.వ్యవహారంలో ఉన్న ఆంగ్లపదాలకు సరైన ప్రత్యామ్నాయాలు తెలియక పోవడంవల్ల ఆంగ్లపదాల సంఖ్య తెలుగులో అధికమవుతుంది.దీనివల్ల మనభాషలో రాటుదేలిన పదజాలమంతా క్రమంగా కనుమరుగవుతుంది.ఏదైనా కొత్తపదం ఆంగ్లంనుంచి కానీ ఇతర భాషా సంస్కృతులనుండి కానీ తెలుగులోకి ప్రవేశించినపుడు ఆ పదాన్ని ఉన్నది ఉన్న ట్లుగా అలాగే వాడుతున్నారు. ఇలా చేయక పోవడంవల్ల తెలుగు భాష ప్రాణాలు కృశించి పోతున్నాయని తెల్పుతూ ఓ కాఫీ తపసి! తెనుంగునకు నాయుః ప్రాణముల్ గ్రుంగి,హిందీకిన్ గల్గును చోటు లేదనుచువాదింపం బ్రయత్నింతువా?/

ఆకర్షించు విదేశ వాసనల కిల్లైయున్న నీయింటి యం/దీకాసంతలు రాష్ట్రభాషలకులేవే! తావులూహింపగన్ అని ప్రశ్నించారు.ఒక్క తెలుగు భాషకేకాక అధికార భాషయైన హిందీకి, ఇతర భారతీయ భాషలకు సహితం ఈ దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాషలో మాట్లాడినా,చదివినా మిగిలిన వారికంటే వెనుకబడి పోతామన్న అపోహలు సైతం తెలుగు భాష వెనుకబాటు తనానికి కారణ 'భూతాలు' అవుతున్నాయి. చైనా,రష్యా,జపాన్ ప్రజానీకం పూర్తిగా మాతృభాషలోనే విద్యాభ్యాసం చేస్తున్నారు. అంతర్జాతీయ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఆ దేశాలు అగ్రస్థానంలో ఉన్నాయనడం నిస్సందేహం. ఆంగ్ల భాషను విడిచి పెట్టాలని చెప్పడం ఇక్కడ ఉద్దేశం కాదు. రష్యన్లు ఆంగ్లాన్ని రష్యన్ భాషలోనూ, చైనీయులు చినీ(మాండరిన్)భాషలోనూ

అవగాహన చేసుకుంటున్నారు. కానీ తెలుగు బిడ్డలు మాత్రం మాతృభాషను సైతం ఆంగ్లంలోనే నేర్చుకునే దురవస్థలో కొట్టుమిట్టాడుతున్నారు.ఇదే విషయాన్ని జాషువా ప్రస్తావిస్తూ అవమతి వచ్చువో!తెలుగుటంగన చక్కదనంబు మాట మార్దవమున లెక్కసేయవు సదా పొరిగిండుల పుల్లగూరలో/జవులు వచింతు నీ సహజ చాపల మూడునె? యింగిలీషు చి ల్కవు;వచియింప నేర్తువె,బలా! చిరకా లపు రామ శబ్దముల్ ! అంటూ 'పొరుగింటి పుల్లకూర రుచి' అనే చందంలో ఇంగ్లీషు మోజులో పడి విద్యాబుద్ధులు నేర్పాలనే అత్యుత్సాహంతో పిల్లలపై పరభాషా భారాన్ని మోపుతూ మాతృభాషలోని మాధుర్యాన్ని చేదుపుట్టగా మారు స్తున్నారని వాపోయారాయన. మాతృభాషలన్నీ పదసంపదలో సుసం పన్నాలు. వాడుకలో లేకపోవడంవలన ఈ భాషలు వెనుకబడి పోతున్నా యన్న విషయాన్ని గమనించాల్సిన తరుణమిది. పరభాషా వ్యామోహంతో శాస్త్రసాంకేతిక విద్యా బోధనకు తెలుగు పనికి రాదని చేసే వాదనలో అర్థంలేదు.వాడుకలోకి తీసుకువస్తే ఆధునిక విజ్ఞానాన్ని అలవోకగా అందించగల శక్తి మాతృభాషలకుంది .తెలుగు భాషా సాహిత్యాలకు సేవలందించిన విదేశీయులలో ప్రథమస్థానాన్ని అధిరోహిం చిన సి.పి. బ్రౌన్ మహాశయుడు ఒకానొక సందర్భంలో 'తమ ప్రస్తుత పాలకులతో సంబంధాలు నెరపే భారతీయులకు ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం ఆవశ్యకమయింది' అనడం ఆనాటి వాస్తవం.ఆంగ్లేయుల పాలనలో పనిచేసే వారికి ఆంగ్లభాషలో వ్యవహార జ్ఞానంపై పట్టు ఉండాలనడం సబబే కదా! మరి ఇదే సూత్రం ప్రకారం తెలుగు ప్రాంతాలలో అన్నిచోట్లా తెలుగు పరిమళాలు వెదజల్లబడాలని కోరిక కలిగి ఉండడం అంతే సబబు కదా! కానీ నేటి నాగరికతలో పెనుమార్పులు సంభవించి తెలుగు స్థానంలో ఆంగ్లానికి ప్రాధాన్యత పెరుగుతుంది.అమ్మా,నాన్న అనే ఆత్మీయ పిలువులు మమ్మీ,డాడీగా మారి కర్ణకఠోరం అవుతున్నాయి.ఇటువంటి సంస్కృతిలో మార్పు రావాలని కోరుకుంటూ..నాగజెముడు పురుగున నీ చుట్టు /మూగియున్న నేటి



నాగరికత /తెలుగుదనముతోడ దిని వేయదో;నీ యశోలతాంతములను వాలకమును అంటూ కవి జాషువా హెచ్చరించారు. ఉన్నతమైన ఘన చరిత్ర తెలుగుభాషా సంస్కృతి సొంతం.ప్రకృతిసహితం తెలుగుభాషలోని తియ్యదనాన్ని ఆస్వాదిస్తుంది.ఇటువంటి చక్కని భాషా సంస్కృతిని ప్రక్కకునెట్టి పాశ్చాత్య భాషా సంస్కృతులకోసం వెంపర్లాడవద్దని జాషువా సూచించారు.పండిన పొలాల మంచెలపయి వసించి/కొదమ బెళగువ్వతో గావుకూత పెట్టు/కాపు పడుచుల తెలుగు శృంగార కలన/చెక్కుచెడలేదు,యెరువు దెచ్చినది లేదు అంటూ తెలుగు శృంగార సోయగాలను తనకలంలో జాలువార్చారు.తెలుగు కమ్మదనాన్ని రుచిచూసి ,కమ్మని కవితారుచిని అందరికీ పంచిపెట్టారు. 1.11.2008 నాటికిగానీ తెలుగుకు ప్రాచీనహోదా దక్కే భాగ్యం లభించలేదు.లభించినంత మాత్రాన ఏం ప్రయోజనముంది?విద్యాలయాలు,ప్రభుత్వకార్యాలయాలు, న్యాయస్థానాలు, ప్రయివేటు సంస్థలు,దుకాణాలు,గృహాలు ఒకటేమిటి అన్ని ప్రదేశాలలోనూ తెలుగు ప్రాధాన్యతాక్రమం నానాటికీ తీసికట్టు చందంలో ఉంది.చేజేతులారా జరుగుతున్న ఈ స్వయంకృతాపరాధానికి స్వస్తి పలకాలి. సుసంపన్నమైన భాష జాతిమనుగడకు,కీర్తి ప్రతిష్ఠలకు ఆలవాలం. అపారమైన ప్రేమాభిమానాలుంటే మాతృభాషను పరిరక్షించుకొని,తెలుగు వెలుగుతో ముందుతరాలకు దారిచూపడం సులభమే.అందుకుగాను ప్రభుత్వం,ప్రజలు భాషను అక్కున చేర్చుకొని ఆదరించాలి.జనబాహుళ్యంలోకి భాషను సువ్యాప్తి చెయ్యాలి.ప్రభుత్వం అండగా నిలిచి, పాలనా వ్యవహారాల్లో చోటు కల్పించి మన మాతృభాష తెలుగుకు భద్రత,గౌరవం సమకూర్చాలి .అప్పుడే మహాకవి గుర్రం జాషువా ఆశించిన రీతిలోను, వ్యవహారభాషోద్యమం ద్వారా తెలుగుకు వెలుగులు అందించాలని తపనపడ్డ గిడుగు రామమూర్తి పంతులుగారు ఆశించిన విధంగాను తెలుగుభాష ఆయురారోగ్యాలతో అలరారుతుంది.



ఎగవేతదారులకు పీఎస్‌యూ బ్యాంకుల షాక్

న్యూఢిల్లీ: కొండల్లా పేరుకుపోయిన రుణ బకాయిల వసూళ్లకు పీఎస్‌యూ బ్యాంకుల్లో కదలిక వచ్చింది. రూ 70,000 కోట్ల రుణాలు చెల్లించాల్సిన 5954 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై ప్రభుత్వ రంగ బ్యాంకులు లోన్ రికవరీ యాక్షన్ చేపట్టాయి. ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలోని 21 బ్యాంకులు 5954 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై సర్ఫేసి చట్టం కింద చర్యలు తీసుకున్నాయి. రూ 20943 కోట్ల రుణాల వసూలు కోసం 1,444 మంది డిఫాల్టర్లపై దేశంలో అతిపెద్ద బ్యాంక్ ఎస్‌బీఐ చర్యలు చేపట్టగా, మిగిలిన 20 బ్యాంకులు రూ 48,496 కోట్ల రుణ బకాయిల వసూలు నిమిత్తం 4510 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై చర్యలు తీసుకున్నాయి. పీఎస్‌యూ బ్యాంకులకు మొత్తం రూ 92,376 కోట్లు ఉద్దేశపూర్వక ఎగవేతదారుల బకాయిలున్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. గతేడాదితో పోలిస్తే వీరి సంఖ్య పది శాతం పెరగడం ఆందోళనకరమని తెలిపాయి. 2016-17లో ఎస్‌బీఐ సహా ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ 81,683 కోట్ల రుణాలను రద్దు చేశాయి. కాగా, రుణాల రద్దు విషయంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే.

జన్ ధన్, ఆధార్, మొబైల్ వినియోగదారులు

100 కోట్లకు చాలా దగ్గర

- దూసుకెళుతున్న ఇండియా
- ఫేస్‌బుక్‌లో వెల్లడించిన ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ
- అనుసంధానంతో ఆర్థిక వ్యవస్థ విస్తరణ
- ప్రతి విభాగమూ బిలియన్ మార్క్‌ను తాకుతోంది
- డిజిటల్ దిశగా పయనిస్తున్నాం: జైట్లీ



న్యూఢిల్లీ: దేశంలోని మూడు ప్రధాన అంశాలు 100 కోట్ల మార్కును అందుకునేందుకు దూసుకెళ్తున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఫేస్‌బుక్‌లో ఒక పోస్టు పెట్టారు. జన్‌ధన్, ఆధార్, మొబైల్ వినియోగదారుల సంఖ్య 100 కోట్లవైపు వెళుతోందని తెలిపారు. వీటి అనుసంధానం ఆర్థిక వ్యవస్థను విస్తరింపజేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. బిలియన్ ఆధార్ సంఖ్యలను బిలియన్ బ్యాంక్ ఖాతాలతో, బిలియన్ మొబైల్ ఫోన్లతో అనుసంధానిస్తామని అన్నారు. ఒక్కసారి ఇది పూర్తి అయితే భారత ఆర్థిక వ్యవస్థ డిజిటల్ రూపంలో ఏకతాటిపైకి వస్తుందని అన్నారు. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన మూడో వార్షికోత్సవం సందర్భంగా ఆయన ఈ పోస్టును పెట్టారు. జీఎస్టీతో ఏక పన్ను విధానం అమల్లోకి వచ్చినట్లే ఈ అనుసంధానంతో దేశం మొత్తం ఒకే ఆర్థిక వ్యవస్థ కిందకు వస్తుందని తెలిపారు. దీనికి అవతల మరే భారతీయుడు ఉండే అవకాశం లేదన్నారు. ప్రస్తుతం లక్ష్యం పెద్దదే అని.. అయినా కొనసాగుతామని పేర్కొన్నారు. ప్రస్తుతం జన్‌ధన్ ఖాతాల ద్వారా దాదావు 7 కోట్లమంది పేదలు ప్రతినెలా ఎలక్ట్రానిక్ విధానంలో చెల్లింపులు చేస్తున్నారన్నారు.

జన్‌ధన్‌లోకి రూ. 65 వేల కోట్లు: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జన్‌ధన్ యోజన ద్వారా ఇప్పటి వరకు దాదావు 30 కోట్ల కుటుంబాలు ఖాతాలు తెరిచాయని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. ఈ ఖాతాల్లో రూ. 65,000 కోట్లు జమ అయ్యాయని వెల్లడించారు. ఆదివారం మన్‌కీ బాత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రేపటితో ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన పథకం ప్రారంభించి మూడేళ్లు పూర్తవుతోందన్నారు. ఈ పథకం ఇండియాలోనే కాకుండా ఇతర దేశాల్లోనూ ఓ చర్చనీయ అంశంగా మారిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ పథకంపై ఇప్పటికే బ్యాంకులు సర్వే నిర్వహించి సామాన్య మానవుడికి పలు ప్రయోజనాలు కలుగుతున్నట్లు వెల్లడించాయని తెలిపారు. అంతే కాకుండా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి ముద్రా యోజన పథకాలు కూడా ఉత్తమ ఫలితాలను అందిస్తున్నాయని అన్నారు. వీటి వల్ల పేదప్రజలకు తమ జీవితాలపై భరోసా ఏర్పడుతుందని వెల్లడించారు.

రూ. 16 వేలు తగ్గిన హెచ్‌టీసీ వైవ్ ధర




హైదరాబాద్: అత్యుత్తమ వర్చువల్ రియాలిటీ హెడ్‌సెట్‌లను అందిస్తున్నామని పేర్కొంటున్న హెచ్‌టీసీ తన వైవ్ వీఆర్ హెడ్‌సెట్ల ధరను రూ. 16 వేల వరకూ తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. సోమవారం నుంచి వైవ్ రూ. 76,990కే లభిస్తుందని, దీంతోపాటు వైవ్ పోర్ట్ సబ్‌స్క్రిప్షన్ ఉచిత ట్రయల్‌ను అందిస్తున్నామని సంస్థ తెలిపింది. వినియోగదారులకు సంపూర్ణ వీఆర్ అనుభూతిని అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా హెచ్‌టీసీ చైర్ పర్సన్ చిర్ వాంగ్ వ్యాఖ్యానించారు. పరిశ్రమ డిమాండ్ మేరకు మంచి ప్రొడక్టులను అందించేందుకు కట్టుబడి వున్నామని ఆమె తెలిపారు.

స్వాగతం పలుకుతున్న మధ్యప్రదేశ్



హైదరాబాద్: మధ్యప్రదేశ్‌లోని వివిధ పర్యాటక స్థలాలకు ప్రాచుర్యం కల్పించేందుకు ఆ రాష్ట్ర పర్యాటక హైదరాబాద్‌లో రోడ్‌షోను నిర్వహించింది. మధ్యప్రదేశ్ పర్యాటక మండలి అడిషనల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ శ్రీకాంత్ పాండే, ఎగిక్యూటివ్ డైరెక్టర్ ఓం విజయ్ చౌదరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ వర్గాలు, కులాలు, జీవనశైలుల సమ్మిళితంగా ఉన్న రాష్ట్ర సాంస్కృతిక వారసత్వం ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్తుందని, దేశంలోనే ఆర్థికంగా వృద్ధి చెందుతున్న ప్రధాన రాష్ట్రాల్లో ఒకటైన మధ్యప్రదేశ్‌లో పర్యాటక రంగం శరవేగంగా వృద్ధి చెందుతోందని వారు తెలిపారు. తమ రాష్ట్రాన్ని పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు వివిధ ప్రణాళికలను రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు. ఆకర్షించే సాల్ వృక్షాలు, వెదురు పొదలు తదితరాలతో 77,700 చ.కి.మీ. అటవీ విస్తీర్ణాన్ని తాము కలిగి ఉన్నామని, 9 జాతీయపార్క్‌లు, సాత్పురా వన్యప్రాణి సంరక్షణ కేంద్రం, నేషనల్ చంబల్ గడియల్ శాంచురీవంటి 25 సంరక్షణ కేంద్రాలు, ఖజురహో, భిమ్‌బెట్కా, సాంచి తదితర యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలాలతో రాష్ట్రం ఉందని అన్నారు.

విజయవాడలో సర్జికల్ రోబో



విజయవాడ: కేన్సర్ మరియు ఇతర సంక్లిష్ట సర్జరీల్లో వైద్యులకు సహకరించేలా తయారు చేసిన విప్లవాత్మక రోబో విజయవాడను పలకరి,చింది. నగరంలోని ప్రశాంత్ హాస్పిటల్‌లో నెలాఖరు వరకూ డావిన్సీ రోబో ప్రదర్శన ఉంటుందని, ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. ఇప్పటివరకూ కార్ల నుంచి పెయింటింగ్ దాకా, చెస్ నుంచి హోటళ్ళలో వెయిటర్ల వరకూ, దైనందిన పనుల్లో రోబోటిక్స్ మరియు కృత్రిమమేధస్సులు అన్ని రంగాలనూ సత్తా చాటుతున్నాయని, సర్జికల్ శిక్షణ పొందిన రోబోను విజయవాడ మరియు తిరుపతిలలో ప్రదర్శిస్తున్నామని, ఈ సందర్భంగా ప్రముఖ సర్జన్లు ఆయా సదస్సుల్లో రోబోటిక్ సర్జరీ యొక్క ప్రయోజనాలను వివరిస్తూ వైద్యుల సందేహాలకు సమాధానాలిస్తారని అపోలో హెల్త్‌సిటీ యూరో గైనకాలజిస్ట్ డాక్టర్ రూమా సిన్హా తెలిపారు.

బ్రిటానియా కొత్త ప్రొడక్టులు



హైదరాబాద్: రూ. 1800 కోట్లకు చేరుకున్న భారత ప్రీమియం క్రీమ్ బిస్కెట్ కేటగిరీలో మరింత ఉన్నత స్థితికి చేరడమే లక్ష్యంగా బ్రిటానియా కొత్త శాండ్‌విచ్ క్రీమ్ బిస్కెట్ వెరైటీలను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ట్రీట్ పేరిట ఇప్పటికే ఉన్న వెరైటీలకు తోడుగా వీటిని విడుదల చేస్తున్నట్టు సంస్థ మార్కెటింగ్ విభాగం వైస్ ప్రెసిడెంట్ అలీ హారిస్ షేరే వెల్లడించారు. ఈ బిస్కెట్లు తమ కస్టమర్లను ఆకర్షిస్తాయని అంచనా వేస్తున్నట్టు ఆయన తెలిపారు. వెనీలా, చాక్లెట్, ఫ్రూట్ క్రీమ్ వెరైటీల్లో రూ. 10, రూ. 30 ప్యాక్‌లలో ఇవి లభిస్తాయని అన్నారు.

'నానో'తో నష్టాలే: టాటా మోటార్స్

న్యూఢిల్లీ: 'నానో' రూపంలో కేవలం లక్ష రూపాయలకే కారును అందించిన టాటా మోటార్స్, ఇప్పుడు దానికి ప్రత్యామ్నాయాలను వెతికే పనిలో ఉంది. ఈ కారుకు అతి తక్కువ మార్జిన్లు మాత్రమే వస్తుండటంతో నష్టపోతున్నామని భావిస్తున్న సంస్థ, నానో కార్ల తయారీ నిలిపివేసి, బ్యాటరీ ఆధారిత నానో కార్లను తయారు చేయాలని భావిస్తోంది. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వర్షన్ నానో విడుదలవుతుందని సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీశ్ బొర్వాంకర్ తెలిపారు. నానో తయారీ తమకు లాభదాయకంగా లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే, లక్షకే కారును అందించామన్న తృప్తి తమకు మిగిలిందని, షేర్ హోల్డర్లలో ఉన్న సెంటిమెంట్ ను తాము నిలుపుకుంటామని తెలిపారు.

తయారీ ధరలకే ఆభరణాలు

ప్రారంభించిన మంత్రి కేటీఆర్ దంపతులు

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: దక్షిణ భారత దేశంలో ఆగ్రగామిగా బాసిల్లుతున్న లలితా జ్యువెల్లరి ప్రతిష్ఠాత్మకమైన అతి పెద్ద షోరూం సోమాజిగూడ సర్కిల్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమలు, గణులు,పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటి రామరావు దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోకేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, హోం మంత్రి నాయిని నర్సింహ్మా రెడ్డి, శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్, స్ధానిక ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డిలు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ సందర్భంగా లలితా జువెల్లరి చైర్మన్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ లలితా జ్యూవెలరీ ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ షోరూం ప్రపంచంలోనే అతి పెద్ద షారుంలలో ఒకటి అని తెలిపారు. 1.30.000 చెదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నదని ఇందులో నగలు మూడు కోట్ల వరకు విలువ చేసే డైమండ్స్ అభరణాలు ఉన్నాయని తెలిపారు. మద్య తరగతి వారికి బడా వ్యాపారస్తులకు అనుగునంగా రూపొందించామని అన్నారు. తయారి ధరలకే బంగారు నగలు అందించడంతో పాటు ఎలాంటి జిమిక్కులు లేకుండానమ్మకంగా వ్యాపారం అనుసరిస్తున్నా మన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బుకు గరిష్ట స్థాయి గ్రాముల బంగారాన్ని ఇవ్వడమే మా ఉద్దేశమని అన్నారు. మునుపెన్నడు చూడని స్ధాయిలో చైన్లు, గాజులు, నెక్లస్, చోకర్లు, హారం,ఒడ్డాణం, ఉంగరాలు, ఆకర్శింపచేసే డిజైన్లతో పాటు మనసును హత్తుకునె నగలు ఉన్నాయని తెలిపారు. షోరూమ్ ప్రత్యేకత నగలను మొబైల్‌లో ఫోటో తిసుకొని ఇతర షోరూమ్‌లలో ధరలను చెక్ చెయించుకొని మా దగ్గర తెలుసుకొని కొనుగొలు చేసే అవకాశం ఉందన్నారు. ఏ షోరూంకు పోయి తెలుసుకున్న అక్కడి కంటె మా వద్దె తక్కువ దరలకు లభిస్తాయని, నాణ్యతలో ఎలాంటి రాజీ పడె అవసరం లేదని కష్టమర్లకు నచ్చిన డిజైన్‌లు మా వద్ద లక్షల్లో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లైక గ్రూప్ చైర్మన్ ఎ సుభాస్కర్ దంపతులు, ప్రముఖులు, పారిశ్రామిక వేక్తలు, తదితరులు పాల్గొన్నారు.

సమాజం అభివృద్ధి కోసం పాటుపడాలి

విజయవాడ, సూర్య బ్యూరో : ప్రతి వ్యక్తి తన కోసం కాకుండా సమాజం అభివృద్ధి కోసం పాటు పడాలని అప్పుడే సమాజంలో ఉన్న దారిద్ర్యం, నిరక్ష్యరాస్యతలను రూవుమాపే అవకాశం ఏర్పడుతుందని ఉపరాష్ట్రపతి ముప్పవరవు వెంకయ్యానాయుడు తెలిపారు. ఆదివారం ఉంగుటూరు మండలం ఆత్కూర్ స్వర్ణ భారతిట్రస్ట్‌లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను జ్యోతిప్రజ్వలన చేసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఉపరాష్ట్రపతి ముప్పవరవు వెంకయ్యానాయుడు మాట్లాడుతూ 13వ ఉపరాష్ట్రపతిగా పదవి అలంకరించిన తరువాత మొదటి సారిగా తెలుగు నేలకు వచ్చి పౌరసన్మాన కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత స్వర్ణ భారత్‌ట్రస్ట్‌లో నిర్వహించే హెల్త్ క్యాంవులో పాల్గొన్నానన్నారు. ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ట్రస్ట్‌కు రావటం పదవిరీత్యా కుదిరే అవకాశం ఉండదని ఇలా వీలుచేసుకుని పాల్గొనన్నారు. నాకు మొదటి నుంచి గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేదవారికి సేవచేయటం ఇష్టమని అందుకు వారి కోసం ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనటం ఆదనందంగా ఉంటుందన్నారు. అందుకు ప్రత్యేకంగా అధికారులకు చెప్పి తన పర్యటన లో భాగంగా తమిళనాడు పర్యటనను ఏర్పాటు చేసుకున్నానన్నారు. దేశంలో ఇప్పటికే పేదలకు వైద్యం అందుబాటులో లేదని, అలాంటి వైద్య సదుపాయాలు కల్పించేందుకు ఇటువంటి వైద్య శిభిరాలు ప్రజలకు ఉపయోగపడతాయన్నారు. పేదలకు సేవచేయడమే ఓ అనుభూతని అందుకోసమే 1617 సంవత్సరాల క్రితమే స్వర్ణభారతి ట్రస్టును ప్రారంభించామన్నారు. ఈ సేవా కార్యాకమాలను ముందుకు తీసుకు వెళ్ళడానికి ట్రస్టు సభ్యులు కృషి చేయాలన్నారు. ఇంకా సమాంలో సాంఘిక అసమానతలు, అవిద్య, దారిద్ర్యం ఉన్నాయని వీటిని పారద్రోలేందుకు ప్రభుత్వాల కృషితో పాటు ప్రజలు కూడా భాగస్వాములు అవ్వాలని అప్పుడే సాధ్యమవుతుందన్నారు. జీవితానికి ఓ అర్థం ఉండాలని, నీకోసమే కాకుండా సమాజానికి ఉపయోగపడే విధముగా జీవించాలని, ఇది భారతీయ సంస్కృతీ, సాంప్రదాయంలో భాగమేనన్నారు. మానవ సేవయే మాధవ సేవయని, దేవునికి నైవేద్యం పెట్టే కన్నా పేదవాడి ఆకలి తీర్చడమే నాదృష్టిలో అత్యంత ప్రీతిదాయమని చెప్పారు. ఆనాటి మహనీయుడు గురజాడ చెప్పిన మాట దేశమంటే మట్టికాదు దేశమంటే మనుషూలోయ్ అనే తెలుగు నానుడిని గుర్తు చేస్తూ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యాన్ని వివరించారు. ప్రతి వ్యక్తి సమాజ హితం కోసం ఆలోచించాలని, సమాం కోసమే జీవించాలని ఈ సందర్భంగా గుర్తు చేసారు. స్వర్ణ భారత్ ట్రస్టు లాంటివి దేశంలో, రాష్ర్టంలో, జిల్లాలో ఇలాంటివి ఇంకా ఎక్కువగా రావాలని అప్పుడే పేదవారికి మేలు జరుగుతుందన్నారు. తెలుగు రాష్ర్టాల గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్ మాట్లాడుతూ స్వర్ణ భారతిట్రస్ట్ వల్ల పేద ప్రజలకు వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు రైతు కుటుంభ నేపథ్యం నుంచి రావటంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మేలు చేయటానికి ఈ ట్రస్ట్ ద్వారా వీలు ఏర్పడిందన్నారు. భారతదేశమంటేనే గ్రామీణ నేపథ్యం ఎక్కువగా ఉన్న ప్రజలు నివశించే ప్రాంతాలు అని, అలాంటి నేపథ్యం ఉన్న ప్రాంతాలకి ఈ ట్రస్ట్ వల్ల మేలు జరుగుతుందన్నారు. ఈ ఫౌండేషన్ వల్ల నిరుద్యోగులకు నైవుణ్యాభవృద్ధి శిక్షణను ఇవ్వటం వల్ల ఎంతో మందికి ఉపాధి అవకాశాలు, మహిళలకు అల్లికల్లో శిక్షణ ఇవ్వటం వలన స్వయం ఉపాధిలో అవకాశాలు లభించాయని తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఈ కార్యక్రమానికి హాజరైన



వివిధ కాలేజీలకు చెందిని విద్యార్థినీ, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ స్వర్ణ భారతిట్రస్ట్ నేపథ్యాన్ని వివరించారు. ఎంతో మందికి ఈట్రస్ట్ ద్వారా ప్రయోజనం లభిస్తుందని, ప్రముఖ వైద్యులు దీని ద్వారా పేదలకు హైదరాబాద్ తరహా వైద్యం పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చి ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు, శాసనసభ్యులు వల్లభనేని వంశీమోహన్, కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, నగర పోలీస్ కమీసనర్ గౌతం సవాంగ్, ట్రస్ట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణాదిపై బీజేపీ గురి!

- వచ్చే ఎన్నికల్లో పార్టీకి దక్షిణాది కీలకం
- కర్నాటకలో బలం పదిలం
- తమిళనాడులో 'గ్రూపుల'విలీనం సక్సెస్
- ఇప్పటి వరకు గెలవని 150 స్థానాలపై నజర్

న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధిః వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మరో మారు అధికారం ఛేజిక్కించుకునేందుకు బీజేపీ రథసారథులు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 350 పార్లమెంటు స్థానాల్లో విజయమే లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ ఇప్పటి నుంచే తగిన కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తున్నది. దీంతో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలంటే దక్షిణాదిలో పార్టీ భవిష్యతవ్యంపై ఆధారపడి ఉంది. దీంతో బీజేపీ రథసారథులు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాలు దక్షిణాది రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టిసారించారు. అన్ని దక్షిణ రాష్ట్రాలలో పూర్తి స్థాయిలో బలపడేం దుకు క్షేత్రస్థాయిలో చర్యలు ప్రారంభించారు. ఇప్పటి వరకూ బీజేపీ గెలవని 150 స్థానా లపై ప్రత్యేక నజర్ పెట్టారు. ఏపీ, తెలంగాణలో ఒంటరిగా బలపడేందుకు శాయశక్తులా ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈ రెండు రాష్ట్రాలలో పొత్తులపై ఎన్నికల సమయంలోనే నిర్ణయం తీసుకోవాలన్న వాదనసైతం పార్టీలో బలంగా వినిపిస్తున్నది.

తెలంగాణలో బలపడేందుకు అస్త్రాలు : తెలంగాణలో బీజేపీ బలోపేతానికి అన్ని ప్రయ త్నాలను పార్టీ జాతీయ, రాష్ట్ర నేతలు ఇప్పటికే మొదలుపెట్టారు. ముఖ్యంగా ఇటీవల టీఆర్‌ఎస్ ప్రభుత్వంపై రాష్ట్ర నేతలు ఒంటికాలుపై నిల్చొని ఆరోపణలు సంధిస్తున్నారు. ముఖ్యంగా వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బలపడేందుకు పభుత్వ అవినీతే తమ ప్రధాన అస్త్రంగా ముందుకెళ్తున్నారు. సరైన సమయం సర్కార్‌పై పోరాటం చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎంఐఎం అడుగులకు టీఆర్‌ఎస్ మడుగులొత్తుతూ విమోచన దినోత్సవాన్ని విస్మరిస్తోందని, దాన్ని ఎలాగైనా జరిపితీరాలన్న పట్టుదల పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు.

వలసనేతలకు : త్వరలోనే కాంగ్రెస్, టీడీపీ, టీఆర్‌ఎస్ పార్టీల నుంచి బీజేపీలోకి భారీ ఎత్తున నేతల చేరికలుంటాయని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ముఖ్యనేతలకు పార్టీలో మంచి అవకాశాలు కల్పించి వచ్చే ఎన్నికల్లో అధికారపార్టీకి తామే ప్రత్యామ్నాయం అని రాష్ట్ర నేతలు తెలుపుతున్నారు. తమిళనాడు రాజకీయాలు ఓ కొలిక్కి వచ్చాక కేంద్ర కేబినెట్, బీజేపీలో భారీ ఎత్తున మార్పులు చోటు చేసుకోనున్నాయి. దీంతో ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పటికే కర్నాటకలో పార్టీకి మంచి బలం ఉంది. దీనితో పాటు తమిళనాడులో సైతం పాగా వేసేందుకు యత్నిస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

మోడీ సర్కారుకు టెన్షన్


నూర్ మహల్, డేరా సచ్‌ఖండ్ బలాన్, డేరా నిరంకారీ, డేరా నామ్‌ధారీ అత్యంత సున్నితమైన ప్రాంతాలని కేంద్రం గుర్తించింది. జరుగుతున్న నష్టానికి డేరా సచ్చా సౌదా నుంచి పరిహారం వసూలు చేయాలని కోర్టు ఆదేశించినా అదేమంత సులువైన విషయం కాదన్నది ఇంటలిజెన్స్ వర్గాల అంచనా. ఒకవేళ తమ ఆరాధ్య దైవం జైలుకే పరిమితమన్న తీర్పు వెలువడితే గుర్మీత్ అనుచరులు, భక్తులు విధ్వంసాలకు దిగవచ్చని, దీంతో పెను ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగుతుందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో, సోమవారం తీర్పు ఇచ్చే సమయానికి అన్ని సమస్యాత్మక ప్రాంతాలనూ తమ అధీనంలోకి తెచ్చుకోవాలన్న ఉద్దేశంతో కేంద్రం భారీ ఎత్తున భద్రతా బలగాలను ఇప్పటికే రంగంలోకి దించింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా ఎదుర్కోగలమని పోలీసులు, ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఏమి జరుగుతుందోనన్న భయం సర్వత్రా నెలకొని ఉంది.

సోమవారం డేరా సచ్చా సౌధా చీఫ్ గుర్మీత్ కు అత్యాచారం కేసులో శిక్ష ఖరారు చేయనుండగా, ఆయనను కోర్టుకు తరలించే నిమిత్తం బయటకు తెస్తే మరింత విధ్వంసం జరగవచ్చని ఇంటలిజెన్స్ అధికారులు ఇచ్చిన నివేదికతో అప్రమత్తమైన హర్యానా ప్రభుత్వం ఆయన ప్రస్తుతం ఉన్న రోహ్‌తక్ జైలులోకే కోర్టును తరలించాలని నిర్ణయించింది. రోహ్‌తక్ జైలులోనే సీబీఐ ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి, గుర్మీత్‌ను అక్కడే హాజరు పరచి తీర్పు వెలువరించేందుకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఇందు కోసం జైలులోని ఓ బ్యారక్‌ను ఖాళీ చేయించిన అధికారులు కోర్టును ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల మధ్య తీర్పు విడుదల కానుండగా, పంచకుల, సిర్సా ప్రాంతాల్లో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు అమలు చేస్తున్నారు. పంజాబ్, హర్యానాల్లోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ, ఇతర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలవుతున్నాయి. రేప్ కేసులో దోషిగా తేలిన ఆయన 7 నుంచి 10 సంవత్సరాల శిక్షను ఎదుర్కోవచ్చని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. ఆపై ఆయన పై కోర్టులో అపీలు చేసుకునే అవకాశాన్ని కూడా న్యాయమూర్తి ఇస్తారని, అయితే, వెంటనే బెయిల్ లభించే అవకాశాలు మాత్రం లేవని తెలుస్తోంది. కాగా, గుర్మీత్ తనపై అత్యాచారం చేశారని చెబుతున్న యువతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడం గమనార్హం.

సర్వత్రా ఉత్కంఠ

మాట్లాడుకుంటున్నారు. పోటీ ప్రధానంగా ఉన్న టీడీపీ, వైసీపీ శ్రేణుల్లో నరాలు తెగే ఉత్కంత నెలకొంది. ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసినా పోలింగ్ అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో సోమవారం ఫలితాలు వెలువడిన తరువాత వర్గ పోరు భగ్గుమనే పరిస్థితి ఉన్నట్లు స్థానిక నేతలు చెబుతున్నారు. దీంతో శాంతి భద్రతలకు సంబంధించి పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ఎస్పీ గోపినాథ్ జెట్టి ఇప్పటికే హెచ్చరించారు. నంద్యాల నియోజక వర్గంలో నంద్యాల టౌన్‌ది ఒక ఎత్తై తే నంద్యాల రూరల్, గోస్పాడు మండలాలలో పరిస్థితులు మరో ఎత్తు. రెండు మండలాల్లో దాదాపు 40 గ్రామాలు ఉండగా అన్ని గ్రామాల్లో కూడా రెండు వర్గాలుగా ప్రజలు విడిపోయి ఉండడం కనిపిస్తుంది. ఆయా వర్గాలు ఎదురు పడి మాట్లాడుకునే సంధర్భాలు కూడా అరుదయ్యాయి. నంద్యాల మండలంలోని గ్రామాలన్నీ నందికొట్కూరు నియోజకవర్గానికి ఆనుకుని ఉండడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యంగా అయ్యలూరు, చాపిరేవుల, మిట్నాల, భామవరం, పాండురంగాపురం, బ్రాహ్మణపల్లి, గుంతనాల, వైఎస్ నగర్ తదితర గ్రామాలు వర్గ రాజకీయాలకు పెట్టింది పేరుగా ప్రచారంలో ఉంది. ఈ గ్రామాల్లో ఎన్నిక పలితాల తరువాత ఎలాంటి ఘటనలు జరుగుతాయో అనే అనుమానాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. దీంతో పోలీసులు ఆయా గ్రామాల్లో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. గోస్పాడు మండలంలో కూడా ఇదే వాతావరణం కనిపిస్తోంది. గోస్పాడు మండలంలోని యాళ్లూరు, ఎంక్రిష్టాపురం, గోస్పాడు, దీబగుంట్ల, పార్వతీపురం, జిల్లెళ్ల, జులేపల్లి, చింతకుంట్ల, పసురపాడు, తేళ్లపురి గ్రామ ప్రజల్లో ఆందోళన నెలకొంది. నంద్యాల పట్టణంలో పరిస్థితి కూడా ఆందోళన కలిగిస్తోంది. భూమా, శిల్పా వర్గాలు ఎదురుపడిన ప్రతిసారీ ఘర్షణ వాతావ రణం నెలకొనడంతో ఫలితాలు వెలువడే సమయంలో ఏం జరుగుతుందో అన్న టెన్షన్ నెలకొంది. పట్టణంలో ఓల్డ్ సిటీ నడిగడ్డ, సూరజ్ హటల్ సెంటర్, శిల్పా సెంటర్, ఆత్మకూరు బస్టాండ్, శ్రీనివాస్ సెంటర్ తదితర ప్రాంతాల్లో అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎవరు గెలిచినా మెజారిటీ అంతంతే : ఉప ఎన్నికల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ జరగడంతో ఇది తమకే ఉపకరిస్తుందని ఇరుపార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే నాయకులు లెక్కల్లో మునిగి తేలుతున్నారు. గెలువు తమదేనని, మెజార్టీ ఎంత వస్తుందో చూడాలని ధీమా వ్యక్తం చేస్తున్నారు. 255 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎక్కడెక్కడ ఎంత శాతం పోలింగ్ నమోదైంది? పోలింగ్ కేంద్రం పరిధిలో ఏఏ సామాజిక వర్గాలు ఉన్నాయి? వారు ఎటువైపు మొగ్గు చూపి ఉంటారు? ఇలా లెక్కలను ముందేసుకుని అంచనాల్లో నిమగ్నమయ్యారు. పోలింగ్ సరళిని చూసి గెలువుపై ఇరుపార్టీలు ధీమాగానే ఉన్నాయి. అయితే టీడీపీ నాయకులు బలమైన ఆత్మవిశ్వాసంతో నంద్యాల



కోటపై జెండా ఎగురవేస్తామని అంటున్నారు. పట్టణంలో చేపట్టిన అభివఎద్ధి పనులు ఓట్ల రూపంలో విజయం అందిస్తాయని వారి ధీమా. పట్టణంలో 1,42,628 మంది ఓటర్లు ఉంటే 1,05,629 మంది ఓటు వేశారు. 74.06 శాతం పోలింగ్ నమోదైంది. వారిలో పురుషులు 51,410 మంది, మహిళలు 54,218 మంది ఉన్నారు.

టీడీపీ మొదటి నుంచి పట్టణంపైనే నమ్మకం పెట్టుకున్నారు. 30 ఏళ్లుగా కలగా మారిన రహదారుల విస్తరణను చేపట్టారు. అత్యధికంగా ఉన్న మెప్మా పొదువు మహిళలకు బకాయి ఉన్న పసువు కుంకుమ నిధులు, వడ్డీ మాఫీ నిధులు ఒక్కొక్కరికి రూ.10వేల దాకా ఖాతాలో జమ చేశారు.

గెలిపిస్తే మహర్దశ : జగన్

రోజైన ఆదివారం ఆయన మాట్లాడుతూ సంవత్సం తర్వాత టీడీపీ పాలన ఉండదని, వైసీపీ పాలన వస్తుందని అన్నారు. కాబట్టి కౌన్సిల్‌కు వైసీపీ అభ్యర్థులను గెలిపించుకుందామని, అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపు ఇచ్చారు. హామీలిచ్చిన నేతలు వాటిని నెరవేర్చకపోతే కాలర్ పట్టుకుని నిలదీయాలని వెఎస్ జగన్ పిలుపునిచ్చారు. వైసీపీ అధికారంలోకి వస్తే మూడు నెలల్లోనే అగ్రిగోల్డ్ బకాయిలు చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో చంద్రబాబు ఇంటికి కేజీ బంగారం కారు కూడా ఇస్తానని హామీలు ఇస్తారని ఇలాంటి హామీల వల్ల రాజకీయాలు దిగజారిపోతున్నాయని దుయ్యబట్టారు. రైతులకు, పొదురపు సంఘాలకు రుణమాఫీ చేస్తామని చెప్పిన చంద్రబాబు మాట తప్పారని మండిపడ్డారు. గత ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయారని అన్నారు. వైఎస్సార్సీపీకి ఓటు వేస్తే ముగిరిగిపోయినట్టేనని చంద్రబాబు వ్యాఖ్యలు చేస్తున్నారని, కానీ, చంద్రబాబుకు ఓటు వేస్తే అది మురిగిపోతుందని జగన్ పేర్కొన్నారు. 'ఏడాదిన్నర తర్వాత ఎన్నికలు వస్తాయని చంద్రబాబే చెబుతున్నారు. ఆ లెక్కన్న రాబోయేది మన పాలనే. మన పాలనలో కాకినాడ కౌన్సిల్‌ను అన్నిరకాలుగా అభివృద్ధి చేసుకుందాం' అని జగన్ ప్రకటించారు. ఇంకా జగన్ ప్రసంగిస్తూ "జాబు రావాలంటే బాబు రావాలన్నారు. లేకుంటే 2 వేల నిరుద్యోగ భృతిని ఇస్తామని ప్రకటించారు. ఒక్క ఉద్యోగం లేదు. ఇప్పటికీ 39 నెలలు గడిచింది. అ లెక్కన్న ప్రతీ ఇంటికి చంద్రబాబు 78 వేలు బాకీ పడ్డార'ని జగన్ గుర్తు చేశారు. బెల్ట్ షాపులన్నీరద్దు చేస్తామన్నారు. కానీ, ఇప్పుడు వీధికొక బెల్ట్ షాపు కనిపిస్తోంది. పొదుపు సంఘాల రుణాలు మాఫీ కావాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు. ఒక్క రూపాయైనా మాఫీ చేశారా? పొదుపు మహిళలను బాబు దారుణంగా మోసం చేశారని జగన్ ధ్వజమెత్తారు. "రైతులకు భేషరతుగా రుణ మాఫీ హామీ ఇచ్చారు. ఆ హామీలు నెరవేర్చకపోగా కరెంట ఛార్జీలు విపరీతంగా పెంచారు. గతంలో 200 రూపాయలు వస్తే ఇప్పుడది 500 కి చేరింది. ఇది చాలదన్నట్లు ఇంటి పన్ను వెయ్యి రూపాయలకు పెంచారు.

గెలుపు మాదే: చంద్రబాబు

అర్హత లేదన్నారు. తనపై 24 కేసులు పెట్టినా తాను భయపడలేదని సీఎం తెలిపారు. తానుప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. కాకినాడలో అన్ని స్థానాల్లోనూ తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని, తమ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఆకాశమే హద్దుగా కాకినాడను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే అనర్హులకు ఓటేస్తే ఎలాంటి ఉపయోగం ఉండబోదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతవి ఉన్మాద చర్యలని విమర్శించారు. ఎవరంటే వాళ్లు వస్తే ఈ ప్రాంతానికి నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. వైకాపాకు ఓటేస్తే కాకినాడను బెట్టింగ్‌లో అమ్మేస్తారని ఆరోపించారు. క్రికెట్ బెట్టింగ్‌లో ఉండే విపక్ష నాయకులకు ఓటు అడిగే హక్కు లేదని, వారు ఆ డబ్బుతోనే కాకినాడ ఎన్నికల్లో దిగారని విమర్శించారు. బెట్టింగ్‌ల ద్వారా పిల్లల జీవితాలను నాశనం చేస్తారన్నారు. ప్రతిపక్షానికి ఓటేస్తే మురిగిపోతుందన్నారు. ముఖ్యమంత్రినే రోడ్డుపై కాల్చేయాలి.. ఉరితీయాలి.. చెప్పుతో కొట్టాలి అనే వ్యక్తికి సామాన్యులు లెక్కా? అని ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డుపడుతున్న వారిని ఓటు ద్వారా చిత్తుగా ఓడించాలని, అరాచకాలకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఏటీఎంలలో దొంగనోట్లు పెట్టి డబ్బు కాజేసే ముఠా అంటూ కాకినాడ గత పాలకుల అకృత్యాలపై ధ్వజమెత్తారు. ఆక్రమిత భూములను పేదలకు పంచుతామని వివరించారు. సాంకేతిక విధానాల ద్వారా గుర్తించి ఎవరు తప్పుచేస్తే వారిపైనే నేరుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు నల్లేరుపై నడకేనన్నారు. కాకినాడ కాజాను ప్రపంచానికి పరిచయం చేయాలని తెలుగుదేశం పార్టీ చూస్తుంటే వైకాపా నేతలు రాష్ట్రాన్ని పులివెందులగా మార్చాలని చూస్తున్నారన్నారు. పులివెం దులను కాకినాడలా మారుస్తాం తప్ప అరాచకవాదుల ఆగడాలను సహించేది లేదని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో రౌడీల ఆగడాలను సహించబోమని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ కాకినాడను అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో దెయ్యాలు వచ్చి ఫించన్లు తీసుకుపోయే వన్నారు. వైకాపానో, మరో పార్టీనో చేయగలిగింది.. చేసేదీ ఏమీ లేదని వివరించారు. కాకినాడలోని 48 డివిజన్లలోనూ గెలిపిస్తే నగర ప్రగతిని జెట్ వేగంతో చేస్తామని భరోసానిచ్చారు. ఒక్కొక్క ఓటరు బాహుబలి కావాలని ఆకాంక్షించారు. కాకినాడను సుందర నగరంగా మార్చేందుకు రూ.2వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. వెంకయ్యానాయుడు కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఏపీకి మూడు ఆకర్షణీయ నగరాలు ఇస్తామంటే అందులో ఒకటి కాకినాడ కావాలని పట్టుబట్టామని గుర్తు చేశారు. ఉజ్వల భవిష్యత్ ఉన్న రేవు నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభిం1ద్ధి చేసి గుర్తింపు తీసుకువస్తామని తెలిపారు. పారిశ్రామిక నగరంగానూ అభివృద్ధి చేయాలనేది లక్ష్యమని, ఇందుకోసం ఇప్పటికే పలు పారిశ్రామిక ఒప్పందాలు కుదిరాయని అన్నారు. టీడీపీ-బీజేపీ కాకినాడ ఎన్నికల్లో గెలిస్తే అనుకున్న అభివృద్ధి సాధ్యమన్నారు. దేశ చరిత్రలోనే బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత తమ పార్టీదేనని అన్నారు. త్వరలో ఆర్యవైశ్యులకు కార్పొరేషన్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. గొలుసు దుకాణాల పని పడుతున్నామని, ఇసుక అక్రమార్కులను ఇప్పటికే హెచ్చరిం చామని, వారు దారికి రాకపోతే కొరడా ఝుళిపిస్తామని హెచ్చరించారు.

త్వరలోనే మంజునాథ కమిషన్ నివేదిక :

కాపుల రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ త్వరలోనే మంజునాథ కమిషన్ నివేదిక వస్తుందని తెలిపారు. దాన్ని పార్లమెంటుకు పంపి కాపులకు ఇచ్చిన హామీని నెరవేరుస్తామన్నారు. వైకాపా నేతలు కావుల గురించి తమ ఎన్నికల ప్రణాళికలో పెట్టలేదన్నారు. ఇటీవలి వారి ప్లీనరీలోనూ చర్చించలేదని తెలిపారు. కాపుల చిరకాల కోరిక తీర్చే బాధ్యత తనదేనని హామీనిచ్చారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ అమలు చేయలేదని, ఇప్పుడు మాట్లాడుతున్న నేతలు అప్పుడేమయ్యారని ప్రశ్నించారు.

పెరుగుతున్న రైస్ బ్రాన్ వంటనూనె వినియోగం



హైదరాబాద్: రైస్ బ్రాన్ వంటనూనె వినియోగం దేశవ్యాప్తంగా గణనీయంగా పెరుగుతోందని నిపుణులు అంటున్నారు. పూర్తి శాఖాహార నూనెగా యాంటీఆక్సిడెంట్లు అధికంగా కలిగిన ఈ నూనెను వాడితే, మంచి రుచి కలిగిన ఆహారం, ఆరోగ్యవంతమైన గుండెకూ మార్గం అని అంటున్నారు. కేవలం సాధారణ ఆహారానికి రుచిని అందించడమే కాకుండా ఆరోగ్యపరంగా కూడా కీలకమైన పాత్రనూ ఇది పోషిస్తుందని, కొలెస్ట్రాల్‌ను సంతృప్త స్థాయిలో ఉంచడంతో పాటు జీర్ణప్రక్రియపై ప్రభావమూ చూపుతుందని చెబుతున్నారు. అందుబాటులో ఉన్న వంటనూనెలలో అత్యుత్తమ వంటనూనె ఎంచుకోవడం తప్పనిసరని, రైస్ పాలిషింగ్ ప్రాసెస్‌లో ఊక నుంచి దీన్ని తయారుచేస్తారని కొలంబస్ ఓహియో డాక్టర్ షాలినీ పీ రెడ్డి తెలిపారు. 'వంటనూనెల విభాగంలో సరికొత్త రైస్‌బ్రాన్ ఆయిల్ ఆరోగ్యవంతమైనది. ఆహార పదార్థాలు 15 శాత, తక్కువగా నూనెను పీల్చుకుంటాయి. అందువల్ల ఫ్రయ్యింగ్ సమయాల్లో కూడా ఆరోగ్యకరమైన ఆహారం సాధ్యమవుతుంది' అన్నారు.

నూతన గ్రావిటీ స్కెలటన్ విప్లవాత్మక డిజైన్



హైదరాబాద్: చేతి గడియారాల తయారీలో విప్లవాత్మక నైపుణ్యం తీసుకువస్తూ, గ్రావిటీ లైన్ తమ వైవిధ్యతకు మరింత నైపుణ్యతను జోడించి ఈ సారి నూతన స్కెలటనైజ్డ్ వర్షన్‌ను ఆవిష్క రించింది. వినూత్నమైన వారసత్వానికి సృజనా త్మక సాంకేతికతను జోడించి దీన్ని రూపొందిం చామని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. బ్రిడ్జ్ ఆకృతిలో మూవ్‌మెంట్ లైన్స్‌ను సృజనాత్మకంగా నిర్మించామని, ఇది పుటాకార మరియు కుంభాకార ఆకృతిలో తిరుగుతూ గడియారానికి ప్రత్యేకమైన డిజైన్‌ను అందిస్తుందని సంస్థ పేర్కొంది.

గుంటూరులో మ్యాక్స్ బిగ్‌టాలెంట్ హంట్



గుంటూరు: ఫ్యాషన్ బ్రాండ్ మ్యాక్స్ ఫ్యాషన్స్ గుంటూరులో చిన్నారుల మధ్య చిరునవ్వులు పూయించేందుకు 'మ్యాక్స్ లిటిల్ ఛాంప్ బిగ్ టాలెంట్ 2017'ను తీసుకొచ్చింది. లిటిల్ సూపర్‌స్టార్లుకు తమ ప్రతిభను వెల్లడిచేసుకునేందుకు ఈ కార్యక్రమం ఓ వేదికగా నిలుస్తుందని, లిటిల్ ఛాంప్స్ మరియు అతిలోక సుందరిలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకుని, సింగింగ్, డ్యాన్సింగ్, డ్రాయింగ్, ర్యాంప్ వాక్ పోటీలలో పాల్గొనేందుకు ప్రోత్సాహం కల్పించామని, సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ వివేక్ శర్మ తెలిపారు. చిన్నారులు తమ ఆట పాటలతో ప్రతిభ పాటవాలతో ప్రేక్షకులను సమ్మోహన పరిచారని, ఈ సందర్భంగా సరికొత్త ఆటమ్, వింటర్ కలెక్షన్లను విడుదల చేశామని తెలిపారు.

తెలంగాణలో తొలిసారిగా ఉద్యాన మహోత్సవం నిర్వహణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో తొలిసారిగా ఉద్యాన మహోత్సవ కార్య క్రమాన్ని వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులోని పీపుల్స్‌ప్లాజా వద్ద ఐదు రోజుల పాటు నిర్వహించే ఉద్యాన మహోత్సవం-2017లో పండ్లు, కూరగాయలు, పూల సాగులో ఆధునిక సాగు పద్ధతులు, సాంకేతిక అంశాలపై ఔత్సాహికులకు ప్రదర్శనలను నిర్వహించనున్నారు. ఒక్కొక్క జిల్లా నుంచి 100 మంది చొప్పున, రోజుకు 6 జిల్లాల నుంచి రైతులు ఉద్యానప్రదర్శన తిలకించేందుకు ఆహ్వానించనున్నారు. ఐదు రోజులపాటు కొనసాగే ఉద్యాన మహోత్సవ కార్యక్రమంలో సుమారు 3వేల మంది ఔత్సాహికులు పాల్గొనే అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు. కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంతోపాటు జాతీయ ఉద్యాన బోర్డు(ఎన్‌హెచ్‌బీ), అపెడా, క్రెడా, నాబార్డ్, టీఎస్ ఆయిల్‌ఫెడ్, ఐఐహెచ్‌ఆర్, సై ఎస్, ఖాదీ గ్రామోదయ్, కేంద్రీయ పట్టు అభివృద్ధి సంస్థ, తెలంగాణ వ్యవసాయ శాఖ, జైళ్ల శాఖలతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి వివిధ సంస్థలు పాల్గొంటాయని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

జమిలి ఎన్నికల టార్గెట్ 2024

కమిషన్ నోడల్ ఏజెన్సీగా ఉండాలని, 2018 మార్చి నాటికి కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని నీతి ఆయోగ్ సూచించింది. దేశంలో నిత్యం ఎన్నికలు జరుగుతుండడంతో అనవసర వ్యయంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు నిలచిపోతున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ పలు సందర్భాల్లో పేర్కొన్న విషయం విదితమే. ఏకకాల ఎన్నికలకు ప్రధాని, రాష్ట్రపతి మొగ్గు చూపిన క్రమంలో నీతి ఆయోగ్ తాజా సూచనలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

మత హింసను సహించను

ఇప్పుడు బహిరంగ మల విసర్జన జరగడం లేదని వెల్లడించిన మోడీ స్వచ్ఛ భారత్ కల సాకారం దిశగా జరుగుతున్న ఉద్యమానికి ప్రతి ఒక్కరూ చేతులు కలపాలని ఆకాంక్షించారు. ఈ విషయంలో ప్రజలు అందించే సూచనలను తాను ఎంతో జాగ్రత్తగా పరిశీలిస్తుంటానని ఆయన తెలియజేశారు. ప్రస్తుత యువత కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లకు పరిమితమై, మైదాన క్రీడలకు దూరం అవుతుండడం తనను ఆందోళన పరుస్తోందని, భారత యువత మైదాన క్రీడల్లో రాణించాలని ఆయన అన్నారు. ఆరుగురు భారతీయ మహిళా నావికులు ప్రపంచమంతా చుట్టి వచ్చారని, ఈ విషయం తెలిసిన తరువాత తనకెంతో గర్వంగా అనిపించిందని ఆయన తెలిపారు. ఫీఫా అండర్ 17 వరల్డ్ కప్ పోటీల్లో పాల్గొనేందుకు ఇండియాకు వస్తున్న ప్రతి దేశపు జట్టుకూ తాను స్వాగతం పలుకుతున్నానని, ఇక్కడి సంస్కృతి, ఆతిథ్యం వారికి తప్పకుండా నచ్చుతుందనే భావిస్తున్నానని మోడీ తెలిపారు. ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన విజయవంతం అయిందని, ఎన్నో దేశాలు ఈ స్కీమ్‌ను నిశితంగా గమనిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ తెలియజేశారు. వ్యవస్థకు పన్ను రూపంలో వచ్చే కొంత మొత్తం కూడా ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆయన తెలిపారు. ప్రజల జీవన విధానాన్ని మార్చడం వెనుక తొలి అడుగు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని, భావి భారత పౌరులను తీర్చిదిద్దే సమయంలోనే వారికి అన్ని రకాల అంశాలపైనా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని ప్రధాని పిలుపు ఇచ్చారు. ప్రభుత్వ సాయం అవసరమైన ప్రతి ఒక్కరినీ ఆదుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని మోడీ స్పష్టం చేశారు.



'తెలంగాణలో ప్రతిపక్షాలకు స్థానం లేదు'

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి: తెలంగాణలో తొంబయి శాతం ఉన్న బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ సర్కార్ పాటుపడుతుందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ చెరువులను అభివృద్ధి చేసే కార్యక్రమానికి ఓరుగల్లు కాకతీయ రాజుల పేరు పెట్టినట్టు వివరించారు. మిషన్ కాకతీయ మూడో దశ పనులను కూడ అదే స్పూర్తితో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మిషన్ కాకతీయ రెండో దశలో భాగంగా వరంగల్ జిల్లాలోని 824 చెరువులకు 313 కోట్లు మంజూరి చేశామని వివరించారు. త్వరలోనే మరో 253 చెరువులకు కూడ పరిపాలన పరమైన అనుమతులు ఇవ్వనున్నామన్నారు. టె ండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన హరీశ్‌రావు మే మొదటి, రెండవ వారంలో మిషన్ కాకతీయ వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయకు అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు పట్టణ ప్రాంతాలలోని చెరువులను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. నగరాలలోని చెరువులకు మరింత ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. మిషన్ కాకతీయ పనులు పూర్తయితే భూగర్భ జలాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా సాగునీటి అవసరాలు తీరుస్తున్న దేవాదుల ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దీనికి సంబందించిన భూ సేకరణ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపి పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు వినయ్‌భాస్కర్, డాక్టర్ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, కొండా మురళి, నగర మేయర్ నన్నపునేని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొండా దంపతుల దారెటు ?

- టిఆర్ఎస్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కపుల్స్
- వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎర్రబెల్లి ప్రదీప్ చెక్
- ఒక్కటైన గుండు సుధారాణి, బస్వరాజ్ సారయ్య, ప్రదీప్‌రావు
- వారికి అండగా నిలుస్తున్న సీనియర్ ఎమ్మెల్యే దయాకర్‌రావు
- సీనియర్ ఎమ్మెల్యేగా కొండా సురేఖకు గుర్తింపు
- వరంగల్ రాజకీయాలను శాసిస్తున్న కొండా దంపతులు
- ఎక్కడ నుండి పోటీ చేసేందుకైనా రెడీ అంటున్న సురేఖ
- కాంగ్రెస్ నేతలతో సంప్రదింపులు జరుపుతున్న మురళి



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః తెలంగాణ రాజకీయాలలో ఫైర్‌బ్రాండ్‌గా పేరొందిన కొండా దంపతులు టిఆర్ఎస్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి పోటీ చేసి విజయం సాదించిన సురేఖకు నియోజకవర్గంలోని వ్యతిరేక శక్తులన్ని ఒక్కటయి ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. సుదీర్ఘ కాలంగా ఎర్రబెల్లి కుటుంబంతో ఉన్న వైరం కారణంగా వారిని పార్టీ నుండి బయటకు పంపించేందుకు ఓ వర్గం తీవ్రంగా ప్రయత్నిస్తుందనే ప్రచారం జరుగుతుంది. వీరికి మాజీ మంత్రి బస్వరాజ్ సారయ్య, గుండు సుధారాణి, మేయర్ నరేందర్ తదితరులు సహకరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు తూర్పు నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు రంగం సిద్దం చేసుకుంటున్నారు. ఇటీవలే నియోజకవర్గంలో ఓ సభను కూడ నిర్వహించారు. దీనికి సారయ్య కూడ హజరయ్యారు. ఈ పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తున్న మురళీ మాత్రం ఇపుడు సైలెంట్‌గానే ఉన్నారు. తెలంగాణ రాజకీయాలలో ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు ఉన్న కొండా సురేఖ ఓ వైపు, మాస్ లీడర్‌గా ఓరగల్లు జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను శాసించే నాయకుడిగా కొండా మురళి మరో వైపు రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రంపై తమదైన ముద్ర వేస్తున్నారు. నాలుగు సార్లు అసెంబ్లీకి ఎన్నికయిన సురేఖ వైఎస్ క్యాబినేట్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. కాంగ్రెస్ మొదటి సారి అధికారంలోకి వచ్చినపుడు డిసిసిబి ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన మురళి నాలుగు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగారు. అనంతరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. వైఎస్ఆర్ మరణం తర్వాత జగన్‌ను ముఖ్యమంత్రిగా చేయాలంటూ సురేఖ కాంగ్రెస్ అధిష్టాన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తన పదవికి రాజీనామా చేశారు. అప్పట్లో ఆమె తీసుకున్న నిర్ణయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం అయింది. పార్టీ మారిన తన ఎమ్మెల్యేలను రాజీనామా చేయించినపుడు సురేఖ కూడ అప్పట్లో పరకాల అసెంబ్లీకి రాజీనామా చేసి ఉప ఎన్నికల బరిలోకి దూకారు. రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమం బలంగా ఉన్న రోజులలో ఆనాటి అధికార కాంగ్రెస్, ఉద్యమ పార్టీ అయిన టిఆర్ఎస్‌కు చుక్కలు చూపించారు. వందల ఓట్ల తేడాతో ఆమె ఓటమి పాలయ్యారు. దీంతో అప్పట్లోనే వీరి పేరు రాష్ట్ర వ్యాప్తంగా మార్మోగిపోయింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నపుడు వెంటనే ఆ పార్టీ నుండి బయటకు వచ్చిన ఈ దంపతులు తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. అయితే పార్టీలో వీరి ప్రత్యర్థులుగా ఉన్న పొన్నాల లక్ష్మయ్యకు పిసిసి చీఫ్ గా బాధ్యతలు అప్పగించడంతో ఎటూ పాలుపోలేక టిఆర్ఎస్ గూటికి చేరుకున్నారు. అయితే వీరి సొంత నియోజకవర్గమైన పరకాలను కాదని వరంగల్ తూర్పు నుండి పోటీ చేయాలని సిఎం కెసిఆర్ ఆదేశించడంతో ఆయన ఆదేశాలను అనుసరించి అక్కడి నుండి పోటీ చేసి విజయం సాదించారు.

మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో గెలుపోటములను శాసిస్తున్న మురళి

వరంగల్ జిల్లా రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న ఎమ్మెల్సీ కొండా మురళీ మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో గెలుపు ఓటములను శాసించే స్థితిలో ఉన్నారు. గతంలో సురేఖ పరకాల ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఆమెను అసెంబ్లీకి పంపించడంలో మురళీదే కీ రోల్. ఆ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఆయనకు అభిమానులు ఉన్నారు. తనకు ప్రత్యేక వర్గం ఉంది. ఆ నియోజకవర్గాన్ని వదిలి వరంగల్ తూర్పుకు వచ్చినప్పటికి ఇప్పటికి పరకాల కార్యకర్తలతో ఆయన సంబందాలు నెరుపుతూనే ఉన్నారు. ఇక తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి ప్రాతినిథ్యం వహిస్తున్న భూపాలపల్లి నియోజకవర్గంలో ఆయనక పట్టు ఉంది. శాయంపేట, రేగొండ తదితర మండలాలలో కొండా దంపతులకు మంచి పట్టు ఉంది. గత సార్వత్రిక ఎన్నికలలో స్పీకర్ గెలుపులో ఆయన కీలక పాత్ర పోషించారు. తనతో పాటు పార్టీ మారిన తన అనుచరులకు కూడ పార్టీలో పదవులు ఇప్పిస్తున్నారు. వారి ఆర్థికావసరాలు తీరుస్తున్నారు. ప్రస్తుతం సురేఖ ఎమ్మెల్యే గా ఉన్న వరంగల్ తూర్పులో కొండా హవా కొనసాగుతుంది. వరంగల్ పార్లమెంటు ఉప ఎన్నికల సందర్భంలో తూర్పు నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ పార్టీకి భారీ మెజారిటీ వచ్చింది. పోలైన ఓట్లలో 64 శాతం టిఆర్ఎస్‌కే పోలయ్యాయి. ఇప్పట్లో ఇక్కడ గులాబీ పార్టీని ఎదుర్కోవడం కష్టమనే భావనలో ఉన్న అక్కడి నాయకులు గుండు సుధారాణి, బస్వరాజ్ సారయ్య వంటి వారు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు.

కొండా దంపతులకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్న ఎర్రబెల్లి

కొండా దంపతులకు, ఎర్రబెల్లి దయాకర్‌రావులకు మద్య దీర్ఘకాలంగా శతృత్వం ఉంది. టిడిపి హయాంలో మురళిపై పోటో కేసును కూడ ఓపెన్ చేశారు. అప్పట్లో ఎస్పీ నళిన్ ప్రభాత్ కొండా మురళిని టార్గెట్ చేశారని కూడ ప్రచారం జరిగింది. కానీ రాజకీయ పరిస్థితులు ఒక్కసారిగా మారాయి. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు కొండా దంపతులు టిఆర్ఎస్‌లో చేరితే ఈ మద్య కాలంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు కూడ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో బద్ద శత్రువులిద్దరు ఒకే పార్టీలోకి చేరినట్లయింది. ఎర్రబెల్లి సోదరుడు ప్రదీప్ రావును ఎలాగైన అసెంబ్లీకి పోటీ చేయించాలని దయాకర్‌రావు పట్టుదలగా ఉన్నారు. ఆయన శిష్యురాలిగా ముద్రపడ్డ సుధారాణి కొండాతో ఉప్పు నిప్పులా ఉంటున్న మేయర్ నరేందర్‌లను ఆయన ఒక్కతాటిపైకి తీసుకురాగలిగారు. ఈ పరిణామాలను ఆసక్తిగా గమనిస్తున్న మురళీ టిఆర్ఎస్‌లో కొనసాగడమా లేదా కాంగ్రెస్‌లోకి మారిపోవడమా అన్నది తేలక సంశయంలో పడ్డారు. ఏది ఏమైనా వరంగల్ రాజకీయాలలో కొండా దంపతులు తమదైన ముద్రను వేస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలి: అరుణ



మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మెల్యే డీకే అరుణ అన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో నీటి కోసం నిర్వాసితులు చేపడుతున్న ధర్నాను జయప్రదం చేయాల ని పిలుపు నిచ్చారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం 10 గంటలకు ఈ ధర్నా చేపట్టనున్నారు. రెండు నదులు (కృష్ణ, తుంగభద్ర) మధ్య ప్రవహిస్తున్న ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన తరవాతే ఇతర ప్రాంతాలకు నీరు తరలించాలంటూ తలపెట్టిన అఖిలపక్షం ధర్నాను దిగ్విజయం చేయాలని కోరారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వేర్వేరు ప్రాంతాల్లో నలుగురు ఆత్మహత్య

పట్టాలపై ప్రాణ స్నేహితులు..పెన్‌గంగలో తల్లీకూతుళ్లు



హైదరాబాద్,మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాలలో నలుగురు ఆత్మహత్యకు పాల్పడ్డారు. నల్లగొండ జిల్లాలో ఇద్దరు ప్రాణ స్నేహితులు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోగా, ఆదిలాబాద్ జిల్లాలోని పెన్‌గంగలో దూకి తల్లీ కూతుళ్లు ఆత్మహత్యకు పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే.. మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై ఇద్దరు యువకుల మృతదేహాలు కలకలం సృష్టించాయి. త్రిపురారం మండలం బాబుసాయిపేటకు చెందిన బురుగు నాగరాజు(20), మచ్చ చరణ్(20) అనే ఇద్దరు స్నేహితులు రైలు పట్టాలపై విగత జీవులుగా పడి ఉన్నారు. వారిని గుర్తించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చరణ్ బైక్ మెకానిక్‌గా పనిచేస్తుండగా నాగరాజు ఓ మొబైల్ షాపులో పనిచేస్తున్నట్లు సమాచారం. చిన్నప్పటి నుంచి కలిసి పెరిగిన ఇద్దరు స్నేహితులు కలిసే ఆత్మహత్య చేసుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఇదిలావుండగా ఆదిలాబాద్ జిల్లాలోని పెన్‌గంగలో దూకి మూడేళ్ల కూతురుతో సహా తల్లి ఆత్మహత్య చేసుకుంది. ఈ నేపథ్యంలో మృతులు ఆదిలాబాద్ పట్టణానికి చెందిన వారిగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

హరితహారంలో సింగరేణి టాప్



కొత్తగూడెం,మేజర్‌న్యూస్: తెలంగాణాకు హరితహారం కార్య క్రమంలో భాగంగా కోటి మొక్కలు నాటాలని పెట్టుకున్న లక్ష్యా న్ని సింగరేణి చేరుకుంది. రాష్ట్ర ముఖ్య మంత్రి కే. చంద్రశేఖర్ రావు ఆలోచన మేరకు తెలంగాణకు హరితహారంలో భాగంగా రాష్ట్రంలో 20శాతంగా ఉన్న అడవులను 33శాతంగా పెంపుదల చేయడానికి సంకల్పించి ఈ ఐదేళ్లలో సుమారు 2.3 కోట్ల మొక్కలు నాటడానికి ప్రణాళిక చేశారు. సింగరేణిలో గడిచిన రెండేళ్లుగా ఒక కోటి యాభై లక్షల మొక్కలు నాటారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న కోటి మొక్కలను కేవలం 46 రోజుల్లో సాధించారు.

పొద్దు పొడవకముందే...

- కరవైన ఉద్యోగ భద్రత
- ప్రభుత్వ హామీలు కాగితాలకే పరిమితం
- కొత్త జీవోలతో కార్మికుల్లో ఆందోళన
- సమయానికి వేతనాలందక పరేషాన్
- చాలీచాలని జీతాలతో అవస్థలు
- ప్రయివేటీకరణ వైపు సర్కారు అడుగులు

కరీంనగర్–సూర్యప్రధానప్రతినిధి:పొద్దు పొడవకుముందే రోడ్లమీద వచ్చేస్తారు. చేత చీపురు పట్టుకుని చెత్తానంతా ఊడ్చేస్తారు. మురుగుకాల్వలను శుభ్రం చేస్తారు. తాము రోగాల బారినపడినా పర్వాలేదు. ప్రజలు బాగుండాలని పరిశుభ్ర వాతావరణం ఉండేలా కష్టించి పని చేస్తారు. కానీ వీరికి ప్రభుత్వమిచ్చే వేతనం అరకొర అదీ కూడా నెల నెల వస్తుందనుకుంటే పొరపాటే. ఇదిలా ఉండగా కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి పారిశుధ్యాన్ని ప్రయివేటికరించేందుకు సర్కార్ పావులు కదుపుతుండడంతో కార్మికుల్లో ఆందోళన నెలకొంటోంది. ఉపాధి కోల్పోయిన ఎక్కడ రోడ్డునపడాల్సి వస్తుందోనన్న భయం వె ంటాడుతొంది. మున్సిపాలిటీ **పారిశుధ్య కార్మికులు పడుతున్న అవస్థలపై ప్రత్యేక కథనం**

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని పరిధిలో రెండు కార్పోరేషన్లు, నాలుగు మున్సిపాలిటీలు, 5నగర పంచాయితీలు ఉన్నాయి. ఈ పురపాలక సంఘాల్లో రోజు జనం వాడిపడేసే చెత్త సుమారు ఏడు వందల టన్నులు ఇదంతా సేకరించడం, చెత్త కుప్పలను ఎత్తి డంపింగ్‌యార్డుకు తరలించడం వీరి విధి, దారిన పోతుంటే రోడ్డుపక్కన ఉండే చెత్తకుప్పలు కంపుకొడుతుంటే మనం ముక్కు మూసుకుంటాం. కానీ దుర్గంధాన్ని భరిస్తూ వందల టన్నుల చెత్తను క్లీన్ చేస్తున్న పారిశుధ్య కార్మికుల కష్టాన్ని పట్టించుకోం. కర్తవ్యలమే వారిని ముందుకు నడుపుతొంది. తొలి పొద్దు పోడవకముందే ...కోడికూయక ముందే మున్సిపల్ కార్మికులు వీధుల్లోకి వచ్చేసి పనులకు ఉపక్రమిస్తారు. చె త్తా చెదారంతో నిండిన రోడ్లు, వీధులను శుభ్రం చేయడం, దుర్గ ంధం భరితమైన మురుగుకాల్వల్లో పూడికతీసి మురుగునీరు పారేలా చేయడం వీరికి పెద్ద పని చెత్త తొలగింపు పనుల్లో తమ ఆరోగ్యాలను సైతం పణంగా పెడతారు. జనం నిద్రలేచి రోడ్లపైకి వచ్చే సమయానికే రోడ్లన్ని అద్దంలా తీర్చుదిద్దుతారు. వీఐపిలు ఎవరైనా పట్టణాలకు వస్తే రోడ్లకు ఇరువైపులా బ్లీచింగ్, ముగ్గుచల్లి తొలి స్వాగతానికి వీరే బాటలు వేస్తారు. ఇంతగా శ్రమిస్తున్నా కార్మికులు మాత్రం చాలీ చాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారు.

పురపాలికల్లో ఇదీ పరిస్థితి

ఉమ్మడి జిల్లా పరిధిలోని కార్పోరేషన్, మున్సిపాలిటీలు, నగర పంచాయితీలలో లక్ష లాది జనాభా నివసిస్తున్నారు. ఈ పురపాలక సంఘాలలో వందలాది మంది కార్మీకులు పని చేస్తుంటారు. ఇందులో 70శాతం మంది కాంట్రాక్టు కార్మీకులే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 2009 సెప్టెంబర్ నుంచి అందరు ఉద్యోగుల మాదిరిగానే మున్సిపాలిటి ఉద్యోగులకు 010 పద్దు కింద జీతాలు అందించే ఏర్పాటు చేశారు. అంతకు ముందు పురపాలక సంఘాల్లో నిధులు ఉన్నప్పుడే జీతాలు సర్దుబాటు అయ్యేవి. ఇప్పుడు కాంట్రాక్టు కార్మీకులు బతుకులు భారంగా వెళ్లదీస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీవోలతో కార్మీకులను కృంగదీస్తొంది. కార్మీక చట్టాలు సక్రమంగా అమలు కాకపోవడం, ప్రభుత్వ పరంగా అందాల్సిన సౌకర్యాలు అందకపోవడంతో పారిశుధ్య కార్మీకులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన దుస్తితి నెలకొంది.



రాయితీల జాడేది

యేటా మున్సిపల్ పారిశుధ్య కార్మీకులకు రెండు జతల యూనిఫాం, చెప్పులు, సబ్బులు, గ్లౌజులు, కొబ్బరి నూనె వంటివి అందించాలి. ఇంత వరకు ఉమ్మడి జిల్లాలో ఎక్కడా అందించిన దాఖలాలు లేవు. ముందు సంవత్సరంలో ఇవ్వాల్సినవి ఈ యేడాదిలో సమకూర్చుతున్నారు. వారంతపు సెలవులు. యేడాదికి వ్చే సెలవులు వెటర్నిటి లీవులు సక్రమంగా అమలు కావడం లేదు. కొన్ని చోట్ల స్థానిక పరిస్థితుల కారణంగా అమలు చేస్తున్నారు. ప్రతి ఆరునెలలకు ఒకసారి పీఎఫ్, ఈఎస్ఐ బ్యాలెన్స్ పీట్‌లను కార్మీకులకు ఇవ్వాలి. తద్వారా కార్మీకులకు ఎంత జమవుతొందన్న విషయం తెలుస్తుంది. ఈ ప్రక్రియ సక్రమంగా సాగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ఈఎస్ఐ వైద్య సేవలు పొందే సమయంలోను, ఏదైన ప్రమాదం సంభవించిన సమయంలో పరిహారం పొందే విషయంలో కార్మీకులు ఇబ్బందులను చవి చూస్తున్నట్లు తెలుస్తోంది. నెలవారిగీ పారిశుధ్య కార్మీకులకు వైద్య పరిక్షలు చేయించాలని డీఎంఎ స్పష్టమైన ఆదేశాలున్న ఆచరణకు నోచడం లేదు. రెగ్యులర్ కార్మీకులకు మాత్రం మున్సిపల్ ద్వారా ఈ యేడాది ఇవ్వాల్సినవి మరుసటి ఏడాదిలోనైనా సమకూర్చు తున్నారు. కానీ కాంట్రాక్టు పారిశుధ్య కార్మీకులకు ప్రభుత్వం ద్వారా ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి



సిద్దిపేట,మేజర్‌న్యూస్: ఆగిఉన్న లారీని కారు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతిచెందారు. సిద్ధిపేట జిల్లాలోని కొండపాక శివారులో ఈ ప్రమాదం జరిగింది. కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామానికి చెందిన పలువురు కారులో హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్నారు. అయితే... వీరు ప్రయాణిస్తున్న కారు కొండపాక శివారులో ఆగిఉన్న లారీని ఢీకొంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న వారిలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం జానపద కళలను ప్రోత్సహిస్తుంది

- తెలంగాణ బాషా సాంస్కృతిక ఆధ్వర్యంలో పట్టణంలో కళాకారులతో భారి ర్యాలి
- జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జగదీష్‌రెడ్డి



సూర్యాపేటప్రతినిధి,/భానుపురి, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జానపద కళాలలను ప్రోత్సహిస్తుందని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్దానిక పబ్లిక్‌క్లబ్‌లో నిర్వహించిన తెలంగాణ బాషా సాంస్కృతిక అద్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జానపద జాతరను తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెండా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ సమఖ్యరాష్ట్రంలో జానపద కళాలను నిర్వీర్యంచేశారని తెలంగాణ ఏర్పాండకా సియం కెసీఆర్ జాపద కళాలను జీవం పోశారని తెలిపారు. ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుని పది రోజుల పాటు తెలంగాణలోని అన్ని జిల్లాలో జానపద జాతరను ఏర్పాట్లు చేస్తున్నట్లు పెర్కొన్నారు. జానపద కళాకారులకు ప్రభుత్వం ఆదుకుంటుందని వృద్ధ కళాకరుల కొరకు పెన్షన్‌లు మంజూరు చేశామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కళాకరుల పాత్ర కీలకంమైందని వారి అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని తెలిపారు అనంతరం పట్టణంలో జానపద కళాకారులతో పబ్లిక్‌క్లబ్ వరకు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్ద చెర్మన్ మందుల సామేల్, మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్ , కో అప్షన్ సభ్యులు పెద్దపంగు స్వరూపరాణీ, రాష్ట్ర అద్యక్షులు వంగా శ్రీనివాస్‌గౌడ్, చెంచు లింగయ్య, పెద్దిరెడ్డి గణేష్ , జిల్లా పౌరసమాచార అధికారి యాస వెంకటేశ్వర్లు, వెన్నెల నాగరాజు, వీరునాయుడు, పూర్ణ శశికాంత్ కళాకారులు తదితరులు పాల్గోన్నారు.

దీక్ష విరమించిన కెయు ఉద్యోగులు



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి: గత ఐదు రోజులుగా కెయులో ఎస్‌సి, ఎస్‌టి, టెక్నికల్, నాలుగవ తరగతి, సిపిఎస్, కెవిపిఎస్, ఉద్యోగ సంఘాలు నిర్వహిస్తు న్న దీక్షలను విరమించారు. కెయు రిజిస్ట్రార్ ప్రొఫెసర్లు ఎం. వి రంగారావు, ఉద్యోగ నాయకులకు నిమ్మరసమిచ్చి దీక్షలను విరమింపజేశారు. యునివర్సిటీ తరుపున రిజిస్ట్రార్ ఉద్యోగుల డిమాండ్ల పట్ల తీసుకున్న చర్యలతో తృప్తి చెందిన ఉద్యోగుల దీక్షలను విరమించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ నియమాకానికి నోటి ఫికేషన్ జారీ చేశామని, సీనియర్ అసిస్టెంట్ల నియామాకానికి ఆగస్టులో పరీక్షలు నిర్వహించడానికి నోటిఫికేషన్ జరీ చేశామని రిజిస్ట్రార్ చెప్పారు. వీటితో పాటు బ్యాక్‌లాగ్ పోస్టులపై కమిటి నియమించనున్నుట్లు, ల్యాబ్ ఉద్యోగులకు రెమ్యునేషన్ పెంచే విషయం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కారుణ్య నియమాకాల పట్ల సానుకూలంగా ఉన్నట్లు ఆయన వివరించారు. తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన యూనివర్సిటి అధికారులకు ముఖ్యంగా విసి ప్రొఫెసర్ ఆర్ సాయన్నకు, టెక్నికల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ పుల్లా శ్రీనివాస్, ఎస్సి, ఎస్టి ఉద్యోగ సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ ఏ.రాగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.రవీందర్‌రెడ్డి, అకాడమిక్ అఫేర్ డిన్ ప్రొఫెసర్ టి. రమేష్, సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ శ్రీనాథ్, హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ ప్రసాద్, వైై శ్యాంసన్, వి. కృష్ణమాచార్య, వి. సదయ్య తదితరులు పాల్గొన్నారు.

అటవీ శాఖ జిల్లా అధికారిగా రామ్మోహన్‌రావు

కడప,సూర్యప్రతినిధి: జిల్లా అటవీశాఖా ధికారిగా రామ్మోహన్‌రావు నియమితులయ్యారు. ప్రస్తుతం ఒంగోలు సోషల్ ఫారెస్టు డీఎఫ్‌వో మహబూబ్‌భాషా ఇన్‌చార్జ్ డీఎఫ్‌వోగా బాద్యతలు నిర్వహిస్తు న్నారు. గుంటూరు సోషల్ ఫారెస్టు డీఎఫ్‌వోగా పనిచేస్తున్నా ఐఎఫ్ఎస్ అధికారి రామ్మోహన్‌రావును జిల్లా అటవీ శాఖ(టెరిటోరియల్) విభాగం డీఎఫ్‌వోగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆయన ఈనెల 28వ తేదీన బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. జిల్లా సామాజిక వనవిభాగం(సోషల్ ఫారెస్ట్) డీఎఫ్‌వోగా రవిశంకర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కడపజిల్లా ప్రొద్దుటూరు టెరిటోరియల్ డీఎఫ్‌వోగా పనిచేస్తూ జిల్లా సోషల్‌ఫారెస్టు డీఎఫ్‌వోగా ఈయన వస్తున్నారు.

ఘనంగా వినాయకుని నిమజ్జనం

చంద్రగిరి : చంద్రగిరి కొత్తపేట 3, 4 వార్డు సభ్యులు శివ, శంకర్‌లు ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పుర వీధుల్లో డప వాయిద్యాలు, యువకుల చిందుల మధ్య సాయత్రం 6.30 గంటల నుంచి వినాయక విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం నూకలగుంటలో స్వామిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శివ, శంకర్, పలువురు టిడిపి నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నల్గొండ జిల్లాలో డేరా అక్రమాలు

ఆశ్రమానికి చెందిన 9 ఎకరాలు స్వాధీనం



నల్గొండ,మేజర్‌న్యూస్: నల్గొండ జిల్లాలో డేరా ఆశ్రమానికి ఉన్న భూముల్లో తొమ్మిది ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అది అక్రమ అసైన్డ్ ల్యాండ్ అని నిర్ధారణ కావడంతో భూములను స్వాధీనం చేసుకుంటున్నట్లు తహసీల్దార్ ప్రకటించారు. భూముల చుట్టూ 10 అడుగుల గోడ కట్టడంవల్ల చుట్టుపక్కల పొలాలు ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై వారు అధికారులకు పిర్యాదు చేశారు. దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన డేరా సచ్చా సౌధ నీడలు తెలంగాణపైనా కమ్ముకున్నాయి. పంజాబ్, హరియానాలో ఆధ్యాత్మిక గురువుగా పేరొందిన గుర్మీత్ రాంరహీంసింగ్ బాబా ఆస్తులు రాష్ట్రంలోనూ వెలుగు చూశాయి. 55 ఎకరాలు డేరా సచ్చా సౌధ పేరిట రిజిస్టరై ఉంది. అందులో 18 ఎకరాల దాకా అసైన్డ్ భూమి ఉంది. దీనిపై ఆశ్రమ నిర్వాహకులకు రెవెన్యూ అధికారులు నోటీసులిచ్చారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడులో 65వ నంబర్ జాతీయరహదారివెంబడి సుమారు 55 ఎకరాల భూమిని డేరా సచ్చా సౌధ పేరిట కొనుగోలు చేశారు. 2008 నుంచి 2015 వరకు పలు దఫాలుగా కొనుగోలు చేసిన ఈ భూమి.. ట్రస్టు ఎగ్జిక్యూటివ్ మెంబర్ పురుషోత్తంలాల్, కిషన్ సేవాధారతో పాటు మరికొందరి పేరు మీద రిజిస్టరై ఉంది. ఈ భూమి విలువ సుమారు రూ.30 కోట్ల వరకు ఉంటుందని అంచనా. కాగా, ఈ 55 ఎకరాల్లో 18 ఎకరాల అసైన్డ్ కూడా ఉందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు ఆశ్రమ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు. అంతేగాక ప్రహరీ కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని తెలిసింది. కాల్వ నీరు పోకుండా అడ్డంగా ప్రహరీ నిర్మించడంతో పంట పొలాలు మునిగిపోతున్నాయని స్థానిక రైతులు వాపోతున్నారు. నిర్వాహకులు మాత్రం సేవా కార్యక్రమాల కోసమే ఆశ్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు చెబుతున్నా.. పంచాయతీకి బోరును అద్దెకు ఇచ్చి నెలకు రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. అయితే, భూమిని కొనుగోలు చేసే దగ్గర్నుంచి ఇప్పటిదాకా బాబా ఇక్కడికి వచ్చిన దాఖలాలు లేవు. రాంరహీంసింగ్ కేసు నుంచి బయటపడతారని ఆశ్రమ నిర్వాహకుడు శ్యాంలాల్ చెప్పడం కొసమెరుపు.

అసైన్డ్ భూమి అని తెలియక కొనుగోలు చేశామని, క్రమబద్ధీకరణకు దరఖాస్తు కూడా చేసుకున్నామని వెల్లడించాడు.

సిమ్ కార్డు కోసం ఘర్షణ : చివరకు హత్య



విజయనగరం,సూర్యప్రతినిధి: సిమ్ కార్డు కోసం ఘర్షణ పడి అదికాస్త హత్యకు దారితీసిన సంఘటన విజయనగరం జిల్లాలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి జిల్లాలోని మెంటాడ మండలం ఆగూరు గ్రామానికి చెందిన గమ్మెళ పొట్టయ్య అలాయాస్ రాజు హత్యకు గురయ్యాడు. రాజు పుట్టిన రోజు వేడుకల సందర్బంగా సెల్‌ఫోన్ సిమ్ కార్డు విషయంపై తోటి మిత్రులతో ఘర్షణ చోటుచేసుకుంది. అదికాస్త ముదిరి ఒకరిపై మరోకరు దాడులు చేసుకునే వరకు వచ్చింది. ఈ దాడుల్లో పొట్టయ్య మృతిచెందాడు. సమాచారమందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అలాగే రాజుపై దాడికి పాల్పడి హత్యకు కారణమైన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు



డ్వాక్రాతో మహిళలకు స్వావలంబన కల్పించింది నేనే

స్వశక్తితో ఆర్థిక భరోసా కల్పించిన టిడిపికి ఓట్లేయండి

కాకినాడ, సూర్య ప్రతినిధి : కనీసం ఒక సినిమాకు వెళ్ళాలన్నా, చిన్న కోర్కెలు తీర్చుకోవాలన్నా భర్తలపై ఆధారపడే మహిళలకు డ్వాక్రాగ్రూపులు ద్వారా ఆర్ధిక స్వావలంభన కల్పించి, వారి కుటుంబాలు పోషించుకునేందుకు భర్తలకే తిరిగి డబ్బులు ఇచ్చే పరిస్థితిని కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వం అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఆదివారం ఉదయం కాకినాడ నగర పరిధిలో ఉన్న డ్వాక్రామహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబునాయుడు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ హయాంలో డ్వాక్రాగ్రూపులను చిన్నచూపుచూసారని ఆయన తెలియజేసారు. తిరిగి తమ ప్రభుత్వం ఈ గ్రూపులను బలపర్చేందుకు అవసరమైన అన్ని రకాల కార్యక్రమాలను తీసుకుంటుందన్నారు. సూక్ష్మరుణాలతో నానా అవస్థలు పడుతున్న డ్వాక్రాగ్రూపుల్లో ఉన్న మహిళల కు పశుపు,కుంకుమ పేరుతో ఇప్పటికే రూ. 10వేలు చొప్పున బ్యాంకు అక్కౌంట్లలో వేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసారు.కాకినాడ అభివృద్ధికి ఇటువంటి వారి వల్ల ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున టిడిపి,బిజెపి అభ్యర్ధులు 48 మందిని గెలిపించే బాధ్యత డ్వాక్రాగ్రూపుల్లో ఉన్న మహిళలు తీసుకుని, విజయానికి అవసరమైన ఓట్లు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, రాజమండ్రి నగర మేయర్ పంతం రజనీసాయి,పెద్ద ఎత్తున డ్వాక్రామహిళలు పాల్గొన్నారు.

కాకినాడ కార్పొరేషన్....

నంద్యాల ఉప ఎన్నికల్లో విజయం మాదే

- అభివృద్ధికే పట్టం కట్టాలి
- ప్రజలంతా తెలుగు దేశం వైపే
- అభ్యర్థుల విజయానికి ఆర్యవైశ్యలు అండగా నిలవాలి
- చంద్రన్నతోనే నవ్యాంధ్ర అభివృద్ధి
- కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో మంత్రి శిద్ధా రాఘవరావు



కాకినాడ, మేజర్‌న్యూస్ : ఁ్యంగ్రెస్ పార్టీ అసంబద్ధ విభజన కల్ల కుంటుకు పోయిన అభివృద్ధిని తిరిగి పట్టాలెక్కించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారని మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 28, 30 డివిజన్లలో రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు విస్తృతంగా పర్యటించి అనంతరం 28వ వార్డులోని అభ్యర్థి సుంకర సునీతకు మద్దతుగా ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి శిద్ధా పాల్గొని ఆర్యవైశ్యలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్యవైశ్యలంతా టీడీపీకే ఓటు వేయాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధే 2 కళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 3 సంవత్సరాల పాలనలో ప్రభుత్వం రాష్ట్రంలో అన్నీ వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. పెన్షన్లు, రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ, చేనేత రుణ మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ముస్లీం, బిసి బ్రాహ్మణ మరియు కాపు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారికి ఆర్థిక చేయూత అందిస్తున్నామన్నారు. దశాబ్ధాలుగా అపరిష్కతంగా ఉన్న ఎన్నో సమస్యలను పరిష్కరించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతుంటే ప్రతి పక్ష నాయకులు జగన్ వీటన్నింటికీ అడుగడుగున్నా అడ్డుపడుతున్నాడన్నారు. 12 సంవత్సరాల తర్వాత వస్తున్న కాకినాడ నగరపాలక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టాలన్నారు. తాను సామాన్య కార్యకర్తగానే పార్టీ ప్రచారానికి వచ్చానని మంత్రిగా కాదని అన్నారు. కాకినాడను అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. తాము అభివృద్ధి రాజకీయాలు చేస్తాం తప్ప అభివృద్ధి నిరోధక రాజకీయాలు చేయమని, వీటిని ప్రజలు హర్షించరని అన్నారు. వందల కోట్ల వ్యయంతో కాకినాడలో పారిశుధ్యను ఆధునీకరించేందుకు డీపిఆర్‌లను రూపొందించడం జరిగిందన్నారు. 1993 కోట్ల వ్యయంతో కాకినాడను స్మార్ట్ సిటిగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసేది తామేనని, ప్రతిపక్ష నాయకుడు కాదని మంత్రి స్పష్టం చేశారు. ఆర్యవైశ్యులంతా తెదేపా వైపేనన్నారు. 30వ వార్డులో ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి విస్తృతంగా పాదయాత్ర చేసి తెదేపా అభ్యర్థి బాదం బాలకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా విజప్తి చేశారు. నగర పాలక సంస్థ ఎన్నికల్లో తెదేపా మరియు బిజేపూఇ అభ్యర్ధులను అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా మంత్రి కోరారు.

కిర్లంపూడిలో టెన్షన్ వాతావరణం



- ముద్రగడ పాదయాత్రతో ఉద్రిక్తత
- అడ్డుకున్న పోలీసులు: తోపులాటతో గాయాలు
- లాఠీచార్జి చేశారని ముద్రగడ ఆరోపణ

కాకినాడ, సూర్య ప్రతినిధి : కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ప్రభుత్వానికి చెమటలు పట్టించారు. యదావిధిగా 30వ రోజు తన పాదయాత్ర కొనసాగించడానికి గేటువద్ద చేరుకున్న ముద్రగడకు అనుమతి లేదని చెప్పడంతో పద్మనాభం ప్రెస్‌మీట్ నిర్వహించారు. తానను 30 రోజులుగా గృహ నిర్బంధంలో ఉంచి పందులకన్నా మీనంగా పోలీస్‌ను కాపలా ఉంచి ప్రభుత్వం తనను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. తాను తనవారి మంచిచెడులను చూడటానికి వెళ్లకుండా ఇలా ఎన్నాలు, ఇంకెన్నాళ్లు ఉండాలని అని ప్రశ్నించారు. తాను ఉద్యమ స్ఫూర్తిని చివరి వరకూ కొనసాగిస్తానని, విశ్రమించేది లేదని, తమ జాతి కోసం దేనికైనా సిద్ధంగా ఉన్నానన్నారు. ఆదివారం యదావిధిగా ముద్రగడకు మద్దతు తెలిపేందుకు రాజుపాలెం, కొత్తూరు, రామకృష్ణపురం, గెద్దనాపల్లి, వేలంక గ్రామాల నుండి వేల సంఖ్యలో మహిళలతో కలిసి ఒక్కసారిగా కిర్లంపూడి చేరుకోవడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కిలోమీటర్ల మేర ఏంఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ముద్రగడ పాదయాత్రకు బయలుదేరారని తెలిసిన మరుక్షణం జనం ముద్రగడ వెనుక పరుగులెత్తడం ప్రారంభించారు. తక్కువ సంఖ్యలో ఉన్న పోలీస్‌లు జనాన్ని నిలువరించలేకపోయారు. 2 కిలోమీటర్ల పాదయాత్ర చేరుకొనే సరికి పోలీస్ బలగాలు చేరుకొని ముద్రగడను అడ్డగాంచారు. దీంతో ముద్రగడ అనుమతి ఇచ్చినా, ఇవ్వకపోయినా పాదయాత్ర చేసి తీరుతానని భీష్మించడంతో... అప్పటికే జనం కాపు సోదరులు అధికంగా చేరుకొని ముద్రగడను ముందుకు నడిపించే ప్రయత్నం చేశారు. పోలీస్‌లకు, ఉద్యమకారులకు మధ్య చాలా సేపు తోపులాట జరిగింది. దీంతో ఆగ్రహించిన కాపు సోదరులు పెద్దాపురం ఆర్‌డివో, డిఐజిని కూడా లెక్కచేయకుండా వారిని నెట్టివేసే ప్రయత్నం చేశారు. దీంతో పోలీస్ అధికారులు మరింత బలగాలను తెప్పించి ఆపే ప్రయత్నం చేశారు. ఒకానొక సమయంలో అనుమతి లభించిందని ముద్రగడ మధ్యాహ్నం 3 గంటల సమయంలో పాదయాత్ర ప్రారంభించారు. జిల్లా ఎస్పీ రాకతో పాదయాత్రలో ముద్రగడ వెనుక ఉన్న కాపులను ఆపి వెనక్కి వెళ్లిపోవాలని, అనుమతిలేని యాత్రలో పాల్గొని ఇబ్బందులు పడొద్దని హెచ్చరించారు. దీంతో ఉద్వేగానికి గురైన కాపు సోదరులు లాఠీ చార్జీ చేసి జనాన్ని చెదరగొట్టారు. ఈ లాఠీ చార్జిలో కాపు సోదరులకు గాయాలయ్యాయి. వీరిలో కొంతమందిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం ముద్రగడ రాజుపాలెం మీదుగా వీరవరం వెళ్లి మార్గ మధ్యంలో 4.30 గంటల సమయంలో ఆయన్ని అరెస్ట్ చేసి వీరవరం నుండి రాజమండ్రి లేదా తిరిగి తన గృహంలో దించే ప్రయత్నం చేశారు. దీంతో కాపు యువత, నాయకులు అడ్డగించి రామచంద్రపుంలోని గోనేడ గ్రామంలో వేల సంఖ్యలో ప్రజలు రోడ్లపై చెట్లు అడ్డుగా పెట్టి పోలీస్‌లను నిలువరించారు. దీంతో ప్రజల్లో ఉత్కంఠ మొదలైంది. తన నాయకుడిని ఏమైనా చేస్తే కాపుజాతి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతుందని కాపులు ఆగ్రహావేశాలు చూపించారు. అలాగే ఈ సంఘటనలో కాలుకి బలంగా గాయమైన కాపు జెఏసి కన్వీనర్ వివై.దాసును కాకినాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

రాష్ట్రాన్ని తాకట్టుపెట్టిన 3 పార్టీలకు గుణపాఠం చెప్పండి

పిసిసి అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి పిలుపు



కాకినాడ, సూర్య ప్రతినిధి : కాంట్రాక్టులు టెండర్లకోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వద్ద రాష్ట్రప్రయోజనాలను తాకట్టుపెట్టిన బిజెపి,టిడిపి, వైఎస్ఆర్‌సిపిలకు ప్రజలు గుణపాఠం చెప్పాలని ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి పిలుపునిచ్చారు.స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హాయాంలో 2004నుండి 2014 వరకూ చేసిన అభివృద్ధి ని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన కరపత్రాలతో తమ పార్టీ ప్రచారం కొనసాగుతుందని ఆయన తెలియజేసారు. తమ పార్టీకి ఉన్న వనరులను దృష్టిలో ఉంచుకుని కాకినాడలో 17 డివిజన్లలో మాత్రమే తమ పార్టీ అభ్యర్ధులను పోటీలో నిలిపామన్నారు.ఒక నిర్మాణాత్మకమైన పార్టీగా కాంగ్రెస్ ప్రతిపక్షపాత్రను పోషించేందుకు కాకినాడ ప్రజలు ఓట్లు వేయాలని ఆయన కోరారు.పాడిందే పాడరా పాచిపళ్ళ దాసరి అన్న చందంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,బిజెపి అధ్యక్షులు కంభంపాటి హరిబాబులు పదేపదే కాకినాడ స్మార్ట్ సిటీగా ఏదో చేస్తామంటున్నారని, అయితే గతంలో వచ్చిన నిధులు కూడా కాకినాడకు రాలేదని ఆయన విశ్లేషించారు.గతంలో చేసిన అభివృద్ధి కంటే అదనంగా ఏ చేసారో చెప్పాలని రఘువీరారెడ్డి సూటిగా ప్రశ్నించారు. కాపులపై అన్ని పార్టీలది రాజకీయాలే:కాపులను బి.సిల్లో చేర్చుతామంటూ అన్ని రాజకీయ పార్టీలు రాజకీయాలు చేస్తున్నాయని రఘువీరారెడ్డి ధ్వజమెత్తారు. షెడ్యూల్ 9భారతపార్లమెంట్ సవరణ జరిగినపుడే 50శాతానికి పైగా రిజర్వేషన్లు ను పెంచేందుకు వీలవుతుందని ఆయన తెలియజేసారు.

అయితే బిజెపి ఇప్పటి వరకూ కాపులను బి.సిల్లో చేర్చే అంశంపై తన అంగీకారాన్ని తెలియజే యలేదన్నారు.టిడిపి కాపులను బి.సిల్లో చేర్చడంలో కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. గత ఎన్నికల ముందు మెదక్‌సభలో రాహూల్‌గాంధి, గుంటూరుసభలో సోనియాగాంధిలు ఇద్దరు కాపులను బి.సిల్లో చేరుస్తామని ప్రచారం చేసిన విషయాన్ని ఈసందర్భంగా రఘువీరారెడ్డి గుర్తుచేసారు. ఈ సమావేశం అనంతరం కాకినాడలో కాంగ్రెస్‌పార్టీ తరపు పోటీచేసే అభ్యర్ధుల డివిజన్లు కలుపుతూ పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలి నిర్వ హించారు.ఈ కార్య క్రమంలో మాజీ కేంద్రమంత్రి ఎం.ఎం.పల్లంరాజు,మాజీ ఎం.పి అయితా బత్తుల బుచ్చిమహేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పంతంనానాజీ, మాజీ ఎమ్మెల్సీ గిడుగురుద్రరాజు, రాష్ట్ర బి.సి సెల్ అధ్యక్షులు నురుకుర్తి వెంకటేశ్వంౕరావు, ఆయా నియోజకవర్గాల పార్టీ ఇన్‌ఛార్జిలు, ప్రజలు పాల్గొన్నారు.

కాకతీయులకు ఎదురొడ్డిన ఘనత మనది



- శివాజీ సైన్యంలో ముఖ్యపాత్రా మనదే
- రాజ్యాధికారం పొందాలంటే. సత్తా చాటాలి
- భారత రాజకీయ వ్యవస్థలో కీలకం కావాలి
- ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే
- సరైన గౌరవం దక్కుతుంది
- మున్నూరుకాపు రాష్ట్రా సదస్సులో వక్తల పిలుపు
- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుక్కా గోపాల్ ఏకగ్రీవ ఎన్నిక
- రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా గాదె రాజశేకర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/శంషాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సదస్సు ఆదివారం శంషాబాద్‌లోని ఎంఎంఆర్ గార్డన్ పెద్ద ఎత్తున జరిగింది, ఈ కార్యక్రమం వేదికా ముఖంగా... సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామానికి చెందిన బుక్క వేణు గోపాల్ ఎన్నిక ఏకగ్రీవమైంది. అంతకు ముందు వరకు రంగారెడ్డి జిల్లా కమిటి అధ్యక్షులుగా కొనసాగిన వేణుగోపాల్ అందించిన పిలుపు వేరకు ఐదు వేల మంది కార్యకర్తలు హాజరైన ఈ కార్యక్రమాన్ని ఆయన ఆఖరు వరకు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కుంద్యాల వినయ్‌కుమార్, పద్మశ్రీ అవార్డు గ్రహీత యాద గిరి, సినీ రచయిత చిన్నిక్రిష్ణ, మాజీ ఎమ్మెల్యే కొండేటి రాములు, శంషాబాద్ జెడ్పీటీసి బూర్కుంట సతీశ్, రాష్టంలోని అన్ని జిల్లాల నుండి అన్ని గ్రామాల నుండి మున్నూరు కాపులు భారీ ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు మున్నూరు కాపులకు జరుగుతున్న అన్యాయాలను విశదీకరించారు. రాష్ట జనాభలో 23శాతంగా వున్న మున్నూరు కాపు సామాజిక వర్గం వ్యవసాయాధారితంగా జీవనం గడుపుతుందని, అన్ని వర్గాలకు అన్నం పెట్టే అన్నదాత వృత్తినే ఇంకా నమ్ముకున్న కాపులను ప్రస్తుత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిస్తున్నాయని అన్నారు. అందుకే తాము సామాజికంగా, ఆర్థికంగా చాలా వెనక బడివున్నామన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయాలకతీతంగా... అందరం సంఘటితంగా వుండాల్సిన అవసరం వుందని పిలుపునిచ్చారు. అన్ని సామాజిక వర్గాల వారు సొంత సామాజిక వర్గానికే ప్రాధాన్యమిస్తూ... తమను అనగ దొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రఖ్యాత సినీ రచయిత చిన్ని క్రిష్ణ సభనుద్దేశించి మాట్లాడుతూ... మనమందరం చదువుకోవాలి. అందరు ఆర్ధికంగా ఎదగాలన్నారు. అప్పుడే మనకు సామాజికంగా రాజకీయంగా గుర్తింపు వస్తుందన్నారు. విద్యతోనే గుర్తింపు కలుగుతదన్నారు. మనతోపాటు అన్ని సామాజిక వర్గాలు అభివృద్ధి పథంలో నడుస్తారన్నారు.

ప్రతి మున్నూరు కాపు సోదరుడు మేల్కొనే సమయం ఆసన్నమైందని ఈ వేదిక మీద నుండి పిలుపుని చ్చారు. కాపులను బీసీ (డి)లుగా పరిగనిస్తున్నందువల్ల తమకు ఒరిందేమి లేదని, మనపేరు చె పుకొనే రాజకీయ నాయకులు పబ్బం గడుపుకునే వారితో జాగ్రత్తగా వుండాలన్నారు.

ఊరూరా... సంఘాలను పటిష్టం చేస్తా : వేణుగోపాల్

తనపై ఎంతో నమ్మకముంచి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న కుల సోదరులకు కృతజ్ఞతలు తెలిపిన బుక్కా వేణు గోపాల్... తనకు అప్పగించిన పనిని విజయవంతంగా నిర్వహిస్తూ... ప్రతి గ్రామంలో మున్నూరు కాపు సంఘాలను ఏర్పాటు చేసి, అన్ని గ్రామాల్లో ఉన్న కాపు సోదరులను సంఘటితం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అన్ని పార్టీలలో క్షేత్రస్థాయి కార్యకర్తలుగా పార్టీల జెండాలు మోస్తున్నది మనమే అయినా... కీలక పదవుల వరకు మనం చేరుకోలేకపోతున్నామని, పోటీ ప్రపంచంలో మనమంతా సంఘటితమైతేనే... భావి తరాల వారు బరోసాగా జీవిస్తారని పిలుపునిచ్చారు. ప్రతి కులానికి ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటిస్తున్న తెరసా ప్రభుత్వం మున్నూరు కాపులను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వ్యవసాయమే ప్రధాన ఆధారంగా జీవిస్తున్న కాపు కుటుంబంలోని 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛను ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని స్థాయిల్లో సంఘాలను ఏర్పాటు చేసి త్వరలోనే 20 లక్షల మందితో హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ఈ వేదికగా గోపాల్ పిలుపునిచ్చారు.

అనగుదొక్కడ ఇంకెంత కాలం

ప్రభుత్వాలు ఎన్ని మారినా... ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా... ఆయా పార్టీలు అధికారంలోకి వచ్చేందుకు కీలకంగావ్యవహరించే మున్నూరు కాపులకు మాత్రం కీలక పదవులు దక్కడం లేదని, ఇంకెంత కాలం ఇలాంటి అనగదొక్కే ధోరణి కొనసాగుతుందని శంషాబాద్ జెడ్పీటీసీ బూర్కుంట సతీష్ అన్నారు. అన్ని ప్రాంతాల్లో ఉన్న కాపు సోదరులు ఏకమై పిడికిలి బిగించి మన హక్కులను మనమే సాధించుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని జాతీయ, ప్రాంతీయ పార్టీల్లో ఉన్న అన్ని స్థాయిల నాయకులను కొన్ని వర్గాలు ఉద్దేశపూర్వకంగానే అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు.

పోరాడితే న్యాయం : దేవన్న

మున్నూరు కాపులకు పోరాటాలు కొత్తకాదని, స్వాతంత్ర్యనికి పూర్వం నుంచి జరిగిన ప్రతి పోరాటంలోనూ మున్నూరు కాపులు కీలక పాత్ర పోసించారన్న దేవన్నా... కాకతీయులను సైతం వణికించిన ఘనత కల్గిన జాతి మనదని సభనుద్దేశించి ప్రసంగించారు. అంతే కాదు. చత్రపతి శివాజీ సైన్యంలో మున్నూరు కాపులే కీలక పాత్ర పోషించారని, పోరాటమే కాదు పేద వ ర్గాలకు అన్నం పెట్టడం కోసం ఆరాట పడే జాతి కూడా మన మున్నూరు కాపులదేనని అన్నారు. ఘనతలెన్ని ఉన్నా... మారుతున్న కుల్లు రాజకీయలను ఎదురొడ్డి రాజ్యాధికారంలో మనం ఉండాలంటే... ప్రభుత్వాలు, పాలక వర్గాలకు మన సత్తా చాటాలని, అందుకు సంఘటితం కావాలని దేవన్న పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే మున్నూరు ఘర్జనకు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ నుంచే నాంది పలకాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా 31 జిల్లాల నుంచి ఆయా జిల్లాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కార్యక ర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉప రాష్ట్రపతికి గన్నవరం విమానాశ్రయంలో మంత్రులు, అధికారులు ఘనంగా వీడ్కోలు




విజయవాడ, సూర్య బ్యూరో : కృష్ణా, గుంటూరు జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొని ఆదివారం ప్రత్యేక విమానంలో చెన్నై బయలుదేరిన భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు ఆదివారం గన్నవరం విమానాశ్రయంలో మంత్రులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. వీడ్కోలు పలికిన వారిలో తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఇఎస్ఎల్ నరశింహన్, మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, డా. కామినేని శ్రీనివాస్, నక్కా ఆనందబాబు, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి దినేష్‌కుమార్, డిజిపి ఎన్.సాంబశివరావు, ప్రోటోకాల్ సెక్రటరీ ఎన్.శ్రీకాంత్, ఇంటిలిజెన్స్ డిజిపి బి.వెంకటేశ్వరరావు, నగర పోలీసు కమీషనర్ గౌతం సవాంగ్, జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, డిసిపి క్రాంతి రాణా తదితరులున్నారు.

విద్యార్థులతో ఉపరాష్ట్రపతి ముఖాముఖి




విజయవాడ, సూర్య బ్యూరో : ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలో స్వర్ణభారత్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెడికల్ క్యాంపులో ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ నా రోల్ మోడల్ అన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో వివిధ కళాశాలల విద్యార్దులతో ముఖాముఖి కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి విద్యార్దులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాల్లో రాణిస్తున్న వారి అనుభవాలు తెలుసుకోవడం, పుస్తకపఠనం, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలను సందర్శించడం ద్వారా వివిధ వర్గాల సమస్యలు పట్ల అవగాహన కలుగుతుందన్నారు. మన దేశంలో విజ్ఞాన సముపార్జనతోపాటు కుటుంబ వ్యవస్థ విషయంలో ప్రత్యేక స్థానం వుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు ప్రాధాన్యతనిస్తూ అనే విధాలుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పేదరిక నిర్మూలన ముద్రాయోజన వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, వీటి ద్వారా పేదలకు శిక్షణా ఉపాధి జీవన పరిస్థితుల్లో మార్పులు తేవడానికి కృషి చేస్తున్నారని ఉప రాష్ట్రపతి అన్నారు.

సెప్టెంబరు 1, 2 తేదీల్లో రాష్ట్రపతి తిరుపతి, తిరుమల పర్యటన



తిరుపతి, మేజర్‌న్యూస్ : భారతదేశ ప్రథమ పౌరుడు రామ్‌నాథ్ కోవింద్ సెప్టెంబరు 1, 2 తేదీల్లో తిరుమల, తిరుపతిలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ఎస్.ప్రద్యుమ్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారిక సమాచారం ఇంకా రావాల్సి ఉందని, ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు చెప్పా రు. స్విమ్స్ సమీపంలో శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ఆసుపత్రిని రాష్ట్రపతి చేతులమీదుగా ప్రారంభించడానికి ఆమో దం తెలిపి ఉందని, వారి రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. పద్మావతి మహిళా వైద్య కళాశాల ఆసుపత్రి లోపలు వార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం యూనివర్శిటిలను, శ్రీనివాస ఆడిటోరియంను, తనపల్లి రోడ్డులోని రామానాయుడు కల్యాణ మండపంను పరిశీలించారు. శ్రీపద్మావతి మహిళా వైద్యకళాశాల ఆసుపత్రి ఆవరణలో మీడియా ప్రతినిధుల తో కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబరు 1, 2 తేదీల్లో రాష్ట్రపతి కార్యక్రమం ఉంటుందని, పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా త్వరలో తెలియజేయడం జరుగుతుందని అన్నారు.

ఉపరాష్ట్రపతిని కలిసిన జెఏసి నేతలు



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరింత అంకిత భావంతో పనిచేసి నవ్యాంధ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఉపరాష్ట్రపతి ముత్తవరపు వెంకయ్యనాయుడు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల జెఎసి రాష్ట్ర అధ్యక్షులు పి.అశోక్‌బాబు, కృష్ణాజిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ నేతృత్వంలో పలువురు ఉద్యోగ సంఘ నాయకులు ఆదివారం ఉదయం గన్నవరం మండలం ఆత్కూరు నందు ఉపరాష్ట్రపతి ముత్తవరపు వెంకయ్యనాయుడును గౌరవపూర్వకంగా కలిసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన శుభాకాంక్షలను అందజేశారు. విభజన చట్టం హామీలను అమలుపరచడంలో నవ్యాంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మంత్రిగా అందించిన సహకారం ప్రతి తెలుగువారు హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోతాయని, భవిష్యత్తులో ఇదే విధమైన సహాకారం అందించాలని అశోక్‌బాబు వెంకయ్యనాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఉప రాష్ట్రపతిని కలిసిన వారిలో ఉద్యోగ సంఘాల నాయకులు డి.సత్యనారాయణ రెడ్డి, కోనేరు శ్రీనివాసకుమార్, భాస్కరరావు తదితరులున్నారు.

శ్రీ ప్రసన్న వేంకటేశ్వరాలయంలో పవిత్రోత్సవాలు



తిరుపతి, మేజర్‌న్యూస్ : టిటిడికి అనుబంధంగా ఉన్న అప్పలాయగుంట లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరాలయంలో సెప్టెంబర్ 16వ తేది నుంచి 18వ తేది వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 15న పవిత్రోత్సవాలకు అంకు రార్పణ జరుగనుంది. ఈ సందర్భంగా మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం నిర్వహిస్తారు. సెప్టెంబరు 16న పవ్రిప్ర తిష్ఠ, సెప్టెంబరు 17న పవ్రి సమర్పణ, సెప్టెంబరు 18న పూర్ణాహుతి నిర్వహిస్తారు. ఈ మూడు రోజుల పాటు ఉద యం స్నపనతిరుమంజనం, సాయత్రం వీధి ఉత్సవం నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వ ర్యంలో హరికథ, భజనలు, కోలాటాలు, ఇతర సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

సూర్య ఆయుష్



కీళ్లలో ఉండే మృదులాస్తి వల్ల ఎముక పటిష్టత ఆధారపడి ఉంటుంది. దీనివల్ల కీళ్లలో ఎలాంటి రాపిడి లేదు. కాబట్టి నడిచే సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవు. ఆస్థియో ఆర్థరైటిస్ వల్ల మృదులాస్థి దెబ్బతింటుంది. ఈ కారణంగా కీళ్ల నొప్పులు, వాపు, అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి వాటిల్లుతుంది. వయసు మీద పడుతున్న కొద్దీ నీటి శాతం తగ్గి ఎముక పెలుసుబారుతుంది. ఇలా పెలుసుబారిన పడ్డ ఎముకలు ఏ క్షణాన్నైనా విరిగిపోవచ్చు. దీంతో కీళ్ల మధ్య అగాథం ఏర్పడి నడిచే సమయంలో నొప్పి తీవ్రమౌతుంది. ఒకసారి కీళ్ల మధ్య ఖాళీ ప్రదేశం ఏర్పడినప్పుడు ఎముకల మధ్య రాపిడి కూడా ఎక్కువై ఎముకలు ఒకదానికొకటి తాకడం వల్ల కొన్ని మీటర్లు కూడా నడవలేని దుస్థితి ఏర్పాడుతుంది. ఇలాంటి సమయంలో నిద్రలేని రాత్రుళ్లు సాధారణమే. స్థూలకాయం, విటమిన్-డి లోపం, క్రీడల్లో గాయాలు తగిలిని యువత ఆస్థియో ఆర్థరైటిస్ సమస్యలకు గురవుతుంది. ఏ వ్యక్తి అయినా దీర్ఘకాలంగా కీళ్ల నొప్పులతో బాధపడితే ఆస్థియో ఆర్థరైటిస్ అని అనుమానించాలి. ప్రతీ వ్యక్తి జీవితంలో ఒకసారైనా ఈ సమస్యకు గురికాక తప్పదు. ఈ సమస్య వాటిల్లినప్పుడు అన్వేషించాల్సిన పరిష్కార మార్గాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం...

ఆర్థరైటిస్‌తో అడుగు వేయడం కష్టం



విస్కోసప్లిమెంట్ ఇంజక్షన్ పనిచేస్తుందా ?

ఈ రసాయనం కీలు మృదులాస్థిని పునరుత్పత్తి చేస్తుంది. ఆర్థరైటిస్ ఉన్న కీళ్లలో మృదులాస్థి చేరితే ఈ సమస్య నుంచి అధిగమించవచ్చు. కానీ ఈ సిద్ధాంతం శాస్త్రీయంగా రుజువు కాలేదు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లినికల్ రీసర్చి, అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆర్థోపెడిక్ సర్జన్స్ అధ్యయనం ప్రకారం విస్కోసప్లిమెంట్ ఇంజక్షన్ ఇవ్వడం వల్ల ఆస్థియో ఆర్థరైటీస్ వ్యాధిని కొంతవరకు అరికట్టవచ్చు. ఈ ఇంజక్షన్ వల్ల ఎలాంటి దుష్పలితాలు కలగవు. డాక్టర్ తన దగ్గరికి వచ్చిన రోగులను పరీక్షించిన తరువాత అవసరమైతే ఈ ఇంజక్షన్ కోసం సిఫారసు చేయాల్సి ఉంటుంది.


ఆర్థరైటిస్‌కి మూల కణ థెరపీ అవసరమా ?

మూలకణ థెరపీ వల్ల మృదులాస్థి కణజాలం పునరుత్పత్తి అవుతుందని శాస్త్రీయంగా ఎక్కడా రుజువు కాలేదు. మూలకణ థెరపీనిఇప్పటిరవకు గుండె, నరాలకు సంబంధించిన వ్యాధులకు మాత్రమే వినియోగిస్తున్నారు. కొన్ని వైద్య కేంద్రాలలో రోగుల స్వంత ప్లేట్‌లెట్స్‌ని మోకాలి కీళ్లలో ఇంజెక్ట్ చేస్తున్నారు. ఆస్థియో ఆర్థరైటిస్ చికిత్సా విధానాలలో ఇది ఒక భాగం, దీనివల్ల ఎలాంటి అవలక్షణాలు లేవు. మోకాలి ఆర్థరైటిస్ చికిత్సా పద్ధతులలో ఇది పురోగతి సాధించింది అన్న సమాచారం కూడా లేదు. అయినా ఇది చాలా ఖర్చుతో కూడుకున్నది

కీలు మార్పిడి లేకుండా శస్త్ర చికిత్స ఎప్పుడు చేయాలి ?

రోగి తీవ్ర నొప్పితో నిద్రాభంగం కలిగినప్పుడు, వాపు ఉండటం వల్ల దైనందిన జీవితంలో ఇబ్బందులు కలిగినప్పుడు, కిలోమీటరు కూడా నడవలేకపోయినప్పుడు కీలు మార్పిడి శస్త్ర చికిత్స అవసరమవుతుంది. ఎక్స్‌రేలో మాత్రం కీళ్ల మధ్య ఖాళీ ప్రదేశం ఏర్పడితే శస్త్ర చికిత్స అవసరం లేదు. దైనందిన కార్యకలాపాలలో ఎలాంటి అంతరాయం లేనప్పుడు కూడా శస్త్ర చికిత్స అవసరం లేదు. కీలు మార్పిడి శస్త్ర చికిత్స ఎంపిక చేసిన రోగులకు మాత్రమే. వ్యాధి లక్షణాలు, క్లినికల్ అధ్యయనం ప్రకారమే ఇది చేయాలి.

> నిర్దిష్ట పరికరం అమర్చడాన్నే స్పెసిఫిక్ రిప్లేస్‌మెంట్ అంటారు. కంపెనీ సరఫరా చేసే పరికరాలను మాత్రమే ఇక్కడ ఉపయోగిస్తారు. స్కాన్ చేసిన దానిని బట్టి ఈ పరికరాలను తయారు చేస్తారని చాలా మంది భావిస్తారు. కానీ ఇక్కడ అలా జరగదు. ముసలితనం వస్తున్నప్పుడు మోకాలి ఆర్థరైటిస్ వచ్చే అవకాశం ఉంది. నొప్పి నివారణకు మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స చాలా అవసరం . ఆరోగ్యకర జీవనశైలి పెంపొందించుకోవాలి. ఒకసారి ఆర్థరైటిస్ వస్తే పూర్తిగా నివారించడం సాధ్యం కాదు.



ఎటువంటి మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స మంచిది ?

దీనికి సంబంధించిన సమాచారం ఇంటర్‌నెట్‌లో పుష్కలంగా దొరుకతుంది. పూర్తి సమాచారం తెలుసుకున్న తరువాత రోగికి సంబంధించిన కుటుంబ సభ్యులు సర్జన్‌తో ఒకసారి చర్చించాలి. రోగికి ఎలంటి శస్త్ర చికిత్స అవసరమో తెలుసుకోవాలి. హైపెక్స్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స వల్ల మోకాలి కదలి కలు బాగానే ఉన్నాయి. కానీ కొన్ని హైఫెక్స్ డిసైన్లు మాత్రం ఐదేళ్ల లోపే వైఫల్యం చెందుతున్నాయి. ఆక్సిని యం మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స మెరు గైందని చెప్పుకో వచ్చు. ఎందుకంటే నాణ్యమైన ... ఇంప్లాంట్ ... ఆక్సిమమ్ లేదా సిరా మిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స చేయించు కునే వారికి ఎలాంటి ఫిర్యాదులు లేవు. స్టాం డర్డ్ డిసైన్ కంటే దీని ఖర్చు రూ. 40 వేలు ఎక్కువ. ఇంప్లాంట్స్‌తో పాటు సర్జన్ ప్రావీణ్య తపై కూడా శస్త్ర చికిత్స అవసరం అవుతుంది. హాస్పిటల్‌లో సౌక ర్యాలు, రోగి జాగరూకత మీద కూడా కొంత ప్రభావం ఉంటుంది.



కంప్యూటర్ నేవిగేషన్ చికిత్స ప్రయోజనమా ?


అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆర్థోపెడిక్ సర్జన్ అధ్యయనం ప్రకారం కంప్యూటర్ నేవిగేషన్ చికిత్సా విధానం వల్ల సత్ఫలితాలున్నాయి. విడి భాగాలను అమర్చడంలో సర్జన్‌కు నేవిగేషన్ తోడ్పడుతుంది. దీనివల్ల శస్త్ర చికిత్స ఖర్చు పెరగడమే కాకుండా సమయం ఎక్కువ తీసుకుంటుంది.

స్పెసిఫిక్ రిప్లేస్‌మెంట్ అంటే....?

నిర్దిష్ట పరికరం అమర్చడాన్నే స్పెసిఫిక్ రిప్లేస్‌మెంట్ అంటారు. కంపెనీ సరఫరా చేసే పరికరాలను మాత్రమే ఇక్కడ ఉపయోగిస్తారు. స్కాన్ చేసిన దానిని బట్టి ఈ పరికరాలను తయారు చేస్తారని చాలా మంది భావిస్తారు. కానీ ఇక్కడ అలా జరగదు. ముసలితనం వస్తున్నప్పుడు మోకాలి ఆర్థరైటిస్ వచ్చే అవకాశం ఉంది. నొప్పి నివారణకు మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స చాలా అవసరం. ఆరోగ్యకర జీవనశైలి పెంపొందించు కోవాలి. ఒకసారి ఆర్థరైటిస్ వస్తే పూర్తిగా నివారించడం సాధ్యం కాదు.



దంత సమస్యకు దూరంగా!



మనం కొన్ని రకాల నోటి సమస్యలను తరచుగా ఎదుర్కొంటూ ఉంటాం. నోటికి సంబంధించిన ఎక్కువ శాతం సమస్యలన్నీ తాత్కాలికంగా ఇబ్బంది పెట్టేవి, దీర్ఘకాలంలో సరిదిద్దలేని నష్టాన్ని కలిగించేవై ఉంటాయి. అయితే వీటి వల్ల కలిగే ఇబ్బందులు ఓర్చుకోగలిగే స్థాయిలోనే ఉండటంతో వైద్యులను కలవటానికి అంతగా ఆసక్తి చూపించం. నొప్పి మరీ ఎక్కువగా ఉంటే చేతికందిన మాత్రలు వాడేసి అప్పటికి ఉపశమనం పొందే ప్రయత్నం చేస్తాం. కానీ ఆ నొప్పికి అసలు కారణం గురించి, సమస్యను నిర్లక్ష్యం చేయటం వల్ల కలిగే నష్టం గురించి తెలుసుకునే ప్రయత్నం చేయం. కానీ నోటికి సంబంధించిన ఎంతటి చిన్న సమస్య అయినా వెంటనే వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలి.

కొందరు నోటి శుభ్రత పాటించరు. దంతాలను బ్రష్‌తో సరిగా శుభ్రం చేసుకోరు. దాంతో నోట్లో చిగుళ్ల చుట్టూ పాచి పేరుకుంటుంది. ఫలితంగా చిగుళ్లు వాయటం, ఎర్రబడటం, వాటి నుంచి రక్తం కారటం లాంటి సమస్యలు మొదలవుతాయి. చిగుళ్ల జబ్బును సూచించే ఈ లక్షణాలన్నీ దాదాపు అందరూ ఏదో ఓ సమయంలో ఎదుర్కొంటూనే ఉంటారు.

చిగురువాపు: చిగుళ్ల సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఇన్‌ఫెక్షన్ మరింత లోతుగా దంతాలను పట్టి ఉంచే కండరానికి అక్కడినుంచి దంతం అడుగునున్న ఎముకకు పాకుతుంది. ఆ ఇన్‌ఫెక్షన్ మూలంగా ఎముక క్రమంగా క్షీణించటం మొదలవుతుంది. దాంతో దంతం పట్టు కోల్పోయి వదులవుతుంది. ఈ చిగుళ్ల సమస్యల్లో మూడు దశలుంటాయి. మొదటి దశ అయిన గ్రేడ్ వన్‌లో పన్ను వదులై దాని స్థానం నుంచి ఒక మి.మీటరు వరకూ కదులుతుంది. ఈ దశలో చిగుళ్లను శుభ్రం చేసి మందులు వాడితే సరిపోతుంది. ఇక గ్రేడ్ టు దశలో పన్ను 2 మి.మీటర్ల మేర కదులుతూ ఉంటుంది. ఈ దశకు చేరుకున్నప్పుడు చిగుళ్లను కోసి లోపలున్న ఇన్‌ఫెక్షన్‌ను క్లీన్ చేయటం, క్షీణించిన ఎముక స్థానంలో కృత్రిమ ఎముకను అమర్చటం చేస్తారు. దీన్నే ఫ్లాప్ సర్జరీ అంటారు. ఈ రెండు దశల్లో తగిన చికిత్సనందించి పన్నును కాపాడుకోవచ్చు. ఇక చివరిదైన గ్రేడ్ త్రీకి చేరుకుంటే పన్నును కాపాడటం కష్టం. సర్జరీ చేసినా ఫలితం ఉండదు కాబట్టి పన్నును పీకేయటం తప్ప మరో ప్రత్యామ్నాయం ఉండదు. వదులైన పన్నును అలాగే వదిలేస్తే పక్క పళ్లకు కూడా ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదం ఉంది కాబట్టి గ్రేడ్ త్రీ దశకు చేరుకున్నా వైద్యులను కలసి దంతాన్ని తొలగించుకోవాలి.

పిప్పి పళ్లు:

శరీరం మొత్తంలో అత్యంత దృఢమైన అవయవాలు పళ్లే! అత్యంత సూక్ష్మమైన బ్యాక్టీరియా ఎనామిల్, డెంటిన్, పల్దెన్ అనే మూడు పొరలతో తయారైన దృఢమైన దంతాల్లోకి కూడా చొచ్చుకుపోయి రంధ్రాలను ఏర్పరచగలదు. ఇలా పళ్లు పుచ్చిపోవడానికి ప్రధాన కారణం తీపి పదార్థాలే! వీటిలోని కృత్రిమ చక్కెరలు నోట్లో యాసిడ్ తయారయ్యేలా చేస్తాయి. దాంతో దంతాల పైపొరలు కరిగిపోయి పంటి మీద చిన్న గుంత ఏర్పడుతుంది. తిన్న పదార్థాలన్నీ దాన్లో ఇరుక్కోవటం మొదలవుతుంది. దాంతో మరింత ఎక్కువ యాసిడ్ తయారై, బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ మొదలవుతుంది. ఫలితంగా పన్ను మరింత పుచ్చిపోతుంది.

నిర్లక్ష్యం చేస్తే?: పన్ను పుచ్చే ప్రారంభ దశలో దంతం పైన ఎనామిల్ మాత్రమే కరిగిపోతుంది. ఈ దశలో పెద్దగా లక్షణాలేవీ కనిపించవు. కానీ రెండో దశలో రెండో పొర డెంటిన్ కరగటం మొదలవుతుంది. అప్పుడు చల్లని లేదా వేడి నీళ్లు తాగినప్పుడు దంతాలు జివ్వుమనే లక్షణాలు కనిపిస్తాయి. ఈ సమస్యలు కూడా కొద్దిసేపే ఉండి మిగతా సమయాల్లో బాధించవు కాబట్టి నిర్లక్ష్యం చేస్తాం. కానీ ఈ దశలో వైద్యుల్ని సంప్రదిస్తే పన్ను ఇన్‌ఫెక్షన్‌ను తొలగించి రంధ్రాన్ని శుభ్రంచేసి ఫిల్ చేస్తారు. దాంతో సమస్య అక్కడితో పరిష్కారమవుతుంది. అలాకాకుండా పన్నును పట్టించుకోకుండా వదిలేస్తే ఇన్‌ఫెక్షన్ మరింత పెరిగి మూడో దశకు చేరుకుంటుంది.

ఈ దశలో ఇన్‌ఫెక్షన్ రక్తనాళాలు, నరాలు కలిగిఉండే దంతపు మూడో పొర పల్ప్‌కు చేరుతుంది. అప్పుడు రక్తనాళాలు, నాడులు దెబ్బతిని ఆ ప్రదేశంలో చీము తయారవుతుంది. ఈ పరిస్థితిని వైద్య పరిభాషలో పల్పైటిస్ అంటారు. ఈ దశలో ఓర్చుకోలేనంత తీవ్రమైన పంటి నొప్పి ఉంటుంది. రాత్రవేళ నొప్పి తీవ్రత పెరుగుతుంది. ఈ సమస్యను రూట్ కెనాల్ ట్రీట్మెంట్‌తో సరిదిద్దవచ్చు. అయితే అప్పుడు కూడా నొప్పి తగ్గే మందులు వాడి తాత్కాలిక ఉపశమనం పొందే ప్రయత్నం చేస్తే పన్ను వరకే పరిమితమైన ఇన్‌ఫెక్షన్ దవడ ఎముకకు పాకుతుంది. ఈ సమస్యను అల్వులర్ అబ్సెసివ్ అంటారు. ఈ దశలో దవడ వాపు కనిపిస్తుంది. దీనికి రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్‌తోపాటు ఎపిసెక్టమీ అనే సర్జరీ చేసి వైద్యులు దంతాన్ని కాపాడతారు. ఈ సమస్యను కూడా నిర్లక్ష్యం చేస్తే ఎముక కుళ్లిపోయే ఆస్టోమలైటిస్ అనే తీవ్ర రుగ్మతకు దారి తీస్తుంది. అప్పుడిక దంతంతోపాటు కుళ్లిన ఎముకను కూడా తొలగించాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. చిన్న దిద్దుబాటుతో చికిత్సతో సరిదిద్దాల్సిన పిప్పి సమస్యను నిరక్ష్యం చేస్తే క్రమంగా దంతంతోపాటు దవడ ఎముకనూ కోల్పోయి ముఖంలో అవకారాన్ని తెచ్చుకోవాల్సిన దుస్థితిని చేతులారా తెచ్చుకున్నట్లవుతుంది. కాబట్టి దంతంలో క్యావిటీ ఏర్పడిన తొలి దశలోనే వైద్యుల్ని సంప్రదించి ఫిల్లింగ్‌తోనే సమస్యను పరిష్కరించు కోవాలి.

ఎత్తు పళ్లు, ఎగుడు దిగుడు పళ్లు

పాల దంతాలు ఊడిన ప్రదేశంలోనే శాశ్వత దంతాలు రావాలి. కానీ రక్తహీనత, హార్మోన్లలో అవకతవకలలాంటి కారణాల వల్ల కొన్నిసార్లు పాల పళ్లు ఊడకుండానే శాశ్వత దంతాలు వచ్చేస్తాయి. దాంతో ఆ పన్ను పెరుగుదలకు పాల దంతం అడ్డుగా ఉండటంతో శాశ్వత దంతం ముందు లేదా వెనక వైపుకు వంగి పెరుగుతుంది. అలా కింది దవడలో ఒక పన్ను ఇర్రెగ్యులర్‌గా ఎదిగితే పై దవడలో అదే ప్రదేశంలో వచ్చే పన్ను కూడా ఇర్రెగ్యులర్‌గా పెరిగే అవకాశాలు ఎక్కువ. ఈ పళ్ల కారణంగా మిగతా పళ్లు కూడా ఎఫెక్ట్ అవుతాయి. కాబట్టి పర్మనెంట్ టీత్ సక్రమంగా పెరగాలంటే ఆ పళ్లు ఎదిగే సమయానికి పాల పళ్లు ఊడకపోయినా వైద్యుల చేత పీకించేయాలి. దవడ ఉండాల్సిన పరిమాణం కంటే చిన్నదిగా ఉన్నా ఎగుడుదిగుడు పళ్లు వచ్చే అవకాశాలుంటాయి. దాంతో అన్ని దంతాలు ఆ చిన్న దవడలోనే ఇరుక్కునే క్రమంలో దంతాలు ఎగుడుదిగుడుగా తయారవుతాయి. చిన్న పిల్లల్లో నోట్లో వేలేసుకునే అలవాటుంది. దాని వల్ల కూడా దవడలు ఎత్తుగా తయారవుతాయి. ఫలితంగా దంతాలు కూడా ఎగుడుదిగుడుగా పెరుగుతాయి.



సూర్య సినిమా

టాలీవుడ్ కు కామెడీ కరువయ్యింది...

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో కామెడి చిత్రాలు ప్రేక్షకులకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. ఎన్నో సమస్యలతో సతమతవుతూ హడాహుడి పనులతో విసుగెత్తిన ప్రేక్షకులకు ముందుగా గుర్తుకువచ్చేది సినిమానే అక్కడైనా కాసేవు అన్నింటినీ మరచి పోయి హాయిగా రిలాక్స్ అవ్వచ్చని వెళతారు. కానీ ఇటీవల కాలం లో వస్తున్న కొన్ని చిత్రాల వల్ల థియేటర్ లో కూడా ఏడవాల్సిన పరిస్థితి వస్తోంది.

అక్కడ కూడా జుగుప్సా కరమైన టువంటి శృాఎంగార పూరిత మైన కథలు మరియు రక్తవు టేరులు పారేటువంటి సన్నివేశాలతో కూడిన సన్నివేశాలు, భాధలు, భయాందోళనలు కలిగించే చిత్రాలే ఉండటం తో టిక్కెట్ పెట్టిన డబ్బుకు ప్రయోజనం లేదంటూ విసుగెత్తిన ప్రేక్షకుడు లేదంటే అతిశయోక్తి కాదేమో. మనస్పూర్తి గా నవ్వుకోవడానికి కామెడి చిత్రాలే కరువయ్యాయి. అప్పటి ప్రధాని బహుభాషా కోవిదుడు కీర్తి శేషులు పి. వి. నరసింహా రావు తాను ఒత్తిడిలో ఉన్నప్పుడు నటుడు రాజేంద్ర ప్రసాద్ నటించిన కామెడీ చిత్రాలు నాకు ఎంతో ప్రశాంతను మరియు ఆహ్లాదాన్ని అందిస్తాయి అని కొనియాడబడటం మనకు ఎంతో గర్వకారణం. అప్పటి హాస్యకథా దర్శకులు జంద్యాల, రేలంగి నరసిహారావు, కృాఎష్ణా రెడ్డి, ఇ. వి .వి. సత్యనారాయణ, ఆ తరువాత సత్తిబాబు, జి నాగేశ్వర్ ఇలా వీరు తప్పించి మరెవరూ హాస్య కథాంశాలతో చిత్రాలు నిర్మించ లేకపోవడం తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటు గా మారింది. నట కిరీటి రాజేంద్ర ప్రసాద్, నరేష్ లు పండించిన కామెడి ఇప్పటి తరం వాళ్ళలో ఎవరూ చేయక పోవడం బాధాకరం. ఇక టీవీ షోల తో పాపులారిటీ సంపాదించి సినిమా అవకాశాలను కొట్టేస్తున్న కొందరు వల్గారిటీ డైలాగ్స్ తో నవ్వు పుట్టించే ప్రయత్నం చేసినా వీటిని అన్నీ వర్గాల వయసున్న ప్రేక్షుకులు ఆస్వాదించలేని పరిస్థితి. ఇటీవలి కాలం లో అల్లరి నరేష్ అడపా దడపా తన మంచి సినిమా లతో నవ్వించినా, పూర్తీ స్థాయిలో హాస్య ప్రియులకు కితకితలు పెట్టడం లో మాత్రం విఫల మవుతున్నాడు. ఇక ఈ మధ్య కాలం లో హారర్ కామెడీ అంటూ ఎన్ని సినిమా లు వస్తున్నా స్పూఫ్స్ తో, లాజిక్ లేని కామెడీ తో లాగించి నవ్విచేస్తున్నారు కానీ కొత్త కామెడీ తో హృాఎదయపూర్వకంగా నవ్వించే పనిని ఏ దర్శకుడు తీసుకోవడం లేదు. అహనా పెళ్ళంటా, చిత్రం భళారే విచిత్రం, చంటబ్బాయి, వివాహ భోజనంభు, కొబ్బరిబోండాం, యమలీల, జంబలకిడి పంబ, ఎవడిగోల వాడిదే, ఓ చినదానా లాంటి తరహా చిత్రాలు నిర్మించి ఒత్తిడిలో ఉన్న ప్రేక్షకులను ఆదుకోవడానికి ప్రయత్నించాలని కొందరు ఆశిస్తున్నారు.







రొమేనియాలో ప్రిన్స్ స్పైడర్ పాట చిత్రీకరణ

సూపర్‌స్టార్ మహేష్, ఎ.ఆర్.మురుగదాస్ కాంబినేషన్‌లో ఠాగూర్ మధు సమర్పణలో ఎన్.వి.ఆర్. సినిమా ఎల్ఎల్‌పి, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై ఎన్.వి.ప్రసాద్ నిర్మిస్తున్న భారీ చిత్రం 'స్పైడర్'. ఈ చిత్రానికి సంబంధించి బ్యాలెన్స్ వున్న పాట చిత్రీకరణ రొమేనియాలో ఆగస్ట్ 25న ప్రారంభమైంది. ఆగస్ట్ 31 వరకు ఈ పాట చిత్రీకరణ జరుగుతుంది. దీంతో టోటల్‌గా షూటింగ్ పార్ట్ పూర్తవుతుంది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని దసరా కానుకగా సెప్టెంబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

సూపర్‌స్టార్ మహేష్, రకుల్‌ప్రీత్ సింగ్, ఎస్.జె.సూర్య తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: హేరిస్ జయరాజ్, సినిమాటోగ్రఫీ: సంతోష్ శివన్ ఎఎస్‌సి.ఐఎస్‌సి, ఎడిటింగ్: శ్రీకర్‌ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: రూపిన్ సుచక్, ఫైట్స్: పీటర్ హెయిన్, సమర్పణ: ఠాగూర్ మధు, నిర్మాత: ఎన్.వి.ప్రసాద్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ఎ.ఆర్.మురుగదాస్.

➔ టోటల్‌గా షూటింగ్ పార్ట్ పూర్తవుతుంది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని దసరా కానుకగా సెప్టెంబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

➔ ఈ చిత్రానికి సంబంధించి బ్యాలెన్స్ వున్న పాట చిత్రీకరణ రొమేనియాలో ఆగస్ట్ 25న ప్రారంభమైంది. ఆగస్ట్ 31 వరకు ఈ పాట చిత్రీకరణ జరుగుతుంది.

➔ సూపర్‌స్టార్ మహేష్, ఎ.ఆర్.మురుగదాస్ కాంబినేషన్‌లో ఠాగూర్ మధు సమర్పణలో ఎన్.వి.ఆర్. సినిమా ఎల్ఎల్‌పి, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై ఎన్.వి.ప్రసాద్ నిర్మిస్తున్న భారీ చిత్రం 'స్పైడర్'.

అది తెలిసి ఐష్ ఫీల్ అయిందట..

మాజీ మిస్ వరల్డ్, బాలీవుడ్ స్టార్ అయిన ఐశ్వర్య రాయ్ యే దిల్‌హై ముష్కిల్ తర్వాత నటిస్తున్న చిత్రం ఫ్యానీ ఖాన్. రాకేశ్ ఓం ప్రకాశ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఐష్‌కి జంటగా నటుడు మాధవన్‌ను ఎంపిక చేసినట్లు ఇటీవల వార్తలు వుట్టుకొచ్చాయి. కాగా పలు పత్రికలు ప్రచురించిన ఈ వార్తను చూసి ఐశ్వర్య అప్సెట్ అయ్యారట. ఈ విషయాన్ని రాకేశ్ మీడియాతో చెప్పారు. మాధవ్‌కు జోడీగా ఐశ్వర్య నటిస్తున్నట్లు వచ్చిన వార్తలు చూసి ఐశ్వర్య ఫీల్ అయ్యారని చెప్పారు. ఇవి తప్పుడు వార్తలని, ఆధారాలు లేకుండా రాసినవని పేర్కొన్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే ఐష్ కు జంటగా ఎవరు నటించబోతున్నారు అనే విషయం పై ఒక క్లారిటీ రావాల్సి ఉంది. ఐశ్వర్య దాదావు ఐదేళ్ల విరామం తర్వాత 2015లో జజ్బా చిత్రంతో తిరిగి వెండితెరపై సందడి చేశారు. గత ఏడాది సరబ్‌జిత్, యే దిల్ హై ముష్కిల్‌తో మంచి హిట్స్ అందుకున్నారు. ఈ రెండు చిత్రాలు హిట్ టాక్ సొంతం చేసుకున్నాయి. మరి ఫ్యానీ ఖాన్ చిత్రం ఏ విధంగా విజయం సాధిస్తుందో వేచి చూడాలి.

లవ్ హారర్ కథాంశం తో వలవు సౌధం

సాయికిరణ్, ప్రాచి అధికారి హీరో హీరోయిన్లుగా 'మాజీ మిస్టర్ ఆంధ్ర' బల్వాన్ ప్రధాన పాత్రలో తుల్జా భవాని ఫిలింస్ పతాకంపై పి.విజయ శేఖర్ సమర్పణలో కృష్ణమోహన్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తూ సునీల్‌సాగర్, మజ్ను సొహ్రాబ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'వలవు సౌధం'. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరువుకుంటోంది. ఈ సందర్భంగా నిర్మాతల్లో ఒకరైన సునీల్ సాగర్ మాట్లాడుతూ 'లవ్ హార్రర్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందించామని, ఈ చిత్రంలో ఏడు పాటలున్నాయని, నూతన సంగీత దర్శకుడు ఎస్.కె.మజ్ను స్వరపరచిన పాటలు శ్రోతలను అలరిస్తాయని, ఈ చిత్రానికి ఆర్.ఆర్.అద్భుతంగా చేస్తున్నారని పాటలతోపాటు చిత్రం కూడా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాం, ఈ చిత్రం ఆడియోని త్వరలో విడుదల చేసి చిత్రాన్ని దీపావళి కానుకగా విడుదల చేస్తామని చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ 'నువ్వే కావాలి, ప్రేమించు' చిత్రాల తర్వాత సాయికిరణ్‌కు ఈ చిత్రం మంచి బ్రేక్ ఇవ్వగలదని, అలాగే మాజీ మిస్టర్ ఆంధ్ర బల్వాన్ ఈ చిత్రంలో పోలీస్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా నటిస్తున్నారని ఈ క్యారెక్టర్ ఈ చిత్రానికి హైలెట్ అవుతుందని ఇంతమంచి చిత్రానికి దర్శకుడిగా అవకాశమిచ్చిన నిర్మాతలకు కృాఎతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఇంకా ఈ చిత్రంలో సత్యప్రకాష్, జీవా, కవిత, కోట శంకర్రావు, సంపత్‌రాజ్, తిరుపతి ప్రకాష్, దిల్ రమేష్, నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: యాదగిరి, ఫైట్స్ : సూపర్ ఆనంద్, ఎడిటింగ్ : సాయి శ్రీనివాస్, ఆర్ట్ : నాగేశ్వరరావు, డ్యాన్స్ : బ్రదర్ ఆనంద్, కథ-స్క్రీన్‌ప్లే- మాటలు-పాటలు-సంగీతం : ఎస్.కె.మజ్ను. సహనిర్మాతలు : మజ్ను రెహాన బేగం, కె.ఫిష్‌లక్ష్మి, నిర్మాతలు : సునీల్ సాగర్, మజ్ను సొహ్రాబ్, దర్శకత్వం :కృష్ణ మోహన్.

➔ ఈ చిత్రంలో ఏడు పాటలున్నాయని, నూతన సంగీత దర్శకుడు ఎస్.కె.మజ్ను స్వరపరచిన పాటలు శ్రోతలను అలరిస్తాయని,

➔ ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరువుకుంటోంది. ఈ సందర్భంగా నిర్మాతల్లో ఒకరైన సునీల్ సాగర్ మాట్లాడుతూ 'లవ్ హార్రర్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందించామని, ఈ చిత్రంలో ఏడు పాటలున్నాయని, నూతన సంగీత దర్శకుడు ఎస్.కె.మజ్ను స్వరపరచిన పాటలు శ్రోతలను అలరిస్తాయని, ఈ చిత్రానికి ఆర్.ఆర్.అద్భుతంగా చేస్తున్నారని పాటలతోపాటు చిత్రం కూడా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాం, ఈ చిత్రం ఆడియోని త్వరలో విడుదల చేసి చిత్రాన్ని దీపావళి కానుకగా విడుదల చేస్తామని చెప్పారు.







మతం మారిన యువతికి కోర్టు అండ

ఇస్లామాబాద్ : హిందూ మతం నుంచి ఇస్లాం మతంలోకి మారిన 21 ఏళ్ల యువతికి తన ఇస్లామిక్ భర్తతో కలసి ఉండేందుకు పాకిస్తాన్ కోర్టు అనుమతి ఇచ్చింది. ఇస్లామాబాద్‌లో హిందూ యువతి అయిన అనూషి ముస్లిం మతం స్వీకరించి మారియాగా మారి ముస్లిం యువకుడిని వివాహమాడింది. అనంతరం తన కుటుంబీకుల నుంచి ప్రాణాపాయం ఉందంటూ మారియా తన భర్త బిలావల్ అలీ భుట్టోతో కలసి హైకోర్టును ఆశ్రయించింది. తాజాగా ఈ కేసును ఇస్లామాబాద్ హైకోర్టు విచారించింది. తమ కూతుర్ని అపహరించి బలవంతంగా ముస్లిం మతంలోకి మార్చారని, తరువాత ముస్లిం వ్యక్తితో వివాహం జరిపించారని మారియా కుటుంబం ఆరోపించింది. అయితే, తనను ఎవరు మతం మార్చుకోమని బలవంతం చేయలేదని మారియా న్యాయమూర్తికి తెలిపింది. అరబిక్‌లో ప్రార్థనలు చేసి ఇస్లాం మతంలోకి తను ఇష్టపూర్వకంగానే మారినట్లు కోర్టుకు నిరూపించింది. కొన్నాళ్లకు మారియా భర్త ఆమెను వదిలేయవచ్చని, ఎలాగైనా మారియాను తమకు అప్పగించాలని ఆమె తల్లిదండ్రులు కోర్టుకు విన్నవించుకున్నారు. కాగా, అందుకు కోర్టు నిరాకరించింది. మారియాను తల్లిదండ్రులకు అప్పగిస్తే తిరిగి హిందూ మతంలోకి మారమని బలవంతం చేయవచ్చని, అలా అయితే ఆ యువతి ప్రాణాలకే అపాయం వాటిల్లే అవకాశం ఉందని అభిప్రాయపడింది. మారియా తన భర్తతో కలసి జీవించడానికి హైకోర్టు అనుమతి ఇచ్చింది. వారికి పూర్తి రక్షణ కల్పించాలని పోలీసు శాఖకు ఆదేశాలు జారీ చేసింది.

పంజాబ్, హర్యానాల్లో రైలు సర్వీసుల పునరుద్ధరణ

- డేరా ఆశ్రమంలో ఇంకా 30 వేల మంది
- డేరా బాధ్యతలు ఆమెకే
- 'గుర్మీత్ కేసు మూసేయాలని బెదరించారు'



న్యూఢిల్లీ : గత రెండు రోజులుగా పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో నిలిచిపోయిన రైల్వే సర్వీసులను రైల్వే అధికారులు పునరుద్ధరించారు. అత్యాచారం కేసులో డేరా సచ్చా సౌదా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు శిక్ష ఖరారైన నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రాల్లో హింస చెలరేగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 30 మందికి పైగా చనిపోయారు. వందలాది మంది గాయపడ్డారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకూ తీవ్ర నష్టం వాటిల్లింది. చాలా చోట్ల రైళ్లకు, వివిధ వాహనాలకు నిప్పంటించారు. ఈ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా ఢిల్లీతో పాటు ఈ రెండు రాష్ట్రాల్లోని వివిధ మార్గాల్లో రైళ్లను రైల్వే శాఖ రద్దు చేసింది. ప్రస్తుతం పరిస్థితులు అదుపులోకి రావడంతో సేవలను పునరుద్ధరిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. గుర్మీత్‌కు విధించే ఎంత శిక్ష అన్నది సోమవారం న్యాయస్థానం ప్రకటించనున్న నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసులు, ఆర్మీ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పంజాబ్, హర్యానాల్లో కర్ఫ్యూను కొంత మేర సడలించినా, ఢిల్లీలో మాత్రం నిషేధాజ్ఞలు కొనసాగుతున్నాయి.

డేరా ఆశ్రమంలో ఇంకా 30 వేల మంది

హర్యాలోని సిర్సా పట్టణంలో ఇంకా తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. ఉమ్మడి రాజధాని చండీగఢ్‌కు 250 కిలో మీటర్ల దూరంలో ఉన్న సిర్సా పట్టణంలో ఉన్న డేరా సచ్చా సౌదా ఆశ్రమంలో 30 వేల మంది గుమిగూడి ఉండడం ఆందోళన రేకెత్తిస్తోంది. వెయ్యి ఎకరాల ఆశ్రమంలో తిష్ట వేసిన 30 వేల మంది గుర్మీత్ మద్దతుదారులు ఆశ్రమం వీడి వెళ్లేందుకు నిరాకరిస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు, సైన్యం ఆశ్రమాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. ఆశ్రమం చుట్టూ భారీగా బలగాలను మోహరించారు. ఆశ్రమంలోని వారు వెంటనే బయటకు రావాలని సందేశం పంపుతున్నా లోపల ఉన్న డేరా మద్దతుదారులు మాత్రం ససేమిరా అంటున్నారు. 15 ఏళ్ల కిందటి లైంగిక దాడి కేసులో డేరా అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను దోషిగా తేలుస్తూ సీబీఐ కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. గుర్మీత్‌ను దోషిగా తేల్చడంతో హర్యాలో ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున విధ్వంసానికి తెగబడి హింసాకాండ సృష్టించారు. ఈ నేపథ్యంలో రోహ్‌తక్‌లోని జైలులోనే గుర్మీత్‌కు శిక్ష విధిస్తూ సీబీఐ న్యాయమూర్తి ఉత్తర్వులు వెలువరించబోతున్నారు. గుర్మీత్‌కు శిక్ష ఖరారు నేపథ్యంలో రోహ్‌తక్‌లో భారీగా పారా మిలిటరీ బలగాలను మోహరించారు. మరో వైపు గుర్మీత్‌కు శిక్ష నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా పెద్ద ఎత్తున భద్రతా దళాలు హర్యానా అంతటా పహారా కాస్తున్నాయి. ఈ క్రమంలో సిర్సాలోని గుర్మీత్ ఆశ్రమంలో 30 వేల మంది పొంచి ఉండడం భద్రతా దళాలకు సవాలుగా మారింది.

డేరా బాధ్యతలు ఆమెకే

సిర్సా : తనను తాను దైవంగా చెప్పుకునే డేరా సచ్చా సౌదా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం అత్యాచార కేసులో దోషిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ తీర్పు నేపథ్యంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో చోటు చేసుకున్న అల్లర్లలో 30 మందికి పైగా మృతి చెందారు. అయితే, గుర్మీత్ జైలుకు వెళ్లడంతో డేరా సచ్చా సౌదా యజమానిగా ఆయన దత్త కుమార్తె హనీప్రీత్ ఇన్సాన్ బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. దర్శకురాలు, ఎడిటర్, నటి అయిన హనీప్రీత్ సొంత ప్రాంతం హర్యానాలోని ఫతేపూర్. 1999లో హనీప్రీత్ డేరా అనుచరుడు విశ్వాస్ గుప్తాను వివాహం చేసుకుంది. అయితే, తనను అత్త ఇంటివారు హింసిస్తున్నారంటూ గుర్మీత్ సాయం కోరడంతో ఆయన హనీని 2009లో కూతురిగా దత్తత తీసుకున్నారు. తాను నటించే సినిమాల్లోనూ హనీకి అవకాశాలు ఇచ్చేవారు. ఇప్పుడు గుర్మీత్‌కు శిక్ష పడడంతో దేరాకు సంబంధించిన వ్యాపారాలన్నింటికీ హనీనే యజమానిగా వ్యవహరించే అవకాశం ఉన్నట్లు డేరా ప్రతినిధులు చెబుతున్నారు.

గుర్మీత్ కేసు మూసేయాలని బెదరించారు

సాధ్వీలపై అత్యాచారం కేసులో దోషిగా తేలిన డేరా సచ్చా సౌదా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ కేసును మూసేయాలని తనకు ఎన్నో బెదరింపులు వచ్చాయని కేసును దర్యాప్తు చేసి సీబీఐ మాజీ పోలీసు అధికారి ములింజ నారాయణ్ వెల్లడించారు. 2002లో పంజాబ్, హర్యానా హైకోర్టు గుర్మీత్ కేసును సీబీఐకి అప్పగించినప్పుడు ఆయన ఢిల్లీ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (స్పెషల్ క్రైమ్)గా విధులు నిర్వర్తిస్తున్నారు. గుర్మీత్ కేసును 2002 డిసెంబర్ 12న తన అధీనంలోకి తీసుకున్న వెంటనే కొంత మంది సీబీఐ అధికారులు తన చాంబర్‌లోకి వచ్చి కేసును వీలైనంత త్వరగా మూసివేయాలని ఒత్తిడి చేసినట్లు 67 ఏళ్ల నారాయణ్ ఓ వార్తా సంస్థకు తెలిపారు. పట్టు విడువకుండా కేసును దర్యాప్తు చేసినట్లు వెల్లడించారు. అనంతరం ఎంతో మంది రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తల నుంచి కూడా బదరింపులు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. ఎన్ని ఒడుదొడుకులు ఎదుర్కొన్నా చివరికి న్యాయమే గెలిచిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.


నారాయణ్ సీబీఐలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా కెరీర్ ప్రారంభించి పలు పదోన్నతులు పొంది జాయింట్ డైరెక్టర్ స్థాయికి చేరుకున్నారు. సీబీఐ చరిత్రలో ఈ విధంగా అగ్ర స్థానాన్ని సంపాదించిన వారిలో ఆయనే ప్రథముడు. 38 ఏళ్ల సర్వీసు అనంతరం 2009 నారాయణ్ పదవీ విరమణ చేశారు.

నార్వే పర్యటనలో రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ నార్వే పర్యటనకు వెళ్లారు. నార్వే విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటిస్తున్నట్లు రాహుల్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఈ పర్యటన నేపథ్యం లోనే ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం పాట్నాలో నిర్వ హించనున్న ర్యాలీకి రాహుల్ హాజరు కాలేదు.

స్టాలిన్.. దినకరన్.. కొత్త ప్రభుత్వం!



చెన్నై : తమిళనాడు రాజకీయ సమీకరణాలు రసవత్తరంగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి ఎడప్పాడి కె పళనిస్వామిపై తమకు విశ్వాసం లేదని ప్రకటిస్తూ ఆయనను పదవి నుంచి తప్పించాల్సిందిగా శశికళ మేనల్లుడు టీటీవీ దినకరన్ తరఫు ఎమ్మెల్యేలు గవర్నరు విద్యాసాగర్ రావును కలిసిన విషయం తెలిసిందే. ఇటువంటి సమయంలో బిజెపి ఎంపీ సుబ్రమణియన్ స్వామి చేసిన ట్వీట్ ప్రస్తుతం మరింత ఉత్కంఠ రేపుతోంది. తమిళనాడు ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగలనుంది. ప్రతిపక్ష డీఎంకే పార్టీ నేత ఎంకే స్టాలిన్, టీటీవీ దినకరన్ చేతులు కలిపి మరికొన్ని రోజుల్లో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నారు అని స్వామి ట్వీట్ చేశారు. స్టాలిన్, దినకరన్ మద్దతుదారులతో పాటు మరికొందరు గవర్నర్‌తో సమావేశం కావడం ఈ వ్యాఖ్యలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. అన్నాడీఎంకే చీలిక వర్గాలు ఇటీవల విలీనం కావడంతో దినకరన్ తరఫు ఎమ్మెల్యేలు అడ్డం తిరిగారు. తామంతా దినకరన్ వైపే ఉంటామని దాదాపు 19 మంది ఎమ్మెల్యేలు ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే సీఎం పళనిస్వామి అసెంబ్లీలో తన బలాన్ని నిరూపించుకోవాలని డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

ఆధారం సమాచారం సురక్షితమే



న్యూఢిల్లీ : ఆధార్ వ్యవస్థ సురక్షితంగా ఉందని, ఎటువంటి లీకులకూ అవకాశం లేదని ది యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా భరోసా ఇచ్చింది. ఇటీవల కొన్ని విదేశీ సంస్థల చేతిలోకి ఆధార్ సమాచారం వెళ్లిందని వస్తున్న వార్తలను యూఐడీఏఐ కొట్టిపారేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఆధార్‌కు సంబంధించిన బయోమెట్రిక్ సాంకేతికత దేశీయంగా అభివృద్ధి చేసిందని పేర్కొంది. స్వార్థ ప్రయోజనాల కోసం కొంత మంది ఇటువంటి తప్పుడు ప్రచారాలను చేపడుతున్నారని తెలిపారు. ఆధార్ కోసం వినియోగించే ప్రతి యంత్రాన్ని పూర్తి స్థాయిలో పరీక్షించిన తరువాతే బయోమెట్రిక్ సమాచారం సేకరించడానికి వినియోగిస్తామని అన్నారు. ఆధార్ డేటాబేస్‌లోకి అమెరికా నిఘా సంస్థ సీఐఏ చొరబడిందని వికీలీక్స్ పేర్కొనడంతో కలకలం రేగింది. దీనితో యూఐడీఏఐ స్పందించి వివరణ ఇచ్చింది.

నటి సంజనను రూ. 28 లక్షలకు మోసం చేసిన చిట్ ఫండ్ కంపెనీ



బెంగళూరు : కర్నాటకలో 'ప్రసిద్ధి' చిట్ ఫండ్స్ అనే కంపెనీ సుమారు 250 మందిని మోసం చేసి రూ. 18 కోట్లను నొక్కేయగా, వారిలో 'బుజ్జిగాడు', 'సర్దార్ గబ్బర్ సింగ్' ఫేమ్ సంజన కూడా ఉంది. చిట్ ఫండ్స్ నిర్వాహకులు తనను రూ. 28 లక్షలకు మోసం చేశారని, దీనిపై తాను సోషల్ మీడియా మాధ్యమంగా పోరాడుతున్నానని చెప్పింది. 'నేను ప్రభుత్వాన్ని, చట్టాలను నమ్ముతున్నాను. ఇతరులు ఎవరో చెబితే నేనీ కంపెనీలో చేరలేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ కాబట్టే చేరాను. ఇప్పుడు ప్రభుత్వంపై నమ్మకం పోయింది అని 'న్యూస్ 9' ఇచ్చిన ఇంటర్వ్యూలో సంజన వ్యాఖ్యానించింది. తాను ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేయగా, వారు చాలా తేలికగా తీసుకున్నారని ఆరోపించింది. రెండు నెలల క్రితం చిట్ ఫండ్ నిర్వాహకులు కంపెనీని మూసివేశారని, భార్యా భర్తలు నిరుపా మహేష్, రవికుమార్‌లతో పాటు చిట్ ఫండ్ కంపెనీ ఏజంట్లు హేమలతా, రంగస్వామి, శ్రీకాంత తదితరులు ఎందరో ఈ స్కామ్‌లో భాగస్వాములని పేర్కొంటూ వారి ఫోటోలను తన ట్విట్టర్ ఖాతాలో పెట్టి, వారెక్కడ ఉన్నా పోలీసులకు పట్టించాలని సంజన కోరింది.

లాలూ ర్యాలీలో శరద్ యాదవ్, అఖిలేశ్



పాట్నా : బీహార్ రాజధాని పాట్నా అంతా ఆకుపచ్చ రంగు పులుముకుంది. ఎక్కడ చూసినా ఆర్జేడీ జెండాలు, లాలూ ప్రసాద్ యాదవ్ ఫోటోలు, కటౌట్లు, బ్యానర్లే. భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని ఏర్పాటు చేశారు. పాట్నాలోని గాంధీ మైదానం ఈ ర్యాలీకి వేదికైంది. ఈ కార్యక్రమానికి జేడీయూ తిరుగుబాటు నేత శరద్ యాదవ్, కాంగ్రెస్ తరఫు నుంచి గులామ్ నబీ ఆజాద్ హాజరయ్యారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో పాటు పలు ప్రతిపక్షాలకు చెందిన నేతలు హాజరయ్యారు. వేదికపై లాలూ, ఆయన సతీమణి రబ్రీ దేవి, శరద్ యాదవ్, ఎంపీ అలీ అన్వర్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ తదితరులు ఆసీనులయ్యారు. ఈ ర్యాలీకి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి గైర్హాజరయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు అన్ని ప్రతిపక్షాల మద్దతు కూడగట్టేందుకు లాలూ ఈ ర్యాలీని చేపట్టారు. ర్యాలీ సందర్భంగా లాలూ ప్రసాద్ ఆదివారం ఉదయం మీడియాతో మాట్లాడినప్పుడు ప్రధాని నరేంద్ర మోడీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'ప్రస్తుతం దేశం అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) ఎదుర్కొంటోంది. మోడీని వ్యతిరేకిస్తున్న వారందరూ కోర్టు కేసులతో బాధపడుతున్నారు' అని లాలూ విమర్శించారు. లాలూ చేపట్టిన ర్యాలీపై బీహార్ ప్రభుత్వం మండిపడింది. ఓ పక్క ప్రజలందరూ వరదల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వారిని పరామర్శించాల్సింది పోయి ర్యాలీలు చేయడంలో నేతలు బిజీగా ఉన్నారు. 'ఆగస్టు 27 దేశ రాజకీయ చరిత్రలోనే ఓ చీకటి రోజు' అని జేడీయూ ప్రతినిధి సంజయ్ సింగ్ ఎద్దేవా చేశారు.

నవ వరుడు సహా ముగ్గురి హత్య



తిరుచ్చి : తమిళనాడు తిరుచ్చి సమీపాన నవ వరుడు సహా ముగ్గురు వ్యక్తులు దారుణ హత్యకు గురయ్యారు. తిరుచ్చి తిరువానైకావల్ సమీపాన కల్లనై రోడ్డులో ఆదివారం ఉదయం ముగ్గురు యువకుల మృతదేహాలు కనిపించడంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం తిరుచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక విచారణలో మృతులు తిరువానైకావల్ కలంజియ పురానికి చెందిన జేసీబీ ఆపరేటర్లుగా తేలింది. మృతులలో ఒకరు తిరువానైకావల్ కలంజియ పురానికి చెందిన వేలు (26), అదే ప్రాంతానికి చెందిన అనసూయ (19)ను ప్రేమించాడు. ఇద్దరూ వేర్వేరు కులాల వారు కావడంతో వివాహానికి అనసూయ తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. దీనితో మూడు నెలల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి స్నేహితుల సాయంతో వివాహం చేసుకుని కోవిలడి ప్రాంతంలో నివసిస్తున్నారు. మిగతా మృతులను శంకర్ (35), పుదుక్కోటై అనైవాసల్‌కు చెందిన లోకనాథంగా గుర్తించారు.

అనసూయను పోలీసులు విచారించగా శనివారం రాత్రి ఫోన్ చేసి వస్తానని చెప్పిన వేలు ఇంటికి రాలేదని తెలిపింది. వీరిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి తీవ్రంగా కొట్టి హతమార్చి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

హీరో విశాల్ ఇంట పెళ్లి సందడి

ఘనంగా సోదరి ఐశ్వర్య వివాహం



చెన్నై : దక్షిణాది నటుడు విశాల్ సోదరి ఐశ్వర్య వివాహం ఆదివారం తెల్లవారు జామున ఘనంగా జరిగింది. ప్రముఖ నగల దుకాణం వుమ్మిడి కుటుంబానికి చెందిన కృతిశ్ వుమ్మిడితో ఐశ్వర్య పెళ్లి జరిగింది. ఈ పెళ్లి వేడుకకు హీరో కార్తీ దంపతులతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాలకు చేరి వైరల్‌గా మారాయి. కాగా, ప్రముఖ సినీ నటి, విశాల్ వదిన శ్రీయారెడ్డి గతంలో ఈ విషయమై ప్రస్తావించింది. ఐశ్వర్య, కృతిశ్ కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారని, పెద్దల అంగీకారంతో వీరి వివాహం జరగనుందని శ్రీయ గతంలో తెలియజేసింది.

డోక్లామ్ వంటి సమస్యలు మరిన్ని ముందు ఉన్నాయి: ఆర్మీ చీఫ్ కీలక వ్యాఖ్య



పుణె : సరిహద్దుల్లో ఉద్రిక్తతలను మరింతగా పెంచడమే లక్ష్యంగా చైనా ప్రభుత్వం కొత్త ఎత్తులు వేస్తోందని, డోక్లామ్ తరహా పరిస్థితిని మరిన్ని ప్రాంతాల్లో కల్పించాలన్న ఉద్దేశంతో సైన్యాలను సరిహద్దులోకి పంపుతోందని ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ కీలక వ్యాఖ్యాలు చేశారు. భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య డోక్లామ్ పీఠభూమిలో ఏర్పడినటువంటి సమస్యలు రానున్నాయని తాను భావిస్తున్నట్టు ఆయన అన్నారు. వాస్తవాధీన రేఖ వెంటబడి చైనా సైన్యం మోహరించి ఉందని గుర్తు చేసిన జనరల్ రావత్ వెంటనే తన సైన్యాన్ని చైనా వెనక్కు తీసుకోవాలని, సమస్యలను పరిష్కరించుకునే దిశగా చర్చలు ప్రారంభించేందుకు ఇండియా సిద్ధంగా ఉందని అన్నారు. రెండు దేశాల సైన్యమూ వెనక్కు తగ్గేందుకు సిద్ధంగా లేదని చెప్పిన ఆయన, సరిహద్దుల్లో మోహరించిన జవాన్లు ఎదుటి దేశపు సైన్యాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్న పరిస్థితి నెలకొని ఉందని అన్నారు. దేశ రక్షణ విభాగం, స్ట్రాటజిక్ స్టడీస్ ఆఫ్ సావిత్రీ బాయ్ పూలే పుణె వర్సిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇరు దేశాల సైన్యాలూ ఒకేసారి వెనక్కు వెళ్లాలన్నదే తమ అభిమతమని రావత్ వ్యాఖ్యానించారు.

డేరాల విధ్వంసం: రాబర్ట్ వాద్రా ఆందోళన



న్యూఢిల్లీ : హర్యానాతో పాటుగా ఉత్తరాది రాష్ట్రాల్లో కొనసాగుతున్న విధ్వంసకాండపై ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా తీవ్రంగా స్పందించారు. డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ మద్దతుదారులు చేస్తున్న దాడుల్లో ఇప్పటి వరకూ 36 మంది మృతి చెందడంతో పాటు 250కి పైగా మంది గాయపడ్డారని వాద్రా పేర్కొంటూ దీనికి హర్యానా సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని ఆదివారం డిమాండ్ చేశారు. గుర్మీత్ అనుచరుల దాడుల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గతంలో తనపై తప్పుడు కేసులు బనాయించి, ఎన్నోసార్లు విచారణ చేపట్టి వేధించారని, ఇంటెగ్రిటీ లేదని ఆరోపించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం హర్యానాలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లుతున్నా వాటిని నియంత్రించలేని వ్యక్తి సీఎం హోదాలో ఉండేందుకు అనర్హుడని వాద్రా పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు గుర్మీత్ ఆస్తులు వేలం వేసి నష్టపరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. దాడులు జరుగుతుంటే ఏమి చేస్తున్నారంటూ మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వం ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నదని పంజాబ్, హరియానా ఉమ్మడి హైకోర్టు ప్రశ్నించడాన్ని వాద్రా మెచ్చుకున్నారు. స్వేచ్ఛగా ప్రాణాలతో బతికేందుకు హర్యానా ప్రజలకు అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయితే, దేశంలో ఇలాంటి విధ్వంసక చర్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని అన్నారు. 2002లో జరిగిన అత్యాచారాల కేసులో డేరా అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను దోషిగా తేలుస్తూ సీబీఐ కోర్టు తీర్పుఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో హర్యానాలో ఆయన మద్దతుదారులు హింసాకాండ సృష్టించారు.

పళనిస్వామి భవితవ్యంపై కీలక నిర్ణయం తీసుకోనున్న విద్యాసాగర్ రావు



చెన్నై : తమిళనాట రాజకీయాలు మరోసారి కీలక పరిణామానికి చేరుకున్న వేళ, పళనిస్వామి సర్కార్ భవితవ్యంపై ఇన్‌చార్జ్ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే దినకరన్ వర్గానికి చెందిన 19 మంది ఎమ్మెల్యేలు తాము పళని ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం లేదని గవర్నర్‌కు లేఖలు ఇచ్చిన నేపథ్యంలో, ప్రతిపక్ష డీఎంకే అధినేత ఎంకె స్టాలిన్ తక్షణం బల నిరూపణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. చెన్నైలోనే మకాం వేసిన విద్యాసాగర్ రావును ఆదివారం స్టాలిన్ స్వయంగా కలిసి ఇదే విషయమై మరోసారి తన డిమాండ్‌ను ఆయన ముందు ఉంచారు. ఆపై రాజ్యాంగ నిబంధనల ప్రకారం విద్యాసాగర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. అంత కన్నా ముందుగా మరోసారి దినకరన్ వర్గ ఎమ్మెల్యేలతో విద్యాసాగర్ చర్చిస్తారని తెలుస్తోంది. ఆ తరువాతే ఎడప్పాడిని బల పరీక్షకు నిలబడాలని ఆయన ఆదేశిస్తారని సమాచారం. ఇది ఇలా ఉండగా, తక్షణం తమ లేఖలపై నిర్ణయం తీసుకోకుంటే, రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని దినకరన్ వర్గం నేత తంగతమిళ్ సెల్వన్ హెచ్చరించారు.

ధీర వనితలకు సెల్యూట్: ప్రధాని



న్యూఢిల్లీ : ఐఎన్ఎస్ తరిణి అనే చిన్న పడవలో సముద్ర యానం ద్వారా ప్రపంచాన్ని చుట్టివచ్చిన ఆరుగురు ఇండియన్ నేవీ మహిళా సిబ్బందిని గుర్తు చేసుకున్న ప్రధాని నరేంద్ర మోడీ వారి ధైర్య సాహసాలకు సెల్యూట్ చేశారు. శనివారం మన్ కీ బాత్ రేడియో కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని తొలిసారిగా దేశ ప్రజలతో తన కొత్త అనుభవాన్ని పంచుకోవడం ఆకట్టుకుంది. ఈ ఆరుగురు భారత పుత్రికల శౌర్య పరాక్రమాలు ప్రతి భారతీయుడు గర్వించాల్సిన విషయమని ప్రధాని గుర్తు చేశారు. 'హిమాలయాల్లో పుట్టిన కొంత మంది భారతదేశపు ముద్దుబిడ్డలను ఇటీవల కలుసుకునే అదృష్టం నాకు కలిగింది. వారికి సముద్ర తీర ప్రాంతంతో ఎటువంటి సంబంధమూ లేదు. నేను కలిసిన కుమార్తెలలో ఆరుగురు ఇండియన్ నేవీలో పని చేస్తున్నారు. కఠిన సవాళ్లను ఎదుర్కొనే విధంగా వారిలోని ఉత్తేజం, ఉత్సాహం చూసిన నాకు ఎంతో ప్రేరణ కలిగింది. ఈ ఆరుగురు నేవీ మహిళా సిబ్బంది ఐఎన్ఎస్ తరిణి అనే చిన్న పడవలో సముద్ర మార్గం ద్వారా ప్రపంచాన్ని చుట్టివచ్చారనే విషయం తెలుసుకుని ఆశ్చర్యానికి గురయ్యాను. వారి శౌర్య పరాక్రమాలకు సెల్యూట్ చేయడాన్ని గొప్పగా భావించాను. దేశ ప్రజలతో తమ అనుభవాలను పాలుపంచుకొని వారిలో ఉత్సాహాన్ని నింపాలని ఆ ఆరుగురు మహిళలను కోరాను' అని ప్రధాని చెప్పారు. నావికా సాగర్ పరిక్రమ పేరిట భూగోళాన్ని చుట్టివచ్చేందుకు వారు ప్రపంచ యాత్రను ప్రారంభించి ఎన్నో నెలల పాటు సముద్ర యానం చేసి ఇంటికి క్షేమంగా చేరుకున్నారని తెలిపారు. 'కొన్ని సమయాల్లో ఏకధాటిగా 40 రోజుల పాటు సముద్రంలోనే గడిపారు. ఉవ్వెత్తున ఎగసిపడుతున్న మహా సముద్రాల అలలపై ధైర్యంగా స్వారీ చేసిన ఆరుగురు కుమార్తెలు చూపిన తెగువ యావత్ ప్రపంచాన్నే విస్మయానికి గురి చేసింది. ఈ ధీర వనితల కథను మన్ కీ బాత్ కార్యక్రమంలో మీతో పంచుకోవడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. వీరికి నా అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తున్నాను' అని ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ఇప్పటి వరకు ఉగ్రవాదం, హింసావాదం, స్వచ్ఛ భారత్ వంటి విషయాలపైనే తరచుగా మాట్లాడే ప్రధాని దేశ ప్రజలకు స్ఫూర్తిదాయక కథను వివరించడం ఇదే తొలిసారి.

నరేంద్ర మోడీ స్వస్థలం వాద్ నగర్ 1800 సంవత్సరాలకు ముందు ఎలా ఉండేదో తెలుసా?

ప్రధాని నరేంద్ర మోడీ స్వస్థలం గుజరాత్‌లోని వాద్ నగర్ అన్న సంగతి అందరికీ తెలిసిందే. ఇక ప్రస్తుతం ఉన్న వాద్ నగర్ 1800 సంవత్సరాల క్రితమే ఏర్పడిందని, ఆనాడు ఈ ప్రాంతం పేరు ఆనందపూర్ అని భారత పురావస్తు శాస్త్రవేత్తలు ఓ ఆసక్తికర అంశాన్ని రుజువులతో సహా కళ్ల ముందు ఉంచారు. వాద్ నగర్ శతాబ్దాలకు పూర్వమే ఏర్పడిన నగరమంటూ తొలి శిలాశాసన సాక్ష్యాన్ని సంపాదించామని ఏఎస్ఐ (ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా) సూపరింటెండెంట్ డాక్టర్ అభిజిత్ అంబేద్కర్ తెలిపారు. బ్రాహ్మీ లిపిలో 2 లేదా 3వ శతాబ్దంలో రాసిన శిలాశాసనంలోని వివరాల ఆధారంగా, ఆనందపూర్ అనే రాజు ఈ ప్రాంతాన్ని పాలించాడని, ఆయన పేరిటే ఆనందపుర రాజ్యం ఏర్పడిందని, అదే కాలక్రమేణా వాద్ నగర్‌గా మారిందని అన్నారు. 7వ శతాబ్దంలో చైనా పర్యాటకుడు హ్యుయన్ సాంగ్ సైతం ఆనందపురం గురించి, ఇక్కడి వైభవాన్ని గురించి ప్రస్తావించారని తెలిపారు. దాదాపు 1000 సంవత్సరాల పాటు ఆనందపురం సకల సౌభాగ్యాలతో విలసిల్లిందని వెల్లడించారు. దీని గురించిన ప్రస్తావన అర్జున్ బారీ ప్రాంతంలో లభించిన కుమార్ పాల్ శాసనాల్లోనూ ఉందని అన్నారు.

మరో మృత్యు ఘోష

జంషెడ్‌పూర్ ఆసుపత్రిలో 52 మంది చిన్నారుల మృతి

జంషెడ్‌పూర్ : ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో ఆక్సిజన్ సరఫరా లోపాలతో పదుల సంఖ్యలో చిన్నారులు మృతి చెందిన విషయం మరువకుండానే అదే తరహాలో ఘటన మరొకటి జరిగింది. ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఉన్న మహాత్మా గాంధీ మెమోరియల్ ప్రభుత్వ ఆసుపత్రిలో గడచిన నెల రోజుల వ్యవధిలో 52 మంది చిన్నారులు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఈ చిన్నారుల మృతికి కచ్చితమైన కారణాలు మాత్రం ఇంకా వెలుగులోకి రాకపోగా, సరైన పోషకాహారం లభించని కారణంగానే వీరంతా మృత్యువాత పడ్డారని ఆసుపత్రి సూపరింటెండెంట్ వెల్లడించారు. చిన్నారుల మరణాలు నిజమేనని ధ్రువీకరించారు. కాగా, చిన్నారుల మృతిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

డివిలియర్స్ సరసన రూట్



హెడింగ్లీ : ఇంగ్లాండ్ టెస్టు క్రికెట్ జట్టు కెప్టెన్ జో రూట్ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. తన టెస్టు కెరీర్‌లో వరుసగా 12వ సారి యాభై అంతకంటే ఎక్కువ పరుగులు సాధించిన ఆటగాడిగా గుర్తింపు సాధించాడు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి ఇంగ్లాండ్ క్రికెటర్‌గా జోరూట్ రికార్డు సృష్టించాడు. ఓవరాల్‌గా చూస్తే దక్షిణాఫ్రికా స్టార్ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ సరసన జోరూట్ నిలిచాడు. అంతకుముందు డివిలియర్స్ వరుసగా 12సార్లు యాభైపైగా పరుగుల్ని నమోదు చేశాడు. ఈ రికార్డును తాజాగా జో రూట్ సమం చేసి కొత్త రికార్డును నెలకొల్పే దిశగా దూసుకుపోతున్నాడు. తాజాగా వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జో రూట్ (59) అర్ధ శతకం సాధించాడు. 87 బంతుల్లో అర్ధ శతకం నమోదు చేశాడు. ఇది జో రూట్ టెస్టు కెరీర్‌లో 31వ హాఫ్ సెంచరీ కాగా, విండీస్‌పై మూడోది. ఇదిలా ఉంచితే, జో రూట్ వరుసగా 12 సార్లు యాభైకి పైగా పరుగుల్ని సాధించే క్రమంలో మూడు సార్లు వందకుపైగా స్కోర్లను నమోదు చేశాడు. ఇక్కడ డివిలియర్స్ ఆరుసార్లు వందకు పైగా స్కోర్లను నమోదు చేయడం విశేషం. కాగా, వివియన్ రిచర్డ్స్ (వెస్టిండీస్), గౌతం గంభీర్ (భారత్), వీరేంద్ర సెహ్వాగ్ (భారత్)లు వరుసగా 11 సార్లు యాభైకి పైగా వ్యక్తిగత స్కోర్లను నమోదు చేశారు. తాజాగా వీరి రికార్డును జో రూట్ బ్రేక్ చేశాడు.

రెచ్చిపోయిన రోహిత్

భారత్ హ్యాట్రిక్ విజయం



- ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్ 3-0తో కైవసం
- ఇంకా ఖాతా తెరవని ఆతిథ్య శ్రీలంక
- అసహనానికి గురైన స్వదేశ అభిమానులు
- మైదానంలోకి బాటిళ్లు, చెప్పులు విసిరిన వైనం
- కొంత సేపు మ్యాచ్ అంతరాయంగా పరిస్థితి
- రంగంలోకి కేంద్ర రక్షణ బలగాలు
- ఎట్టకేలకు పూర్తి అయిన మ్యాచ్
- ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం



పల్లెకెలె : శ్రీలంక పర్యటనలో భారత విజయ ప్రస్థానం కొనసాగుతోంది. ఇప్పటికే మూడు మ్యాచ్‌ల టెస్టు సీరీస్‌ను 3-0తో కైవసం చేసుకున్న కోహ్లీ అండ్ కో... ఆ తరువాత ప్రారంభమైన ఐదు మ్యాచ్‌ల వన్డే సీరీస్‌ను కూడా మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే... సొంతం చేసుకుంది. పల్లెకెలెలో ఆదివారం జరిగిన మూడో వన్డేలో ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించిన భారత్ హ్యాట్రిక్ విజయంతో పాటు 3-0తో సీరీస్‌ను కూడా కైవసం చేసుకుంది. భారత జట్టు ఓపెనర్ బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ (124 నాటౌట్; 145 బంతుల్లో 16 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ శతకం, మాజీ సారథి ఎంఎస్ ధోనీ (67 నాటౌట్; 86 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) అర్ధశతకం సాధించి భారత్‌కు విజయం అందించారు. అంతకు ముందు లాహిరు తిరుమానె (80; 105 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అదరగొట్టడంతో శ్రీలంక 217/9 పరుగులు చేసింది. జస్‌ప్రీత్ బుమ్రా (5/27) అద్భుత ప్రదర్శన చేశాడు.

రోహిత్ సూపర్ శతకం

ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్దేశించిన 218 పరుగుల విజయ లక్ష్య ఛేదనకు దిగిన టీమిండియాకు ఆరంభం అంత ఆసక్తికరంగా సాగలేదు. స్వల్ప లక్ష్యమే కదా... అని భావించిన భారత్‌కు ఇన్నింగ్స్ స్కోరు 9 పరుగుల వద్దే గట్టి ఝలక్ తగిలింది. సూపర్ ఫామ్‌లో ఉన్న ఓపెనర్ శిఖర్ ధావన్ (5) మలింగ బౌలింగ్‌లో తడబడి వికెట్ చేజార్చుకున్నాడు. ఆ తర్వాత 10 పరుగుల తేడాతో సారథి కోహ్లీ (3) రూపంలో ఫెర్నాండో బౌలింగ్‌లో చమీరా చేతికి చిక్కాడు. ఈ దశలో బరిలోకి లోకేశ్ రాహుల్ (17; 24 బంతుల్లో 2 ఫోర్లు)తో కలిసి ఓపెనర్ రోహిత్ శర్మ (122; 143 బంతుల్లో 16 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఇన్నింగ్స్ ముందుకు నడిపించాడు. ఇన్నింగ్స్ గాడిన పడిందనుకున్న సమయంలో స్పిన్నర్ ధనంజయ మాయ చేశాడు. జట్టు స్కోరు 61 వద్ద రాహుల్, కేదార్ జాదవ్ (0)ను పెవిలియన్ పంపించాడు.

ధోనీ మరోసారి...

కష్టాల్లో పడ్డ జట్టును మరోసారి మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ (67 నాటౌట్; 86 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్)తన భుజాలకెత్తుకున్నాడు. మొన్న రెండో వన్డేను భువనేశ్వర్‌తో కలిసి గెలిపించిన ధోనీ తాజాగా... రోహిత్ శర్మతో కలిసి గట్టెక్కించాడు. ఆచితూచి ఆడుతూనే అలవోకగా... పరుగులు సాధించాడు. తన అనుభవాన్నంతా రంగరించి మూడు వరుస బౌండరీలతో అర్ధశతకం కూడా పూర్తి చేసుకున్నాడు. అదే వూపులో ఆఖరు వరకు క్రీజ్‌లో నిలిచిన రోహిత్ అద్భుతమైన శతకాన్ని కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు ధోనీ కూడా అర్ధశతకం సాధించి మ్యాచ్‌ను పూర్తిగా మలుపు తిప్పాడు. 36 బంతుల్లో 8 పరుగులు చేస్తే టీమిండియా విజయం సాధిస్తుందనగా మైదానంలో అలజడి రేగింది. ఘోరాతి ఘోరంగా ఓటమి పాలవుతున్న తమ జట్టు పరిస్థితిని చూసి శ్రీలంక అభిమానులు భరించలేకపోయారు. ఆగ్రహానికి గురై... స్టేడియంలోకి వాటర్ బాటిళ్లు విసరడంతో గందరగోళం రేగింది. ఈ నేపథ్యంలో కొంత సేపు మ్యాచ్‌ను అంపైర్లు నిలిపివేశారు. కొద్దిసేపటి తర్వాత స్టేడియంలోకి కేంద్ర బలగాలు స్వాదీనం చేసుకొని... మైదానాన్ని పూర్తిగా ఖాళీ చేయించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. దీంతోమళ్లీ ప్రారంభమైన మ్యాచ్‌లో ధోనీ, రోహిత్ ఆఖరు వరకు నిలిచి మిగిలిన లాంఛనాన్ని పూర్తి చేశారు. దీంతో భారత్ ఖాతాలో ఆరు వికెట్ల తేడాతో విజయం వచ్చి చేరింది. మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించిన జస్‌ప్రీత్ బుమ్రాకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.



గ్రౌండ్‌లోకి బాటిల్స్.. మ్యాచ్‌కు బ్రేక్



ఆతిథ్య శ్రీలంకతో జరిగిన మూడో వన్డే మ్యాచ్‌కు అభిమానుల అలజడితో అంతరాయం కలిగింది. భారత్ లక్ష్యానికి చేరువలో ఉండగా ప్రేక్షకులు గ్రౌండ్‌లోకి బాటిల్స్ విసిరేశారు. దీంతో అంపైర్లు మ్యాచ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. మ్యాచ్ నిలిచే సమయానికి 44 ఓవర్లకు టీమిండియా 4 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. అయితే కేంద్ర బలగాలను రంగంలోకి దింపిన నిర్వహకులు ఆందోళన కారులను చెదరగొట్టడంతో పాటు మైదానాన్ని అంతా ఖాళీ చేయించి మ్యాచ్‌ని కొనసాగేలా చేశారు. దీంతో తిరిగి ప్రారంభమైన మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

రోహిత్ అద్భుతమైన క్యాచ్



శ్రీలంకతో ఇక్కడ ఆదివారం జరిగిన మూడో వన్డేలోనూ భారత బౌలర్లు తమ హవా కొనసాగింది. తొలి ఎనిమిది ఓవర్లలోపే రెండు లంక వికెట్లు తీసి ఆ జట్టును ఆదిలోనే కష్టాల్లోకి నెట్టారు. ఓపెనర్ నిరోషన్ డిక్ వెల్లా(13), కుశాల్ మెండిస్ (1)లను పది పరుగుల వ్యవధిలో పెవిలియన్‌కు పంపి పైచేయి సాధించే క్రమంలో బూమ్రా వేసిన ఇన్నింగ్స్ నాల్గో ఓవర్ నాల్గో బంతికి డిక్ వెల్లా ఎల్బీగా పెవిలియన్ చేరితే, మళ్లీ బూమ్రా వేసిన ఎనిమిదో ఓవర్ నాల్గో బంతికి మెండిస్ అవుటయ్యాడు. అయితే మెండిస్‌ను రోహిత్ శర్మ అద్భుతమైన క్యాచ్‌తో పెవిలియన్‌కు పంపాడు. రెండో స్లిప్‌లో ఉన్న రోహిత్ కుడి వైపునకు పూర్తిస్థాయిలో డైవ్‌కొట్టి క్యాచ్‌ను ఒడిసిపట్టుకున్నాడు.

వన్డేల్లో రోహిత్‌కు 13వ శతకం



ఐదు వన్డేల సీరీస్‌లో భాగంగా శ్రీలంకతో ఆదివారం జరిగిన మూడో వన్డేలో భారత్ బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ (124; 145 బంతుల్లో 16 ఫోర్లు, 2 సిక్స్‌లు) శతకం సాధించాడు. చమీరా వేసిన 34.6 బంతికి సింగిల్ తీసి సెంచరీ సాధించాడు. రోహిత్ ఆఖరు వరకు అండగా నిలిచిన మరో బ్యాట్స్‌మన్ ధోనీ (67, 86 బంతుల్లో 4 ఫోర్లు 1 సిక్స్) అజేయంగా నిలిచాడు. ఈ శతకంతో రోహిత్ వన్డే కెరీర్‌లో 13వ శతకాన్ని పూర్తి చేసుకున్న ఘనత సాధించాడు.

ప్రిక్వార్టర్స్‌లో అమిత్, గౌరవ్



హంబర్గ్ (జర్మనీ) : భారత బాక్సర్లు అమిత్ ఫంగల్, గౌరవ్ బిధురి సత్తా చాటారు. ప్రపంచ పురుషుల సీనియర్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో వీరిద్దరూ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. పురుషుల 49 కేజీల కేటగిరీ తొలి రౌండ్లో అమిత్ 41తో ఫెడెరికో సెర్రా (ఇటలీ)పై గెలుపొందాడు. 56 కేజీల విభాగంలో గౌరవ్ 50తో ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత సామ్ గుడ్‌మాన్ (ఆస్ట్రేలియా)ను కంగుతినిపించాడు. ప్రిక్వార్టర్స్‌లో అమిత్... ఏడో సీడ్ కార్లస్ క్విపో (ఈక్వెడార్)తో, గౌరవ్... ఆఫ్రికా చాంపియన్ జీన్ జోర్ది వాడముటూ (మారిషస్)తో తలపడతారు. ఈ చాంపియన్‌షిప్‌లో 250 మంది అంతర్జాతీయ బాక్సర్లు తలపడుతుండగా... భారత్ తరవున ఎనిమిది మంది పోటీపడుతున్నారు.

సింధుకు రజతం



- పసిడి పోరులో పోరాడి ఓడిన తెలుగు తేజం
- జపాన్ షట్లర్ నొజోమీ ఒకుహరా చేతిలో ఓటమి
- మూడు సెట్లలో హెూరాహెూరీగా సాగిన ఫైనల్ పోరాటం

గ్లాస్గో : తెలుగుతేజం, హైదరాబాదీ ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పూసర్ల వెంకట సింధు ప్రపంచ చాంపియన్‌షిప్‌లో కొత్త చరిత్ర సృష్టించింది. ఆదివారం జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లో పోరాడి ఓడిన సింధూ... రజతం గెలిచిన రెండో భారత అమ్మాయిగా నిలిచింది. ఒకరోజు ముందే జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో ఓటమిచెందిన నిష్క్రమించిన సైనా కాంస్యంతో సరిపెట్టుకోగా... ఈ సీజన్‌లో ఫైనల్ వరకు చేరిన ఏకైక భారత క్రీడాకారిణిగా... సింధు 19-21, 22-20, 20-22తో జపాన్ క్రీడాకారిణి నొజోమీ ఒకుహర చేతిలో పోరాడి ఓడింది. ప్రతి గేమ్‌లోనూ ఇద్దరూ నువ్వా నేనా అన్నట్టు తలపడ్డారు. ప్రతి పాయింటు సాధించేందుకు శ్రమించారు. విజేత ఒకుహరకు ఓడిన సింధూకు తేడా గేమ్ పాయింట్లే. దీన్ని బట్టి తెలుసుకోవచ్చు వీరి మధ్య పోరు ఏ స్థాయిలో సాగిందో! ఎలా చెమటోడ్చారో! పాయింటు.. పాయింటుకు ఎంత కష్టపడ్డారో! చెరొటి గెలిచిన తొలి రెండు గేమ్‌ల సంగతి పక్కన పెడితే నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ఇద్దరి ఓపికను మెచ్చుకొని తీరాల్సిందే. అలసి.. సొలసి.. చతికలపడ్డా పరస్పరం మరకరికి తేలిగ్గా తలవంచలేదు. గెలుపే లక్ష్యంగా పోరాడారు. చివర్లో సింధు శక్తిచాలక పొరపాటు చేయడం కలిసొచ్చి ఒకుహర నెగ్గింది కానీ.. లేకుంటే చరిత్ర మరోలా ఉండేది! పసిడి గెలిచింది ఒకుహరనే అయినా పోరాట స్ఫూర్తిలో.. గెలవాలన్న తపనలో ఇద్దరూ.. ఇద్దరే! ఇద్దరూ విజేతలే!

గేమ్..గేమ్‌కు ఉత్కంఠ

పీవీ సింధు.. నొజోమీ ఒకుహర పోరు తేలిగ్గా ఏమీ సాగలేదు. తొలి గేమ్‌లో ఇద్దరూ చెరో పాయింట్ సాధిస్తూ 5-5తో సమంగా నిలిచారు. ఈ క్రమంలో సింధు గొప్పగా వుంజుకొంది. వరుసగా ఎనిమిది పాయింట్లు కొల్లగొట్టి 11-5తో ఆధిక్యంలోకి వెళ్లింది. అయినా ఒకుహర తలవంచలేదు. దూకుడుగా ఆడుతూ 18-18తో స్కోరు సమం చేసి 21-19తో గేమ్ గెలిచింది. రెండో గేమ్ అంతకన్నా కఠినంగా సాగింది. 9-3తో సింధు ఆధిక్యంలోకి వెళ్లింది. ఒకుహర 12-12తో సమం చేసింది. చెరో పాయింటు సాధిస్తూ పోవడంతో 20-20తో మళ్లీ స్కోరు సమమైంది. సింధు వరుసగా రెండు పాయింట్లు చేసి గేమ్ గెలిచి పోరులో నిలిచింది. గేమ్ పాయింట్ వద్ద ఇద్దరూ సుదీర్ఘ ర్యాలీ ఆడారు. బాగా అలసిపోయారు. శక్తి కోల్పోయిన ఇద్దరూ మూడో గేమ్‌నూ త్వరగా ముగిస్తారని అందరూ భావించినా వారి ఆలోచనలను తలకిందులే అయ్యాయి. 5-1తో ఒకుహర ఆధిక్యంలోకి వెళ్లినా సింధు శక్తిమేర ఆడింది. 5-5తో సమం చేసింది. 17-17, 19-19, 20-20తో నిలిచారు. ముందు సింధూకే గేమ్ పాయింట్ అవకాశం ఉన్నా చిన్న తప్పిదాలు చేయడంతో ఒకుహరకు అవకాశం వచ్చింది. సింధు షటిల్‌ను ఓసారి ఔట్‌సైడ్, మరోసారి నెట్‌కు కొట్టడంతో ప్రత్యర్థి విజేతగా నిలిచింది.

ఓటమెరుగని మేవెదర్

- రూ.1280 కోట్లు సొంతం
- ప్రత్యర్థికి దక్కిన 400 కోట్లు



లాస్‌వెగాస్ : ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో ఓటమే ఎరుగని దిగ్గజం ఫ్లాయిడ్ మేవెదర్ బిగ్ బిలియన్ ఫైట్‌లో కానర్ మెక్‌గ్రెగర్‌ను ఓడించి మరోసారి బాక్సింగ్ రారాజుగా తానేంటో నిరూపించుకున్నాడు. రెండేళ్ల క్రితం పకియావ్‌తో మ్యాచ్ అనంతరం బాక్సింగ్‌కు వీడ్కోలు పలికి.. తర్వాత మనసు మార్చుకున్న 40 ఏళ్ల మేవెదర్ శనివారం రాత్రి కానర్ మెక్‌గ్రెగర్‌తో తలపడ్డాడు. లాస్‌వెగాస్‌లోని టి మొబైల్ ఎరీనాలో జరిగిన ఈ మ్యాచ్‌లో గెలిచిన మేవెదర్.. అజేయంగా 50 మ్యాచ్‌లు గెలిచిన తొలి బాక్సర్‌గా చరిత్ర సృష్టించాడు. దాదాపుగా రూ.1700 కోట్లు ప్రైజ్‌మనీ గల ఈ పోరుతో విజేత అయిన మేవెదర్‌కు రూ.1,280 కోట్లు, ఓడిపోయిన మెక్‌గ్రెగర్‌కు సుమారు రూ.400 కోట్లు దక్కనున్నాయి.

మెక్‌గ్రెగర్‌తో పోటీ కష్టమే మ్యాచ్ పూర్తైన అనంతరం మేవెదర్ మీడియాతో మాట్లాడుతూ... తాను అనుకున్న దానికంటే మెక్‌గ్రెగర్ బలవంతుడని, అతడితో పోటీ కష్టంగానే ఉందని అన్నాడు. మ్యాచ్‌లో వివిధ యాంగిల్స్ ప్రదర్శించాడని తెలిపాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-